ఆదివారం వార్త - సాహిత్య సాంస్కృతిక వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
2-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 152, పేజీలు : 12 వెల : 8.00

ఐఎస్‌బిసి ఛైర్మన్‌గా ప్రముఖ దర్శకుడు రాజమౌళి 2లో
తాళపత్రాల్లోని విజ్ఞానం నేటి తరానికి అందాలి 3లో

# 'క్యాంపు'లకు జనం వెల్లువ

## తొలిరోజు 91 నియోజకవర్గాల్లో 1360 సచివాలయ క్యాంపులు

### తక్షణమే పలు ధ్రువీకరణ పత్రాలు అందజేత

### పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు


శనివారం కృష్ణా జిల్లా వలందపాలెంలో గ్రామసచివాలయ క్యాంపు వద్ద ధ్రువీకరణ పత్రాలతో మహిళలు

**విజయవాడ,జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎపిలోని వివిధ జిల్లాలో నిర్వహించ తలపెట్టిన 15వేల గ్రామ/వార్డు సచివాలయాల క్యాంపులు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. క్యాంపులకు భారీగానే జనం తరలివచ్చారు. రోజుల తరబడి తిరిగితేగాని రాని పలు సర్టిఫికేట్లను ఈ శిబిరాల్లో అప్పటకప్పుడు ఇస్తున్నారు.ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ముందుగా సిఎం జగన్ ప్రకటించినట్లుగానే ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లుతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమాన్ని గురించి వివరించి ఆయా లబ్దిదారుల అవసరతలను గుర్తించి సచివాలయాలకు అందజేసారు.దాంతో ఆయా సచివాలయ క్యాంపుల్లో లబ్దిదారులు ఎక్కువ సేపు ఉండే పనిలేకుండా అవసరమైన అన్ని పత్రాలు అందిస్తున్నారు.

ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేసారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈ శిబిరాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. దాదాపు ప్రతి క్యాంపుల వద్దకు ఆయా జిల్లా మంత్రులు, ఎంఎల్‌ఏలు ఇతర ప్రజా ప్రతినిధులు సందర్శిస్తున్నారు. పలు శిబిరాల్లో లబ్దిదారులకు ప్రజా ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ప్రతి జిల్లాలోను గ్రామ/వార్డు సచివాలయాల వద్ద జరుగుతున్న క్యాంపుల పరిస్ధితులపై జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు ఎమ్మార్వోలు అప్డెట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుసరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ≫2


మంటల్లో దగ్ధమైన బస్సును పరిశీలిస్తున్న సహాయక సిబ్బంది

# చీకటిలో నిద్రలోనే.. మంటల్లో మసి

## క్షణాల్లో బస్సు దగ్ధం, 25 మంది ప్రయాణికులు సజీవ దహనం

### బుల్డానా జిల్లాలోని సింధ్‌ఖేడ్రజ ప్రాంతంలో ఘోర దుర్ఘటన

### టైరు పేలిపోవడంతో డివైడర్‌ను ఢీకొట్టిన బస్సు

### ఆయిల్ ట్యాంక్ పేలడంతో ఎగసిన మంటలు

### మానవ తప్పిదమేనంటున్న పోలీసులు

**పుణె, జులై 1:** మహారాష్ట్రలో శనివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటన సమయంలో ప్రయాణికుల్లో చాలా మంది నిద్రిస్తున్నారని, బస్సు కాలిపోవడంతో వారు నిద్రలోనే సజీవదహనమయ్యారని తెలుస్తోంది. బుల్డానా జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు బస్సు కిటికీలు పగలకొట్టి ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు మీడియాతో మాట్లాడారు. 'టైరు పేలిపోవడంతో బస్సు డివైడర్‌ను ఢీకొట్టింది. దాంతో క్షణాల్లో బస్సు అంతా మంటలు వ్యాపించాయి. వెనుకవైపుకిటికీలు బద్ధలు ≫2

## 5న ప్రధాని మోడీతో

# సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జూలై4వ తేదిన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆయన జూలై5వ తేదిన ఉదయం ప్రధాని నరేంద్రమోడీతో సమావేశం కానున్నారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో పాటు పలు కేంద్రమంత్రులను జగన్ కలవనున్నారు. ఆయన రాష్ట్రపరిధిలోని పలు అంశాలపై ప్రధాని నరేంద్రమోడీతో సిఎం జగన్ చర్చించనున్నారు. రాష్ట్రానికి ఇటీవల కాలంలో భారీగా రెవెన్యూలోటు నిధుల కేటాయింపు, పోలవరం నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ కృతజ్ఞతలు తెలుపుతారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా,.దిశ చట్టంగా అమలుకు అనుమతితో సహా, విభజన హామీ నిధులు, తెలంగాణా చెల్లించాల్సి డిస్కం బకాయిల చెల్లింపుపై సిఎం జగన్ ప్రధాని మోడీని నిధులు మంజూరు కోరనున్నారు. ఇటీవల రాష్ట్రంలో విద్యా.వైద్య రంగాల్లో తీసుకుని వచ్చిన సంస్కరణ ఫలితాలు,కీలకంగా విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలు సాధిస్తున్న ఫలితాలు వివరించే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ పరిణామాలపై సిఎం జగన్, ప్రధాని మోడీ మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల విశాఖలో జగన్‌పై అమిత్‌షా విరుచుకుపడ్డారు.ఈ క్రమంలో అమిత్‌షాతో బేటీ కానున్నారు.అమిత్‌షాతో బేటీ పూర్తిగా రాజకీయంశాలకు లోబడి ఉంటుందన్నారు.



# గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ● రహదారుల నిర్మాణ, నిర్వహణకు రూ.2200కోట్లు పైగా వ్యయం ● ప్రతి గ్రామంలో తప్పనిసరిగా విలేజీక్లినిక్ ● సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారుల కార్యాచరణ

**విజయవాడ, జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణాభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత కీలక లక్ష్యంగా భావిస్తోంది. పట్టణాలు, నగరాల్లో ఉండే ప్రతి సదుపాయాన్ని గ్రామాల్లోకి తీసుకుని వస్తోంది. ప్రతి గ్రామంలోను విద్యా, వైద్య సదుపాయాలతో పాటుగా, డిజిటలైజెషన్‌తో పాటు, రహదారులు, అంతర్గత, డొంకదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టింది.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారన్నారు, ఎవిద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమంకోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్య మైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు.ప్రతి జిల్లా.పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత, నేత, మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బలహీన వర్గాల కోసం చెదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.

ప్రజల మధ్యకు వెళ్లి,వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వంద్వారా సంక్షేమ కార్యకలాపాలు అమలులోకి వచ్చాయన్నారు. 63 లక్షల మందికిపైగా ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగుతున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు, విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం గుండెలనిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

104,14410 కాల్‌సెంటర్లు బాగా పనిచేయాలన్నారు. కాల్ సెంటర్లు బాగా పనిచేయాలన్నారు. ప్రతికాల్‌కు స్పందించాలన్నారు.అవసరమై సేవలను యుద్ధప్రతిపాదికన అమలు చేయాలన్నారు.సేవల విషయంలో తాత్స ర్యం సరికాదన్నారు.కాల్ సెంటర్లలో సేవల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కాల్‌సెంటర్లు పని తీరుపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.అవి సమర్థవంతంగా పనిచేస్తున్నది లేని గమనించాలన్నారు. గ్రామాల్లో రవాణా వ్యవస్థ అభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి రూ.2200 కోట్లకుపైగా వ్యయం చేస్తుంది. వీటిని పూర్తి చేసేందుకు, ప్రధానంగా దారుల్లో గుంతలు, గతుకులు లేకుండా చర్యలు చేపట్టింది. సంక్షేమంతో ≫2

# అనుమానాస్పదంగా విద్యార్థి మృతి

### వైఎస్సార్ జిల్లాలో విషాదం

### ఒంటిపై గాయాలు ఉండడంతో తల్లిదండ్రుల ఆందోళన

### స్కూలు వద్ద ఉద్రిక్తత

**కడప క్రైం, జులై 1, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ జిల్లా చెన్నూరు మండలంలో విషాదం చోటు చేసుకుంది. 6వ తరగతి చదువుతున్న సోహిత్ అనే విద్యార్థి శనివారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పాఠశాల సిబ్బంది తమ బిడ్డను కొట్టడంతోనే మృతి చెందాడని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. మృతదేహంపై కమిలిన గాయాలుండడంతో అనుమానాస్ప స్థితిలో మృతి చెందినట్లు బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుంచి 6 గంటల ప్రాంతంలో జరిగిన ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందులకు చెందిన సోహిత్ అనే విద్యార్థి చెన్నూరు మండల పరిధిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలోని వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నాడు.

శనివారం ఉదయం విద్యార్థి కడుపు నొప్పి వస్తోందని చెప్పడంతో పాఠశాలయాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సోహిత్‌ను ద్విచక్ర వాహనంలో చెన్నూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ ≫2



# 20 నుంచి వర్షాకాల పార్లమెంటు

### ఆగస్టు 11దాకా సమావేశాలు

**న్యూఢిల్లీ, జులై 1:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమై ఆగస్టు 11 వరకు సాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి వెల్లడించారు. 23 రోజుల్లో 17 పనిదినాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన ట్విటర్ వేదికగా విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై ఫలవంతమైన చర్చ జరిగేలా అందరూ వ్యవహరించాలని కేంద్ర మంత్రి కోరారు. కొత్త భవనం పనులు ఇంకా పూర్తికానందున పాత భవనంలోనే వర్షాకాల సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ముందుగా పాత భవనంలో ప్రారంభించాక పనులు పూర్తయితే మధ్యలో కొత్త భవనంలోకి మార్చనున్నారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కేంద్రం ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. గత కొద్ది రోజులుగా ఆయన ఉమ్మడిపౌరస్మృతి గురించే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. వచ్చేఎన్నికల్లో బిజెపిని ≫2

# 33 మంది సాక్షులకూ సమన్లు

### ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ వడివడిగా సాగిస్తున్న సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై1:** పన్నెండేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం రేపిన ఓబుళాపురం గనుల కేసు విచారణ ప్రక్రియ వేగవంతమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నాంపలిల్లో ఉన్న సిబిఐ కోర్టు వేగవంతం చేసింది. ప్రతి రోజూ సాక్షుల విచారణను కొనసాగిస్తోంది. ఈ కేసులోని నిందితుల డిశ్చార్జి పిటీషన్లను కొట్టివేసి అభియోగాలు నమోదు చేసిన న్యాయస్థానం... రోజూ ఒకరు లేదా ఇద్దరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తోంది. కేసులో సాక్షులుగాఉన్న 33 మందిని జూలై నెలలోనే విచారించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ మేరకు 33 మందికి సమన్లు జారీ చేసింది. అనంతపురం జిల్లా సరిహద్దుల్లో గనుల లీజులు,తవ్వకాల్లో అక్రమాలు జరిగాయన్న అభియోగంపై సిబిఐ 2011 డిసెంబర్‌లో కర్ణాటక నేత గాలి జనార్ధన్‌రెడ్డి, ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ఎండీ బీవీ శ్రీనివాస్‌రెడ్డిపై మొదటి చార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత పరిశ్రమల శాఖ మాజీ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని అరెస్ట్ చేసింది. అనంతరం 2012 మార్చిలో ఆమెతో పాటు గనుల శాఖ మాజీ సంచాలకుడు వి.డి. రాజగోపాల్‌పై అనుబంధ చార్జిషీట్ సమర్పించింది. ఆ తర్వాత గాలి జనార్దన్‌రెడ్డి పిఏ మెహఫుజ్ అలీఖాన్‌పై 2013లో... వైఎస్ హయాంలో గనుల శాఖ మంత్రిగా చేసిన ప్రస్తుత తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రిటైర్డ్ ఐఎస్ అధికారి కృపానందంపై 2014 ఏప్రిల్‌లో సిబిఐ కోర్టులో అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేసింది. ఈ క్రమంలో దాదాపు 12 ఏళ్ల క్రితం నమోదైన ఈ ఓబుళాపురం గనుల కేసు కొలిక్కి వచ్చే దిశలో వెళ్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసును ప్రతి రోజు విచారించేందుకు సిద్ధమైంది. అయితే ఏళ్ల తరబడి ఈ కేసు విచారణ ప్రక్రియలో చెప్పుకోదగిన పురోగతి కనిపించలేదు. నిందితుల డిశ్చార్జి పిటిషన్ల దశలోనే చాలా కాలం కొనసాగింది. అయితే గతేడాది బళ్లారి వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతూ...గాలి జనార్ధన్‌రెడ్డి వేసిన పిటీషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏళ్ల తరబడి కేసు ఎందుకు ముందుకెళ్లడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ విచారణకు వివిధ దశల్లో గడువు ఎందుకు ముందుకెళ్లడం లేని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ... విచారణకు వివిధ దశల్లో గడువు విధించింది. నిందితుల డిశ్చార్చి పిటీషన్లను తేల్చేందుకు గతేడాది ఆగస్టు 29 నాటికి గడువు విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో...సిబిఐ ప్రత్యేకకోర్టు న్యాయమూర్తి సిహెచ్ రమేశ్‌బాబు రోజువారీ విచారణ చేపట్టి వేగం పెంచారు. నిందితులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్, కృపానందం, అలీఖాన్ డిశ్చార్జి పిటీషనన్లను కొట్టివేస్తూ... గతేడాది అక్టోబర్ 17న సిబిఐ కోర్టు తీర్పులు వెల్లడించింది. అదే నెల 29వ తేదీన నిందితులందరిపై అభియోగాలు నమోదు చేసి సాక్షుల విచారణ ప్రక్రియను ప్రారంభించింది. డిశ్చార్చి పిటీషన్లను కొట్టివేయడాన్ని సవాల్‌చేస్తూ సబితాఇంద్రారెడ్డి, శ్రీలక్ష్మి,కృపానందం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు... శ్రీలక్ష్మిని కేసు నుంచి తొలగించగా... సబితా ఇంద్రారెడ్డి,కృపానందం పిటీషన్లు పెండింగ్‌లోఉన్నాయి. అయితే... విచారణపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో సిబిఐ కోర్టు సాక్షుల విచారణ ప్రక్రియ వేగంగా నిర్వహిస్తోంది. మొత్తం 180 మంది సాక్షుల్లో ఇప్పటి వరకు 88 మంది విచారణను పూర్తిచేసింది. విచారణ ప్రక్రియ పురోగతిని ఎప్పటికప్పుడు సుప్రీం కోర్టుకు నివేదిస్తున్న సిబిఐకోర్టు... మిగతా సాక్షుల విచారణకు కూడా షెడ్యూలు ఇచ్చింది. ఉమ్మడి ఎపిలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో ఓబుళాపురంలోని గనులను గాలి జనార్ధర్‌రెడ్డికి చెందిన ఓబులాపురం మైనింగ్ కంపెనీకి గనుల లీజులు కేటాయింపులు జరిగాయి. అయితే గనుల లీజుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని సబిఐ కేసు నమోదు చేసింది.

రాష్ట్రపతి ముర్ముకు గౌరవ డాక్టరేట్ 9లో


శనివారం ముత్తుకూరు ప్రధాన కూడలి వద్ద జనాలను ఉద్దేశించి మాట్లాడుతున్న నారా లోకేశ్

# వచ్చే ఎన్నికల్లో టిడిపికి అధికారం తథ్యం

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

### వైఎస్సార్సీ దుర్మార్గపు పాలనకు చరమగీతం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**ముత్తుకూరు (నెల్లూరు), జూలై1, ప్రభాతవార్త:** 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచాయతీలోని గోపాలపురం వద్ద నుంచి శనివారం యువగళం పాదయాత్ర నిర్వహించారు. ముత్తుకూరు ప్రధాన కూడలి వద్ద జనాలను ఉద్దేశించి మాట్లాడుతూ టిడిపి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో దుర్మార్గాలు ఎక్కువయ్యాయని వారికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పాదయాత్రలో ప్రజలు తమ కష్టాలను తెలుసుకుంటున్నానని, అధికారం రాగానే వారి కష్టాలు తీరుస్తామన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గం పుణ్యక్షేత్రంలాంటిదని ఒక పక్క గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమం, కసుమూరు దర్గా, వేలంగిణి మాత వంటి పుణ్య స్థలాలు ఉన్న సర్వేపల్లి నియోజకవర్గంలో అడుగు పెట్టడం నా పూర్వజన్మ సుక్రుతంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. జగన్ ≫2



శనివారం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ

# గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

≫ పాటుగా అభివృద్ధి అత్యంత ముఖ్యంగా సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఇందుకు సంబంధించి సమాచార శాఖ అందించిన వివరాలను అనుసరించి ఐబీసీఎల్ శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆదివాసులు,గిరిజనులు నివసించే ప్రాంతాలకు,శివారు గ్రామాలకు సునాయాసంగా వెళ్లేందుకు రహదారులు ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆకాంక్షిస్తున్నారు.ఇందుకోసం రూ.నాలుగువేల కోట్ల వరకు వివిధ పథకాల పరిధిలో వ్యయం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఆయా సందర్భాల్లో సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు,పంచాయతీ వ్యవస్థలో అంతర్గాల వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశిస్తున్నారు.ఎంత పెద్ద ఐటి కంపెనీలో పనిచేసిన సంబంధిత ఉద్యోగులు తమ గ్రామాల్లో అవసరమైన బట్టి వర్క్ ఫ్రమ్ హోమ్‌ను నిర్వహించే దిశలో వర్కులు ముమ్మరం కావాలని సీఎం జగన్ స్పష్టం చేస్తున్నారు.ప్రతి గ్రామంలో తప్పని సరిగా విలేజ్ క్లినిక్ అందుబాటులోకి తీసుకుని వస్తున్నందున వాటికి పక్కా వసతి కల్పించాలని సీఎం జగన్ నిర్దేశించారు.ప్రతి క్లినిక్‌లో వైద్యసేవలు 24గంటల పాటు అందుబాటులో ఉండాలని సీఎం జగన్ దిశానిర్దేశనం చేస్తున్నారు.సచివాలయ వ్యవస్థ ఉత్తమ సేవలందిస్తున్న ఇతర ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి తగిన రీతిలో ప్రోత్సాహిస్తుందన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు, వాటి ఫలితాలు,లబ్ది తదితరాంశాలపై సీఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు.

ఆయా విభాగాల వారిగా పలు సూచనలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేని దన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో తప్పని సరిగా ప్రభుత్వ చట్టాలను అనుసరించి సహాయాన్ని అందించే ఉత్తమసేవ సేవలు అందుబాటులో ఉండాలన్నారు. దిశ చట్టానికి సంబంధించి 100,112,181 నెంబర్లు,ప్రజా సమస్యలకు సంబంధించి 1902, వ్యవసాయానికి సంబంధించి 1907, కరెంటు సమస్యలు గురించి 1902, అవినీతి నిరోధానికి సంబంధించి 14400, టెలిమెడిసిన్‌కు సంబంధించి 14410, ఇసుక, మద్యంకు సంబంధించి 14500 నెంబర్లు అందుబాటులోకి తీసుకుని వచ్చినందున వాటిని ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు.,గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు.ఈ పనులురాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమన్నారు.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.

# 'క్యాంపు'లకు జనం వెల్లువ

≫ నిర్వహించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అధికారులు ముందుగానే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామవాలంటీరును. గృహసారధులను ఇంటింటికి పంపించి వారి అవసరతలు తెలుసుకుని ముందుగానే గ్రామ సచివాలయాలకు అందజేస్తున్నారు.వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల జారీకి వినతులను కూడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్,వెరిఫికేషన్,సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామ సచివాలయ క్యాంపుల్లో ఏర్పాట్లు చేసారు.ఆయా డెస్కుల్లో మండల స్థాయి అధికారులు,సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కూడా పొందుపరిచారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంతమంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందజేస్తున్నారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమ లక్ష్యమని సీఎం జగన్ ప్రకటించారు.ఈ క్యాంపుల ద్వారా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలు పరిష్కరించే దిశలో సచివాలయ సిబ్బంది అడుగులు వేస్తోంది.ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు,26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు.2.6లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు,సచివాలయ కన్వీనర్లు,1.6 కోట్ల కుటుంబాలను కలవనున్నారు. మొత్తం 10 రోజుల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తారు.దాదాపు నెల పాటు కొనసాగే ఈ శిబిరాల్లో పరిష్కారానికి ఇప్పటి వరకు 9.48లక్షల టోకెన్లు జారీ చేసారు.అంతేకాకుండా 6.77 లక్షల వినతులకు సంబంధించి డిజిటల్ కంప్యూటర్లలో నమోదు చేసారు. ఇక ఆయా వినతులు కంప్యూటర్లలో చేర్పడంతోటే అతి స్వల్ప కాలంలో సచివాలయాల క్యాంపుల్లో పరిష్కరిస్తున్నారు. మచిలీ పట్టణం వలందపాలెంలో గ్రామ సచివాలయం వద్ద మహిళలు క్యాంపుల్లో తమతమ వినతులకు అనుగుణంగా పత్రాలు పొందారు.

# వర్షాకాల పార్లమెంటు

≫ ఓడించే లక్ష్యంతో ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయి. ఐకమే ఈ తరుణంలో యూసిసి బిల్లును కేంద్రం ప్రవేశపెడితే పార్లమెంటు అట్టుడికిపోవడం ఖాయం. ఇదే సమయంలో ఆప్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును కూడా పార్లమెంట్ ముందు వచ్చే సూచనలు ఉన్నాయి. దీనిని అడ్డుకోవాలని బిజెపియేతర పార్టీలను ఆప్ కోరుతోంది. మణిపూర్ హింసపై ప్రధాని నరేంద్రమోడీ మౌనంపై కూడా ప్రతిపక్షాలు నిలదీసే అవకాశాలు ఉన్నాయి. రెండు నెలలుగా ఈశాన్య రాష్ట్రంలో కొనసాగుతున్న అశాంతిపై ప్రధాని మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్రాన్ని ఇరుకుపెట్టే యోచనలో ప్రతిపక్షాలు ఉన్నాయి. నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం పెరుగుదలపై నిలదీయాలని నిర్ణయించాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ఉద్యోగాల కల్పనకోసం పోరాడుతున్న పార్టీలు ఒకదానికొకటి ఫోటోలకే పరిమితం కాదు, పాట్నా సమావేశం తర్వాత రెండో భేటీ 100 శాతం ఒప్పందం ఉన్న సమస్యలను ఏకీకృతం చేస్తుంది. కొన్ని విషయాల్లో అన్ని పార్టీల ఆలోచనలు, అభిప్రాయాలు మాటపై ఉండవలసిన అవసరాన్ని చేసుకోవచ్చు. కానీ స్వాలంగా స్పష్టత ఉంది టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ట్వీట్ చేశారు. ముందు పాతభవనంలోనే ప్రారంభం అయి తర్వాత కొత్తభవనంలోకి సమావేశాలు మారతాయి. మొత్తం 23రోజులపాటు ఈ సమావేశాలుంటాయి. 17 సార్లు భేటీ ఉంటుందని ప్రహ్లాద్‌జోషి వెల్లడించారు. దేశరాధాని ప్రాదేశిక ఢిల్లీప్రాంతం సవరణ ఆర్డినెన్స్‌తోపాటు, నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ బిల్లు వంటివాటితోపాటు ఉమ్మడిపౌరశిక్షాస్మృతిని కూడా ప్రవేశపెట్టేందుకు అధికారపార్టీ యోచిస్తోంది.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న రాజమౌళి

# ఐఎస్‌బిసి గౌరవ చైర్మన్‌గా ఎస్ఎస్ రాజమౌళి

**హైదరాబాద్,జూలై 1,ప్రభాతవార్త:** భారతీయ సినిమా దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి స్కూల్ క్రికెట్ బలోపేతానికి ముందుకొచ్చారు. స్కూల్ స్థాయి నుండే అంతర్జాతీయ క్రికెటర్లను తయారు చేసేందుకు ఇండియన్ స్కూల్ బోర్డు ఫర్ క్రికెట్ (ఐఎస్‌బిసి) మూడేండ్ల పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జనవరిలో భారత్ వేదికగా స్కూల్స్ క్రికెట్ ప్రపంచకప్ జరగనుందగా.. ఈనేపథ్యంలో ఇండియన్ స్కూల్‌బోర్డ్ ఆఫ్ క్రికెట్ గౌరవ చైర్మన్‌గా ఎస్ఎస్ రాజమౌళి ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం నగరంలోని ఓహోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఐఎస్‌బిసి ఫౌండర్ సిఈఒ సునీల్‌బాబు కొలనుపాక వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ తాను ధోనికి పెద్ద ఫ్యాన్ అని చెప్పారు. అభివృద్ధి చెందిన దూర ప్రాంతం నుంచి ఆయన వచ్చారని ధోని లాంటి వజ్రాలు మనదేశంలో చాలా ఉన్నాయన్నారు. అలాంటి వారిని వెలికి తీసే ఒక వేదిక కల్పించడమే తమ లక్ష్యమని రాజమౌళి వివరించారు. కాగా గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్స్‌గా ఎదగాలనుకున్న వారిని గుర్తించి ప్రోత్సాహించేందుకు మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ గైడెన్స్‌లో ఐఎస్‌బిసి ఏర్పాటైంది. ప్రతిభ ఉన్నప్పటికీ అవకాశాలు, సదుపాయాలు లేక ఎదురు చూస్తున్న ఎందరికో అండగా నిలుస్తుంది. దేశం మొత్తం దాదాపు పాతిక కోట్లమంది విద్యార్థులను టీమ్స్‌గా విభిజించి పలు టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఐఎస్‌బిసి జాయింట్ సెక్రటరీగా రాజమౌళికుమారుడుకార్తికేయ ఉన్నారు. ఈసందర్భంగా చీఫ్ ప్యాట్రన్‌గా బిజెపి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఉండగా..వెటరన్ క్రికెటర్ వెంగ్ సర్కార్ ప్రధాన సలహాదారుడుగా కొనసాగుతున్నారు.

# అధికారం తథ్యం

≫ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి చేసిందేమిలేదన్నారు. ఒక్క ప్రాజెక్టు అయినా తీసుకువచ్చారా అని ఘాటుగా విమర్శించారు. బటన్ నొక్కడం, బటన్ చేతిలో పెట్టడం ఆయనకు అనవాయితీగా మారడిందన్నారు. తెలుగుదేశం హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేత ఆయన అప్పుల ఆంధ్రప్రదేశ్‌లోకి తీసుకువెళ్లారన్నారు. 2019 నుంచి 2024వరకు ఏ కార్యకర్త పైన కేసులు ఉంటే అకేసులు ఉన్న వారికి నామినేట్ పదవులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దళితులకు సంబంధించి 27సంక్షేమ పథకాలను రద్దు చేశారని, అధికారంలోకి రాగానే వాటిని కూడా పునఃరుద్దరికరిస్తామన్నారు. కృష్ణపట్నం పోర్టు, ఏపి జన్‌కోతో పాటు ఇతర పరిశ్రమల్లో స్థానికులకు అధికారం రాగానే ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు.

అలాగే మహిళలకు, బీసీలకు ఒక ప్రత్యేక చట్టాని తీసుకువచ్చి ఆర్టీసి బస్‌చార్జీలు తగ్గించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన సభాప్రాంగణంలో హామీ ఇచ్చారు. నాన్‌షెడ్యూల్ మ్యాన్ ఫ్యాక్టరీలు కూడా తన హయాంలోనే ఇవ్వడం జరిగిందన్నారు. నిరుద్యోగ భృతి 3వేల రూపాయలు అధికారంలోకి రాగానే ఇస్తామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10స్థానాల్లో టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన అన్నారు. ఈ పాదయాత్ర చేస్తుంటే ప్రజాసమస్యలు స్పష్టం తెలుస్తున్నాయని, ఇచ్చినహామీలు నెరవేర్చే బాధ్య తను తీసుకుని టీచర్స్, పోలీస్‌శాఖకు రావాల్సిన టిఏ,డిఏలు,సీపిఎలు అన్ని కూడా అధికారంలోకి రాగానే ఇచ్చేందుకు కృషిచేస్తానన్నారు. ముందుగా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర సాగింది.

అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గానికి నా జీవితం అంకితం చేశానని, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. జగన్‌రెడ్డి పాలనలో భవిష్యత్తుకే గ్యారెంటీ లేదన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/07/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 677537
2nd Prize Rs.7000/- 74533
3rd Prize Rs.3500/-
10440 19290 22977 24229 30413
35235 41762 43893 74134 97454
4th Prize Rs.200/-
1359 1866 3281 6262 6567 7956 8090
8740 8840 9413
5th Prize Rs.100/-
0179 1427 2019 2790 3206 4445 5066
6204 6508 6627
6th Prize Rs.50/-
0071 1419 3354 4273 6018 7912 9432
0096 1570 3355 4468 6244 8103 9468
0099 1617 3406 4730 6570 8105 9483
0133 1805 3411 4772 6618 8227 9586
0181 1920 3493 4773 6653 8294 9625
0261 1922 3695 5195 6667 8500 9676
0418 1971 3760 5335 6695 8606 9683
0441 2367 3798 5342 6943 8664 9793
0590 2431 3828 5428 7144 8850 9813
0899 2478 4125 5450 7307 8861 9828
0933 2738 4126 5454 7419 8878
0948 2881 4168 5485 7615 8885
0976 3036 4241 5618 7655 9166
1194 3095 4254 5655 7719 9212
1404 3292 4256 5698 7837 9246

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 876156
2nd Prize Rs.7000/- 14802
3rd Prize Rs.3500/-
06533 07953 31525 41279 74821
81405 86174 88817 90476 97579
4th Prize Rs.200/-
0244 0626 0889 2569 5184 5211 5220
5846 7192 8487
5th Prize Rs.100/-
0460 2477 4303 5384 6775 7306 7580
8351 8510 9280
6th Prize Rs.50/-
0062 1028 2442 3625 4909 6905 8968
0102 1237 2444 3643 4972 6991 9034
0114 1489 2469 3649 5138 7017 9054
0248 1597 2516 3893 5159 7239 9058
0266 1656 2526 4097 5214 7398 9061
0334 1719 2542 4271 5544 7429 9124
0390 1803 2977 4289 5555 7458 9267
0403 1847 2983 4355 5605 7479 9709
0489 1934 3059 4421 5855 7555 9798
0610 2135 3312 4431 6012 7649 9997
0648 2176 3346 4482 6114 7807
0778 2292 3392 4552 6243 7815
0790 2296 3406 4633 6542 8174
0935 2355 3481 4732 6605 8372
1020 2369 3594 4818 6643 8791

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:01/07/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 327972
2nd Prize Rs.7000/- 24782
3rd Prize Rs.3500/-
05259 15973 37350 42905 46900
61779 79609 82296 93310 96655
4th Prize Rs.200/-
0784 3835 4155 6651 6709 6906 7373
7462 7803 9820
5th Prize Rs.100/-
1589 2354 2770 4814 5701 7168 9318
9665 9924 9977
6th Prize Rs.50/-
0106 1991 3272 4570 5525 7617 8924
0248 2013 3344 4587 5570 7660 9091
0329 2181 3580 4607 5667 7799 9121
0373 2239 3652 4783 5680 7923 9221
0419 2316 3656 4835 5824 8102 9358
0428 2429 3776 4852 5934 8117 9570
0702 2470 3810 4880 6007 8311 9597
0704 2674 3819 4911 6292 8312 9702
0828 2777 4002 5028 6744 8416 9826
1035 3037 4065 5167 6841 8430 9884
1166 3074 4233 5212 7051 8540
1492 3089 4276 5213 7069 8741
1541 3134 4363 5294 7371 8868
1842 3221 4423 5311 7461 8881
1985 3240 4534 5464 7599 8921

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 386943
2nd Prize Rs.7000/- 37657
3rd Prize Rs.3500/-
05965 14273 19169 29695 53389
53612 83929 84124 98544 99443
4th Prize Rs.200/-
0453 1505 1787 2373 2814 3636 3841
5966 6874 8014
5th Prize Rs.100/-
0558 0672 1200 1654 3978 5652 6259
7443 7513 8106
6th Prize Rs.50/-
0146 2130 3504 4893 5949 7050 8963
0621 2198 3533 4947 6005 7239 9020
0763 2401 3606 5054 6098 7560 9100
0951 2411 3790 5276 6287 7681 9147
0959 2442 3852 5463 6355 7709 9151
0996 2627 3888 5489 6476 7711 9168
1038 2929 3976 5525 6501 7757 9190
1077 3065 4023 5578 6566 7889 9745
1472 3067 4114 5579 6649 8083 9781
1573 3103 4219 5599 6672 8136 9798
1577 3137 4265 5610 6867 8178
1697 3139 4443 5715 6885 8285
1745 3153 4538 5724 6971 8506
1991 3240 4635 5743 6978 8747
2127 3337 4643 5910 7049 8810

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/07/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 261118
2nd Prize Rs.7000/- 46181
3rd Prize Rs.3500/-
16864 28688 38661 47699 58936
65877 73698 88942 90884 94448
4th Prize Rs.200/-
1584 2411 3062 4236 5378 6971 7589
8297 8341 9429
5th Prize Rs.100/-
1560 1605 2488 3823 4916 6391 6533
7983 8551 8617
6th Prize Rs.50/-
0034 1197 2731 4363 5979 7294 8828
0168 1309 2991 4481 5986 7367 8848
0191 1342 3005 4515 6237 7371 8855
0194 1593 3015 4600 6243 7385 8857
0227 1725 3145 4906 6378 7439 9057
0258 1823 3193 4953 6397 7455 9144
0328 1825 3239 5191 6419 7617 9159
0381 1936 3350 5200 6450 7782 9166
0554 2113 3382 5209 6593 7812 9292
0621 2348 3438 5287 6932 8050 9837
0646 2414 3635 5306 7028 8336
0699 2423 3948 5580 7053 8447
1000 2511 4111 5627 7175 8567
1074 2583 4134 5779 7257 8577
1100 2679 4232 5863 7285 8791

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 328274
2nd Prize Rs.7000/- 18420
3rd Prize Rs.3500/-
01446 02219 13713 23644 25800
48906 60036 72820 77724 82764
4th Prize Rs.200/-
1466 2093 2506 3187 3268 3300 5923
7427 7773 9263
5th Prize Rs.100/-
1691 3112 3530 3568 4913 5350 5655
6624 9480 9913
6th Prize Rs.50/-
0121 1589 3098 4891 6009 7671 9192
0143 1599 3149 4928 6104 7812 9259
0177 1603 3226 5002 6257 8020 9357
0259 1755 3392 5060 6410 8290 9469
0470 1804 3552 5083 6412 8291 9500
0534 1841 3933 5108 6599 8336 9567
0739 2119 3961 5185 6774 8571 9699
0762 2186 4136 5215 6895 8601 9823
0771 2277 4202 5227 7019 8662 9829
0879 2290 4247 5247 7054 8674 9877
1047 2576 4465 5340 7106 8699
1150 2697 4533 5576 7379 8755
1152 2809 4681 5645 7537 8993
1172 2875 4734 5765 7610 9104
1569 2937 4757 5857 7627 9157

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/07/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 748317
2nd Prize Rs.7000/- 28109
3rd Prize Rs.3500/-
10663 29348 33852 44826 68392
87053 89794 90030 91434 96558
4th Prize Rs.200/-
2303 3639 6299 7563 7997 8706 8711
8950 9283 9307
5th Prize Rs.100/-
1292 5040 5080 5744 7018 7169 7335
7833 8218 9435
6th Prize Rs.50/-
0029 1812 2927 3866 5674 7095 8710
0131 1877 2942 3959 5729 7113 8792
0134 1892 3044 3994 5770 7397 9025
0185 1990 3172 4049 5795 7474 9194
0194 2217 3184 4082 5924 7502 9333
0548 2294 3286 4232 5930 7701 9464
0682 2333 3342 4280 6063 7738 9593
0905 2368 3355 4471 6222 7773 9621
1260 2392 3507 4647 6254 8078 9716
1318 2402 3534 4665 6390 8083 9941
1339 2468 3538 4831 6472 8191
1438 2626 3719 4881 6613 8284
1526 2817 3765 5376 6633 8441
1566 2875 3786 5489 6927 8572
1651 2903 3819 5562 7056 8707

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 941796
2nd Prize Rs.7000/- 55757
3rd Prize Rs.3500/-
13317 22583 44335 53336 60058
85594 91625 94335 96570 98534
4th Prize Rs.200/-
0249 0610 1062 3033 3419 4322 5096
6036 6294 6744
5th Prize Rs.100/-
1428 2617 4740 5776 6110 6462 6961
7364 8355 9383
6th Prize Rs.50/-
0055 1693 2812 4870 5774 7108 9159
0251 1741 2921 4902 5779 7134 9305
0292 1836 3011 4910 5927 7259 9379
0298 1870 3165 5049 6085 7350 9392
0624 1939 3273 5155 6151 7374 9490
1024 2024 3347 5338 6247 7479 9532
1034 2058 3431 5368 6344 7549 9572
1194 2236 3460 5433 6373 7712 9679
1232 2255 3637 5449 6406 7846 9849
1257 2269 3651 5471 6458 8431 9957
1397 2391 3750 5585 6687 8618
1441 2501 3880 5636 6738 8654
1462 2595 4070 5692 6795 8744
1595 2680 4252 5731 6872 9117
1617 2755 4341 5770 7047 9154

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/07/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 845345
2nd Prize Rs.7000/- 25879
3rd Prize Rs.3500/-
16691 21439 29541 32341 47534
59065 63192 71001 71490 76375
4th Prize Rs.200/-
0821 1047 1541 3543 7703 7729 7905
7968 8397 8729
5th Prize Rs.100/-
0354 1075 2926 3791 5151 8485 8785
8855 9931 9979
6th Prize Rs.50/-
0033 1464 3401 4564 6084 7638 9179
0263 1977 3454 4676 6270 7685 9226
0357 2164 3459 4891 6338 7783 9239
0390 2290 3470 4923 6529 7879 9280
0538 2322 3504 5011 6590 7948 9409
0567 2351 3598 5035 6599 7952 9469
0621 2425 3631 5114 6654 7984 9503
0703 2492 3926 5282 6658 8116 9519
0719 2740 3964 5310 6819 8151 9616
0744 2777 3969 5332 7335 8227 9921
0745 2814 4027 5391 7428 8411
0992 2825 4313 5472 7459 8537
1033 2955 4321 5613 7466 8585
1278 2987 4373 5649 7586 8740
1281 3324 4402 5979 7621 9045

DAY - VISHNU SERIES Dr No;193
1st Prize Rs.50000/- 538639
2nd Prize Rs.7000/- 46771
3rd Prize Rs.3500/-
23872 29039 42275 43079 51316
63611 71010 75714 77272 88923
4th Prize Rs.200/-
1510 2736 3726 4233 4586 5335 8299
9256 9451 9852
5th Prize Rs.100/-
0109 3484 4185 4445 6015 6360 6455
6986 9046 9624
6th Prize Rs.50/-
0151 1575 3023 4807 5993 8010 9268
0154 1819 3057 4913 6302 8113 9361
0252 1863 3451 4999 6692 8152 9368
0353 1949 3516 5092 6707 8163 9424
0476 2086 3596 5120 7045 8272 9497
0511 2260 3885 5391 7175 8311 9719
0613 2379 4036 5518 7355 8338 9761
0628 2410 4123 5545 7423 8469 9771
0881 2421 4341 5566 7574 8520 9854
1115 2499 4413 5572 7696 8705 9890
1118 2723 4528 5692 7756 8790
1151 2735 4565 5729 7774 8927
1216 2838 4571 5740 7827 9129
1284 2939 4696 5879 7905 9202
1299 2987 4733 5944 7997 9255

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/07/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 241906
2nd Prize Rs.7000/- 74628
3rd Prize Rs.3500/-
17349 28720 39742 41443 52541
52973 74449 85580 85803 96872
4th Prize Rs.200/-
1162 1209 2090 4113 4880 5023 7309
7572 8221 9141
5th Prize Rs.100/-
0843 1398 1601 1990 2985 3974 4734
6045 7383 7414
6th Prize Rs.50/-
0026 1309 2416 3925 5738 7290 9213
0045 1334 2461 4129 5782 7361 9374
0171 1360 2491 4200 5838 7362 9549
0181 1565 2611 4272 5885 7369 9638
0273 1629 2645 4344 5941 7633 9671
0438 1650 2748 4676 5997 7716 9716
0475 1680 2847 4753 6368 7871 9734
0540 1814 3068 4812 6431 8085 9788
0619 2009 3157 5062 6593 8289 9809
0734 2113 3374 5122 6614 8475 9965
0736 2159 3389 5253 6788 8629
0851 2174 3502 5354 6815 8783
0897 2177 3573 5406 6861 8942
0979 2310 3730 5541 6971 8946
1235 2355 3814 5679 7136 9013

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 816640
2nd Prize Rs.7000/- 51915
3rd Prize Rs.3500/-
16273 27287 38216 49272 49645
51435 62674 73222 84882 95546
4th Prize Rs.200/-
0036 0418 3440 5275 6493 6775 7180
8442 9325 9629
5th Prize Rs.100/-
0277 1349 1707 2199 2392 3283 6762
8585 8604 9770
6th Prize Rs.50/-
0022 1315 3057 4272 5859 7595 9125
0065 1344 3107 4307 5916 7617 9237
0173 1408 3129 4393 6053 7626 9258
0288 1432 3144 4530 6344 7671 9264
0294 1541 3155 4571 6416 7978 9359
0362 1583 3249 4590 6483 8080 9370
0364 2056 3327 4885 6581 8206 9620
0396 2067 3357 4909 6695 8214 9713
0599 2206 3384 5095 6826 8364 9913
0615 2243 3417 5133 6951 8709 9971
0691 2372 3471 5365 7150 8756
0754 2441 3816 5456 7319 8785
0770 2638 4021 5513 7336 8821
0942 2823 4171 5522 7395 8826
1205 2971 4213 5838 7503 9041

# నిద్రలోనే.. మంటల్లో మసి

≫కొట్టి నా తోటి ప్రయాణికుడు, నేను బయటపడ్డాం' అని ఆ ప్రయాణికుడు వెల్లడించారు. ఈ ప్రమాదంపై స్థానికుడొకరు మాట్లాడుతూ కిటికీ అద్దాలు పగలకొట్టి నలుగురైదుగురు బయటపడినా, అందరూ అలా చేయలేకపోయారని చెప్పారు. ఈ మార్గంలో ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి అని చెప్పారు. 'మమ్మల్ని సాయం కోసం బస్సులో ఉన్నవాళ్లు పిలిచారు. అయితే మేం వెళ్లేసరికి అక్కడ భయానక పరిస్థితి నెలకొని ఉంది. టైర్లు విరిగి దూరంగా పడి ఉన్నాయి. బస్సు లోపల ఉన్నవారు అద్దాలు పగలకొట్టేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. సాయం కోసం అర్థిస్తూనే మా కళ్లముందే కాలిపోయారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండడంతో మేం ముందుకు వెళ్లలేకపోయాం. వారి పరిస్థితి చూసి మాకు కన్నీరాగలేదు' అని తెలిపారు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఎవరూ ప్రమాదం చూసి స్పందించలేదని, లేకపోతే మరిన్ని ప్రాణాలు కాపాడగలిగే వాళ్లమని చెప్పారు పోలీసులు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వేగంగానే వచ్చారని ఓ ప్రయాణికుడు తెలిపారు. ఇదిలా ఉండగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ విషాదం వేళ బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా, 25 మంది సజీవదహనమయ్యారు. మిగిలిన వారికి స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందుతోంది.ఈప్రమాదం అర్ధరాత్రి దాటినతర్వాత 1.30 గంటలకు జరిగింది. సింధ్‌కేద్రజా ప్రాంతంలో జరిగిందని అధికారులు తెలిపారు. యావత్‌మల్‌జిల్లాలోని కరంజా ప్రాంతంలో భోజనాలకు బ్రేక్ ఇచ్చిన తర్వాత బస్సు 150 కిలోమీటర్లు ప్రయాణించి సింధ్‌ఖేద్రజాకు చేరింది. ముంబయి నాగ్‌పూర్ హైస్పీడ్ క్యారేజ్‌పైనే రెండున్నరగంటలపాటుప్రయాణించింది. బస్సు సగటున 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు డ్రైవర్ తెలిపాడు. మానవ తప్పిదం వల్లనే ఈప్రమాదంజరిగిందని భావిస్తున్నట్లు పోలీసులు చెపుతున్నారు. బస్సు అతివేగంతో కుడివైపు హటాత్తుగా దూసుకునివెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. డ్రైవర్ మాత్రం టైర్లు పేలిపోవడంవల్ల ఈ ప్రమాదంజరిగిందని చెపుతున్నాడు. చీకటిమయంగా ఉన్నపుడు ప్రమాదం జరిగిందని, డీజిల్‌ట్యాంకు పేలిపోవడంతో బస్సుమొత్తం మంటలు అలుముకున్నాయని పోలీసులు తెలిపారు. అమ్రావతి రీజినల్ ట్రాన్స్‌పోర్టు కార్యాలయం అధికారులు ఒక నివేదిక ఇస్తూ టైర్లు పేలిపోవడం వల్ల కూడా ఈప్రమాదానికి ఒకరకారణం అన్నారు. బస్సు ముందుటైరు తీవ్రస్థాయిలో ఢీకొనడంతో టైరుతోపాటు టైర్ అమర్చిన యాక్సిల్ కూడా విడిపోయి దూరంగా పడింది. ఇకబస్సు కుడివైపు డీజిల్ ట్యాంకు కూడా మంటల్లో చిక్కుకుంది. బస్సు నాగ్‌పూర్‌నుంచి పూణెకు వెళుతోంది. మహారాష్ట్రప్రమాదంపై ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు. క్షతగాత్రులకు ప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. ప్రమాదంపై మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఫడ్నవిస్ స్పందించారు. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి షిండేతోపాటు డిప్యూటి సిఎం సైతం ప్రమాదస్థలాన్ని సందర్శించారు. మహారాష్ట్ర బస్సు ప్రమాదఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపం తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కెసిఆర్ ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 520 కిలోమీటర్ల పొడవు ఉన్న ఒకటోదశ సమృద్ధి మహామార్గ్‌ను గత ఏడాది డిసెంబరులో ప్రారంబించారు.

# అనుమానాస్పదంగా విద్యార్థి మృతి

≫ మధ్యంలో మృతి చెందాడు. విద్యార్థి తల్లిదండ్రులు మృతదేహాన్ని పాఠశాల వద్దకు తీసుకెళ్లి పరిశీలించగా శరీరంపై కమిలిన గాయాలుండడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వసతి గృహంలోని సిబ్బంది తమ బిడ్డను కొట్టారని ఆరోపించారు. సీసీ పుటేజీని పరిశీలించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. యాజమాన్యం వచ్చి సమాధానం చెప్పే వరకు కదిలే ప్రసక్తే లేదని ఆందోళనకు దిగడంతో పాటు ఆందోళన కారులు ఓ దశలో స్కూలులోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో స్కూలు సిబ్బంది ఆందోళన కారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతేకాకుండా ఆందోళనకారులు స్కూలు ఫర్నీచరు, అద్దాలు ధ్వంసం చేశారు.

విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పాఠశాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప, మైదుకూరు డీఎస్పీలు ఎండీ షరీఫ్, వంశీధర్‌గౌడ్, కడప మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు వారి సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ఒక దశలో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో వారిపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. ఏఎస్పీ తుషార్ డూడి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కేసు నమోదు చేయడంతో పాటు విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం పరిస్థితి సర్దుమనిగింది. మృతదేహాన్ని పోలీసుల బందోబస్తు మధ్య రిమ్స్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**పాఠశాల గుర్తింపు రద్దుకు డిఇఒ ఆదేశాలు**

విద్యార్థి మరణించడంతో జిల్లాలో ఒక్క సారిగా వాతావరణం వేడెక్కింది. చదువు కోసం వెళ్లి సోహిత్ అనే విద్యార్థి మృత్యువాత పడడంతో పిల్లలున్న తల్లిదండ్రులు ఒకింత అసంతృప్తికి లోనయ్యారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం హాస్టల్‌లో చేర్పిస్తే స్కూలు యాజమాన్యం, వారి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ పిల్లల మృతికి కారకులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి స్కూలు గుర్తింపు రద్దుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. స్కూలుపై సమగ్ర విచారణ జరిపి అన్ని రకాల చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

**2-7-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
చతుర్దశి రా.07-13; జ్యేష్ఠ మ.12-31
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**వృషభం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు.

**కర్కాటకం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** అనుకున్నది సాధిస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. సాహిత్య సమావేశాల్లో పాల్గొంటారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సంతాన ప్రాప్తి.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. ధన వృద్ధి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# సీఎం జగన్‌ని చూసి రాజకీయం నేర్చుకో

## పవన్‌కు సలహా ఇచ్చిన మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కళ్యాణ్‌కు రాష్ట్రంలో ఆశించిన రీతిలో జనాదరణ లభించకపోవడంతో పిచ్చిపట్టినట్లుగా అసహనంతో తిట్లకు దిగుతున్నారని ఏపీ జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. సీఎం జగన్‌ను వ్యక్తిగతంగా, చంద్రబాబును అనుకూలరీతిలో పవన్ నోటికి వచ్చినట్లు మాటా ్లడుతున్నారన్నారు.జనం ఆయన మాటలకు స్పందించకపోవడంతో పవన్ దిగజారి మాట్లాడు తున్నారు. కొడకల్లారా వంటి పదాలు వాడుతున్నారంటే ఆయన నైతికంగా ఎంత దిగజారి పోయారో అర్థం అవుతుందన్నారు. పిచ్చిపట్టిన వీధి కుక్క మాదిరిగా మారిపోయారన్నారు. భీమవరంలో పవన్ కళ్యాణ్ ప్రసంగంపై శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి తీవ్రంగా స్పందించారు. నువ్వు ఎవ్వరి గురించైనా నోటికి వచ్చినట్లు అబద్దాలు మాట్లాడతావు, నీ గురించి బహిరంగ సత్యాలు మాట్లాడితే భుజాలు తడుముకుంటావ్. నువ్వంటున్నావు కదా, ఢిల్లీ పెద్దలతో నీకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, అంటున్నావుగా రాష్ట్రానికి మేలు చేయ్ అని అంబటి తీవ్ర స్వరంతో పవన్‌పై మండిపడ్డారు.



నువ్వు సీఎం జగన్ గురించి సంస్కారం మరచి మాట్లా డుతున్నావ్, ఆయనను చూసి రాజకీయం నేర్చు కో. తప్పుడు కేసులు పెట్టి నా జగన్ భయపడకుండా పోరాటం చేసొచ్చారు. నలుగురు విప్లవకారుల పేర్లు తెలిస్తే నువ్వు విప్ల వకారివా? వివాహ వ్యవస్థలో విప్లవం తెచ్చావ్ .ఆ వ్యవస్థపై నమ్మకం లేని నువ్వు, పెళ్ళిళ్ళ వీరుడవు అంటూ వ్యంగ్యంగా అంబటి మాట్లా డారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య పోరాటంలో జగన్ పేదల పక్కన నిలబడితే నువ్వు పెత్తం దారుల మధ్య చేరి, పేదలకు అన్యాయం జరిగేలా చూస్తున్నావు అన్నారు..పవన్ మాటలు సంస్కార హీనంగా ఉన్నాయన్నారు.పవన్ తనకు జనం ఎలాగో మద్దతు ఇవ్వరు కాబట్టి అసాంఘిక శక్తులను రెచ్చగొట్టాలని చూస్తున్నాడన్నారు.పవన్ సిద్దాంతాలు తెలియని వ్యక్తి, యువత అతని మాటలు నమ్మకూడదన్నారు.అతని కారణంగా ముందుకు వచ్చే ప్రమాదం విషయంలో అప్రమత్త ంగా ఉండాలన్నారు.తప్పులన్నీ ఆయన దగ్గర పెట్టుకుని ఎదుటి వారిని దూషించే మనస్తత్వం పవన్‌దన్నారు.చిత్తశుద్ధిగా పరిపాలిస్తున్న జగన్‌పై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.సీఎం జగన్ గురించి అంతా తనకు తెలుసునంటూ పవన్ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు దిగజారుతున్నాడన్నారు.పవన్ నువ్వు విప్లవకారుడివి ఎలా అవుతావు, లోకేష్, చంద్రబాబుకు జనసేనను అమ్మేసిన నువ్వు మతి తప్పి మాట్లాడుతున్నావన్నారు. నువ్వు జన సేనను అమ్మేసావని నేను అనడం కాదు, ఉభయగోదావరి జిల్లా అంతా నిన్ను ఈ విధంగానే అనుమానిస్తు న్నారు.వారాహి అమ్మవారి పెట్టుకుని, ఆ వాహనంపై చిందులు వేస్తున్న పవన్ కళ్యాణ్ ,అసత్యాలు, అశ్లీలం, అసభ్యపదజాలం మాట్లాడటం అవమానకరంగా లేదా ? అని ప్రశ్నించారు.

# తాళపత్రాల్లోని విజ్ఞానం నేటి తరానికి అందాలి



## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటైజ్

### - రెండురోజుల జాతీయసదస్సులో జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై 1 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన భారతీయ విజ్ఞానం దాగివున్న తాళపత్రాల్లోని విషయాలను నేటి తరానికి అందించడానికి ఆకాశమే హద్దుగా తిరుమల తిరుపతి దేవస్థానం పరిశోధనలు చేస్తోందని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. శ్రీవేంకటేశ్వర మాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ద్వారా దేశ నలుమూలల నుండి తాళపత్రాలు సేకరించి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటైజ్ చేస్తున్నామని చెప్పారు. డిజిటైజ్ చేసిన తాళపత్రాలను 500 సంవత్సరాలు గడిచినా ,చెక్కుచెదరని విధంగా భద్రపరిచే ఏర్పాట్లు చేస్తున్నట్లు జెఇఒ వివరించారు. శనివారం తిరుపతిలోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో"మాన్‌స్క్రిప్ట్ డిజిటైజేషన్ టెక్నాలజీస్"అంశంపై రెండురోజుల జాతీయసదస్సు మొదలైంది. టిటిడి జెఇఒ సదాభార్గవి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి ,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సనాతన జీవన్‌ట్రస్ట్‌ప్రతినిధి ,హైదరాబాద్ చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ విభాగం ఆచార్యులు నరహరిశాస్త్రి ,మాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్,తాళపత్రాల పరిశోధకులు పాల్గొన్న తొలిరోజు సదస్సులో జెఇఒ సదాభార్గవి ఉపన్యసించారు. వ్యక్తులు, సంస్థలు తమ వద్ద తాళపత్రాలు ఉంటే మాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టుకు తెచ్చి వాటిని డిజిటైజ్ చేసుకు వెళ్లాలన్నారు.భావితరాలకు ఉపయోగపడేవిధంగా తాళపత్రాలను పునర్‌రూపంలోకి తెచ్చేప్రయత్నం చేస్తున్నామన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మార్గదర్శనంలో ఈ మాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టు ఏడాది కాలంగా బ్రహ్మాండంగా పనిచేస్తోందన్నారు. సనాతన జీవన్‌ట్రస్ట్ సహకారంతో తాళపత్రాల డిజిటైజేషన్ కార్యక్రమం వేగంగా జరుగుతోందని ఆమె వివరించారు. తాళపత్రాలు డిజిటైజేషన్‌చెయ్యాల్సిన అవసరం, భద్ర పరిచే విధానం, ఇందుకోసం ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలనే విషయాలు తెలుసుకోవడానికే సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని సదాభార్గవి తెలిపారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయం, జీవన విధానాలకు సంబంధించిన అనేక విషయాలు పూర్వీకులు తాళపత్రాలలో పొందుపరిచారని చెప్పారు. వీటిని డిజిటైజ్ చేయడం,భద్రపరచడం సామాన్యవిషయం కాదన్నారు. ఈ పని టిటిడి మాత్రమే చేయగలుగుతుందని అన్నారు.

# స్విమ్స్ వైద్యులను గౌరవించండి

## నిబంధనలు,సాంప్రదాయాలను కొనసాగించండి

### రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతిటౌన్,జులై 1ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికంగా ఉన్న ,ధార్మికసంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం నిధులతో నడుస్తున్న తిరుపతిలోని స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రతిపేదవాడికి ఆరోగ్యశ్రీద్వారా ఉచిత కార్పొరేట్ వైద్యంఅందిస్తున్న స్విమ్స్ వైద్యులను గౌరవించాలని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల స్విమ్స్‌ను రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోంచి తప్పించి పూర్తిస్థాయిలో టిటిడిలో విలీనం చేశారన్నారు.



స్విమ్స్ ఆస్పత్రికి 30సంవత్సరాలుగా న్యూరాలజిస్ట్ డాక్టర్ వెంగమ్మ డైరెక్టర్,ఛాన్సలర్‌గా విశేష సేవలందించారన్నారు. వైసిపి ప్రభుత్వం మూడుసంవత్సరాలు స్విమ్స్ బాధ్యతలను ఆమెకు అప్ప గించిందన్నారు. స్విమ్స్‌కు విశేష సేవలందించిన డాక్టర్ వెంగమమను ఆగమేఘాలపై తొలగించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. స్విమ్స్‌లో సీనియర్ న్యూరాలజీ ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా 63సంవత్సరాలు పూర్తవడంతో పదవీవిరమణ సమంజసం గానీ డైరెక్టర్ పదవినుంచి రిటైర్మెంట్ ఇవ్వడం సమంజసం కాదన్నారు. కాగా వెంగమ్మ పట్ల టిటిడి తీరు శోచనీయమని సిఐటియు రాష్ట్రనేత కందారపు మురళి విమర్శించారు. మహిళ వైద్యురాలుగా ,డైరెక్టర్‌గా వెంగమ్మ అనేక ఆటంకాలు ఎదుర్కొంటూ స్విమ్స్‌ను ప్రజలకు ఉపయోగపడేటట్లు తీర్చిదిద్దారని మురళి ప్రశంసించారు. దీర్ఘకాలంగా తోదికంగా వైద్యసేవంలందించి, సేవలందేలా చూసిన వారిపట్ల, వైద్యురాలు పట్ల టిటిడి వ్యవహరించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు.

# అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారం

## శనీశ్వరునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ముక్కోటి దేవతలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ భక్తుల నుంచి సేవలందుకుంటున్నారు. ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి భక్తులు తన్మయత్వంతో సంతృప్తి చెందుతుంటారు.ఈ నేపథ్యంలో ఆలయంలోని ఒక్కొక్క దేవునికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అభిషేకం నిర్వహించటం ఆనవాయితిగా మారింది.ఈనేపథ్యంలో శనివారం స్వామి వారి మూలవిరాట్టుకు దర్శనం చేసుకొని రాగా బయట అభయవెంకటేశ్వస్వామి దర్శన మిస్తారు. సాధారణంగా వెంకటేశ్వరస్వామి విగ్రహానికి కుడి చేయి కింద చూపుతుంటుంది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన నిలువెత్తు విగ్రహం అభయం ఇచ్చినట్లు ఉంటుంది. ఇక్కడ శనివారం భక్తులు విశేషసంఖ్యలో హాజ రౌతున్నారు. స్వామి నుంచి వరాలు పొందు తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వెంకటేశ్వర



స్వామికి ప్రత్యేకాలంకరాలు జరిపారు. కాగా పక్కనే ఉన్న శనీశ్వరస్వామి ఆలయంవద్ద స్వామికిషోఢషాభిషేకాలు నిర్వహించారు.శనివారం త్రయోదశి రావటంతో శనీశ్వరుని అభిషేకానికి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.కానీ ఇక్కడ ఆలయంలో కనీసం పది మంది కూడా కూర్చొలేరు.దాంతో భక్తులు నిలబడే అభిషేకాన్ని వీక్షించారు. ఈ అభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరై అభిషేకాలు జరిపించుకున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు రూ.500ల రాహుకేతుదోషనివారణ పూజలు 3040, రూ.750ల రాహుకేతుదోష నివారణపూజలు 1453, రూ.2500 టిక్కెట్లు 408, రూ.5వేల టిక్కెట్లు ద్వారా 104 మంది పూజలు జరిపించుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తానికి సుమారు 5వేల 500 పూజలు జరిగాయి. శనీశ్వర అభిషేకాలు 356,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30స్వామి అమ్మవార్ల అభిషేకాలు 86 ప్రదోష నందిసేవ 30 జరిగాయి. కళ్యాణం రెండు,అలాగే హోమాలు కూడాగణనీయంగా జరిగినట్లు పేర్కొన్నారు.

# వడ్డీకాసులవాని హుండీ ఆదాయం

## - జూన్ నెల రాబడి రూ.116కోట్లు పైనే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్.... కలియుగ వైకుంఠ వాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నెలవారీ హుండీ ఆదాయం జూన్‌నెలలో కూడా అంచనాలకు తగ్గలేదు. దాదాపు 116కోట్ల రూపాయలకుపైగా భక్తులు కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం గణాంకాలు ద్వారా వెల్లడైంది. 2023 వ సంవత్సరం జనవరి ఆరంభంనుంచి 110కోట్ల రూపాయలకు తగ్గకుండా కానుకల ద్వారా హుండీ ఆదాయం చేకూరుతోంది. ప్రస్తుతం గడచని జూన్ నెలకు సంబంధించి వడ్డీకాసుల వాడి హుండీ ఆదాయం 116కోట్లు రూపాయలు పైగానే గడించింది. సరాసరి రోజు వారీగా 4కోట్ల రూపాయలకు తగ్గకుండా హుండీ కానుకల ఆదాయం లభించిందనేది టిటిడి అంచనా. నెలరోజుల్లో సరాసరి 22లక్షల మందికి పైగా భక్తులకు దర్శనం చేయించారు. సాధారణ సర్వదర్శనంతో బాటు సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆఫ్‌లైన్‌లో దివ్యదర్శనం టోకెన్లుతోబాటు ఆన్‌లైన్ దర్శనాలు ఇలా ప్రత్యేక దర్శనాలలోనూ దేశ విదేశాలనుంచి వచ్చిన భక్తులను అనుమతించి టిటిడి ఆలయ అధికారులు ప్రశాంతంగా, సాఫీగా ప్రతి భక్తునికి దర్శనం చేయించారు. వేసవి సెలవులు రద్దీ కొనసాగుతూ సర్వదర్శనానికి సరాసరి 24గంటలపైగానే సమయం పట్టినా భక్తులు వెంకన్న దర్శనం చేసుకునేందుకు వెనుక దుగువేయలేదు. గత ఆరునెలల్లో వరుసగా జన వరిలో 123.07కోట్లు రూపాయి హుండీ ద్వారా ఆదాయం గడించగా, ఫిబ్రవరిలో 114.29కోట్లు రూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు, ఏప్రిల్‌లో 114.12కోట్లు రూపాయల మేరకు ఆదాయం వచ్చింది.మేనెలలో 110.02కోట్లు ఆదా యం లభించింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 20లక్షల మంది నుంచి 24లక్షలమంది వరకు ఉన్నారు.

# గోవిందరాజ ఉత్సవర్లకు కవచప్రతిష్ట

**తిరుమల,జులై 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయంలో జరుగుతున్న జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు శనివారం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజుని ఉత్సవర్లకు కవచప్రతిష్ట చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు కవచప్రతిష్ట చేశారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో విహరించి భక్తులకు అభయ మిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి ,ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఎఇఒ రవి కుమార్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్లు



నారాయణ, మోహన్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రాధాకృష్ణ,ధనంజయులు ,అర్చకులు పాల్గొన్నారు.

# బృహన్నల వేషంలో అర్జునుని దివ్యదర్శనం



**శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమాలు జరిగాయి. శుక్రవారం రాత్రి ఆలయంలో అర్జున తపస్సు తరువాత అర్థరాత్రి దాటిన తరువాత అలుగు కుంభాగ్రాన నిలుపు పవిత్ర కార్యక్రమాల్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుండపై కత్తిని నిలబెట్టడం అనేది అరుదైన కార్యక్రమాలు. రాత్రి పట్టణంలో ఊరేగింపు జరిపిన తరువాత స్థానిక పూజారులు మహిమాన్వితమైన ఈ కార్యక్రమాల్ని చేపట్టారు. దయానందం, పురుషోత్తం పూజారి సారధ్యంలో అలుగు కుంభాగ్రాన నిలబెట్టు ఉత్సవాన్ని జరిపారు. శనివారం ఉదయం ఉత్తర గోగ్రహణం సందర్భంగా అర్జునుడు బృహన్నల వేషంలో పట్టణంలో ఊరేగించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్సె పెక్టర్ ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి, దఫేదార్ సుబ్బయ్య వెంట రాగా ఉత్సవం జయరామారావు వీధి, బజారు వీధి,తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది.

# రేపు పౌర్ణమిగరుడసేవ

**తిరుమల,జులై 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో ఆషాడమాసం పౌర్ణమి గరుడసేవ సోమవారం రాత్రి జరగనుంది. ప్రతి నెలా పౌర్ణమిఘడియల్లో గరుడసేవ నిర్వహి స్తున్నారు. ఈనెల 3వతేదీ సోమవారం పౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటల నుంచి 9గంటల వరకు గరుడునిపై తిరుమల మాఢవీధుల్లో మలయప్ప ఊరేగనున్నారు. గరుడసేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

# వాయులింగేశ్వరుని దర్శనానికి తరలివచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త** తెరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్యదర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తజనం

జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.శనివారం శని త్రయోదశి కావటంతో శనీశ్వరునికి అభిషేకాలు జరిపించుకొనుటకు భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.దాంతో వచ్చిన భక్తుల్ని నిరాశ పరచకుండా అవకాశం కల్పించుటకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. దళారుల ఆట కట్టించుటకు చర్యలు తీసుకున్నారు.శనీశ్వరాభిషేకాలు 316 జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.

వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. రాత్రి వచ్చిన భక్తులు తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు. సత్రాలు నిర్మించింది ఎవరి కోసం: శ్రీకాళహస్తీశ్వరాలయం రూ.12కోట్లు వెచ్చించి లోబావిలో 125గదులు నిర్మించారు.అయితే అక్కడకు వెళ్ళటానికి వచ్చిన భక్తులకు దారి తెలియదు.దేవస్థానంకు సంబంధించి కృష్ణారెడ్డి మండపంలో గతంలో సమాచార కేంద్రం ఉండేది ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు.అక్కడ సమాచార కేంద్రం లేదా సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయటానికి దేవస్థానం అధికారులు ఎందుకుచొరవ చూపటం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేసి ఏ దేవస్థానం సత్రం ఎక్కడ ఉంది. అందులో బస వసతి ఏమిటి? అనేది వివరించవచ్చు.

# మార్కెట్‌యార్డులో టమోటా కిలో రూ.124

## సామాన్యునికి అందుబాటులో లేని ధరలు



**మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :** టమోటా ధరలు తగ్గేదేలేదంటూ శనివారం రెండవ రోజు కూడా మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.124లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డులో హోల్‌సేల్ ధరలే అత్యధికంగా ఉండడం వల్ల సామాన్యునికి అందుబాటులో లేకుండా పోతోంది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. నిన్న పలికిన ధరలే రెండవ రోజు యదావిధిగా పలికాయి. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1100నుంచి 1240ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.3720లు ధర పలకింది. 726మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత వారం రోజులుగా ధరలు ఘననీయంగా పెరుగుతున్నాయి. బయట ప్రాంతాల్లో కిలో రూ.150ల వరకు ధరలు పలుకుతుండడంతో ప్రభుత్వం మార్కెట్‌యార్డులో కిలో టమోటాలు రూ.50లు కొనుగోలు చేసి రైతుబజారులో విక్రయిస్తున్నారు. అయితే మదనపల్లె రైతు బజారు లేకపోవడం వల్ల టమోటా వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

# దమ్ము ధైర్యంలేని పవన్‌కు బడాయి బారెడు

## - ఎంపి నందిగం సురేష్

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ లాంటి చేతగాని, దమ్ములేని వ్యక్తులే దిక్కుతోచక రౌడీల్లా ఫోజులు కొడుతుంటారని బాపట్ల వైకాంగ్రెస్ ఎంపీ నందిగం సురేష్ దుయ్యబట్టారు. ఆయన బడాయి చూస్తే బారెడు ఉందన్నారు.ఆయన దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే శక్తి ఉందా అని ప్రశ్నించారు. తమ సీఎం జగన్‌ను చూసి



భయపడుతున్నారు. అబద్దాలు ఆడడంలో చంద్రబాబు కన్నా మించి పోయారన్నారు. మంత్రులను తాటతీస్తా, తొక్క తీస్తా అంటున్నారన్నారు.పవన్‌కు రెండు చోట్లపై నుంచి కిందవరకు లాగేశారని ఏద్దేవా చేసారన్నారు. ఏ నాడైనా రాజకీయ నాయకుడిలా పవన్ మట్లాడలేదని, పవన్ కల్యాణ్ వాడో ఆకురౌడీలా ఫోజులు కొడుతున్నారన్నారు.ఎమ్మెల్యేక ఆయన పూర్తిగా అనర్హుడని, ఈ రా ష్ట్రానికి ప్రమాద కరమైన వ్యక్తిలా పవన్ తయారయ్యాడన్నారు. తోకలో ఈ లాంటి వాడిగాను, పవన్ పిల్ల ఊపులు, ఉడత కండ ఊపులు మానుకో పవన్ అని సూచించారు. పవన్ ముందు ఎమ్మెల్యేగా గెలవు, అసెంబ్లీ గేటు దగ్గర నిలబడి చెప్పు, రాజధాని అసైన్డ్ భూములు అన్యాక్రాంతం వెనుక ఎవ్వరున్నా అరెస్ట్ అవుతారన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం పేరుతో ప్రజాధనం లూటీ

## ఆర్ధిక సంక్షోభానికి పరుగులు పెడుతున్న జగన్మోహనరెడ్డి పరిపాలన

### మాజీమంత్రి ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూలై 1, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనా రాహిత్యంతో నవరత్నాల పేరుతో ప్రజల్ని నయవంచన చేస్తున్నారని, వాస్తవంగా 95 శాతం నవరత్నాలను నెరవేర్చలేదని మాజీ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తూర్పార బట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం



లోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సిఎం నుండి మంత్రులు, ఎంఎల్‌ఏలు ప్రజాధనాన్ని దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఈపరి పాలనపై పూర్తి అవగాహన వచ్చిందని, తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నా రన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల పరిపాలనను గమనిస్తే నవరత్నాల పేరుతో దాదాపు 40 వాగ్దానాలు చేసిన సిఎం చాలా వేదికల్లో తాను 98 శాతం హామీలు అమలుపర్చినట్లు అసత్యప్రచారాలు చేస్తున్నారని, వాస్తవంగా 97.5 శాతం హామీలు అమలు కాలేదని తెలుగుదేశం పార్టీ పరిశీలనలో తేటతెల్లమైందన్నారు. నవరత్నాల్లో ఏఒక్క రత్నాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలిస్తే జగన్మోహనరెడ్డి అసలు బండారం బయటపడుతుందన్నారు. రైతులకు రూ.13,500ల వంతున అందిస్తానని నమ్మబలికి రూ.7,500లు మాత్రమే రాష్ట్రప్రభుత్వం ద్వారా ఇస్తున్నారని, పంటల బీమా అసలు ప్రీమియమే కట్టడం లేదన్నారు. రైతులకు స్పెషల్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామన్న పెద్దమనిషి నేటికి అతి గతి లేకుండా పోయిన విషయాన్ని మర్చిపోయాడన్నారు. చంద్రబాబు హయాంలో రైతుకు రూ.3 లక్షల రుణాన్ని అందిస్తే నేడు లక్షకు కుదించారన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతులకు రూ.7 లక్షల వంతున చెల్లిస్తామని చెప్పి 3 వేల మంది రైతులు చనిపోతే కేవలం 454 మందికి మాత్రమే చెల్లించారని విమర్శించారు. వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వెయ్యి రూపాయలపైన ఛార్జి ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ఈపథకం ద్వారా వైద్యం అందిస్తామని మాటతప్పారన్నారు. అలాగే మిగిలిన పథకాలన్నీ సక్రమంగా అమలుచేయటం సాధ్యం కాక స్వలాభంపైవున్న దృష్టితో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నోరు తెరిస్తే అబద్ధం చెప్పే సిఎం తన పరిపాలన నైజం ఎలా ఉంటుందో రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతి భద్రతలను గమనిస్తే అర్ధమవుతుందన్నారు. వాలంటీర్ల పేరుతో కార్యకర్తలను పెట్టుకుని ప్రజల సొమ్ము వారికి నెలకు రూ.5 వేల వంతున చెల్లిస్తూ తమ పార్టీ పనులు చేయించుకుంటున్న తీరు తెన్నులను ప్రతిచోట గమనించవచ్చునన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో సుస్పష్టం అవుతుందని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తిరిగి జగన్మోహనరెడ్డికి అధికారం ఇవ్వకూడదన్నారు.

# లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 1 ప్రభాతవార్త:** తిరుపతి నగరంలో ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ అటు విద్యార్థుల తల్లిదండ్రులను,ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రియాదవ్,ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఐక్య విద్యార్థి సంఘాలు ఎన్‌ఎస్‌యుఐ,ఏపి స్టూడెంట్స్ జేఏసి,జిజెఎస్,బివిఎస్‌బి,డిఎస్‌ల ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల బంద్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు ఎక్కడా ప్రైవేట్ స్కూళ్లలో సరైన క్రీడా మైదానాలు,బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ,కండిషన్ బస్సులు లేవన్నారు.ఎల్‌కెజీ నుండే ఐఐటి,జేఈఈ స్థాయిలో చదువు చెబుతామని,అలాగే స్కూళ్లకు టెక్నో, ఈటెక్నో,స్మార్ట్ ఒలంపియాడ్,ఇంటర్నేషనల్ ఇలా రకరకాల పేర్లతో లక్షలాది రూ॥లు ఫీజుల రూపంలో తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.నగరంలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు. వీటన్నిటినీ పర్యవేక్షించి నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలను నడిపించే బాధ్యత డిఈఓపై ఉన్నా..ఆయన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడశోచనీయమన్నారు. బాధ్యతా రాహిత్యంగా విధులు నిర్వహిస్తున్న డిఈఓను తక్షణం సస్పెండ్ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన జన సమాజ్ వ్యవస్థాపకుడు మహేంద్ర నాయక్,బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చందు,ఏపి స్టూడెంట్స్ జేఏసి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్,

ఎన్‌ఎస్‌యుఐ యూనివర్సిటీ నాయకులు జనార్ధన్,ఎల్లార్తి చంద్రశేఖర్, మన్సూర్, నాయకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సైబర్ నేరాలను నివారించేందుకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్‌బి)ను రాబోయే రోజుల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశాలున్నాయి. తెలంగాణలో ఏర్పాటైన టిఎస్‌సిఎస్‌బి దేశంలోనే మొదటిది కాగా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, జార్ఖండ్ రాష్ట్రాలకు నోడల్ ఏజెన్సీగా వుంది. ఇందులో రెండు ఉప విభాగాలు వుండగా మొదటి క్రైం వింగ్, రెండవది సైబర్ సెక్యూరిటీ వింగ్. ఈ రెండు ఉప విభాగాలకు ఎస్‌పి స్థాయిలో వున్న ఇద్దరు అధికారులు పర్యవేక్షకులుగా వుంటారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం దేశవ్యాప్తంగా వున్న టోల్ ఫ్రీ నంబర్ 1930 నంబర్‌కు నిత్యం వేలాది కాల్స్ వస్తుండగా, ఇందులో తెలంగాణకు సంబంధించిన కాల్స్ ను టిఎస్‌సి ఎస్‌బిలోని కాల్ సెంటర్‌లోని



ఉద్యోగులు రిసీవ్ చేసు కుంటారు. బాధితు లు నేరుగా ఫోన్ చేసే అవకాశం ఉండడంతో పాటు వెబ్‌సైట్ ద్వారాకూడా ఫిర్యాదులు చేసే అవకాశంవుంది. సైబర్ నేరాల విచారణకు టిఎస్‌సి ఎస్‌బిలో ఐదువందల మందివరకు నిపుణులైన అధికారులు,ఇతర సిబ్బందివున్నారు. టిఎస్‌సిఎస్‌బికి నిత్యం 700కాల్స్ వస్తుండగా ఇందులో 50 శాతం ఇదివరకు చేసిన ఫిర్యాదులపై బాధితులు దర్యాప్తు ఏస్థాయిలోవుందో తెలుసుకునేందుకు చేస్తుండగా,మిగతాకాల్స్ సాధారణ ఫిర్యాదులుగా వుంటున్నాయి.సైబర్ నేరాల విచారణ వరకు వస్తే ఇదివరకు ఒక కేసు విచారణకు సగటున రెండు వేల గంటల సమయం పట్టగా దీనిని ప్రస్తుతం 250గంటలకు కుదించారు. టిఎస్‌సిఎస్‌బి ఏర్పాటుతో రాబోయే రోజుల్లో కచ్చితంగా సైబర్ నేరాలు తగ్గడంతోపాటు నేరగాళ్ల అరెస్టుపెరుగుతుందని, దీంతోపాటు పట్టుబడ్డ నిందితులకు శిక్షలు కూడా పెరుగుతాయని ఈ విభాగం డైరక్టర్ స్టీపెన్ రవీంద్ర తెలిపారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సైబర్ నేరాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

దేశంలో సైబర్ నేరాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం అనే బేధం లేకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఇప్పుడు సైబర్ నేరగాళ్ల బారినపడి విలవిలలాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. సామాన్యుడి నుంచి సంపన్నుల వరకు, చోటా ఫైనాన్స్ సంస్థల నుంచి బడా బ్యాంకుల వరకు సైబర్ నేరగాళ్లు దేనిని వదలడం లేదంటే వారి చేతివాటం ఊహించుకోవచ్చు. ఒకప్పుడు సైబర్ నేరాలకు రాజస్థాన్‌లోని రెండు నగరాలు కేరాఫ్‌గా వుండగా ఇప్పుడు ఢిల్లీ, బెంగాల్, యుపిలోని ఇంకొన్ని నగరాలతో పాటు ఆఖరుకు హైదరాబాద్ కూడా ఈ తరహా నేరాలకు నిలయంగా మారుతోంది. ఒక ప్రాంతానికి చెందిన నేరగాళ్లు మరో ప్రాంతాన్ని టార్గెట్ చేస్తుండడం ఒక ఎత్తయితే ఒక దేశంలో వుంటున్న నేరగాళ్లు మరో దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతుండడం పెరిగిపోతోంది. ఈ తరహా నేరాల నివారణకు అడ్డగోలు బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించడంతో పాటు సైబర్ నేరగాళ్లకు కనీసం ఆరు నెలల పాటు బెయిలు రాకుండా చూసి, ఈ తరహా కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారించి నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. చీకట్లో చిరుదీపంలా అన్నట్లుగా సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరోసైబర్ నేరాల నివారణలో మేలుచేసేఅవకాశాలు కనిపిస్తున్నాయి.అమాయకులు, అత్యాశాపరులు,అజాగ్రత్తపరులు వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం మోసగాళ్ల ఆగడాలు కొనసాగుతూనే వుంటాయనడానికి దేశంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు ఒక ఉదాహరణగా నిలుస్తాయి. నిన్నమొన్నటి వరకు సైబర్ నేరగాళ్లు అంటే నైజీరియన్లే గుర్తుకు వచ్చేవారు.ఇప్పుడు భారత్‌లోని సైబర్ నేరగాళ్లు వారిని మించిపోయారని పోలీసుగణాంకాలు చెబుతున్నాయి. హిందీలో ఓ నానుడి వుంది. జబ్‌తక్ బేవకూబ్ రహతా తబ్ తక్ సమజ్ దారి ఉస్‌కో లూట్‌తే రహేంగే... అమాయకులు, అత్యాశాపరులు మోసపోతున్న ఘటనలకు ఈ నానుడిసరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఈ క్రమంలో బాధితులు లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెనుకా ముందు ఆలోచించకుండా మోసగాళ్లు చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండామునుగుతున్నారు. దేశవ్యాప్తంగా అన్నిప్రాంతాలలో ఈ తరహా మోసాలు చాలాకాలంగా కొనసాగుతూనే వున్నాయి.ఈ తరహామోసాలపై సిఐడితోపాటు సైబర్ క్రైం, ఆయా ప్రాంతాల పోలీసులు ప్రత్యేకంగా వాల్‌పోస్టర్లు ఏర్పాటుచేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి



సంఖ్య తగ్గడంలేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహించుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసే వారు ఒకప్పుడు నైజీరియా దేశస్తులు కాగా ఆ తరువాత రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాం తారాతోపాటు ఢిల్లీ, యుపి, హరియాణా, బెంగాల్‌తోపాటు ఇటీవల హైదరాబాద్‌లో ఈ తరహా నేరగాళ్లు పెరిగిపోతున్నారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్,జాంతారకు చెందిన బడాకేడీలు తమ సెల్‌ఫోన్ నంబర్లు ఇతరగరాలలో వున్నట్లుగా మాయచేస్తూ ఆయా నగరాలలోని స్థానిక నేరగాళ్లతో మిలా ఖత్ అవుతూ మోసాలు చేస్తున్న తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేయసాగింది. ఈ మోసాలకు పాల్పడే నేరగాళ్లు ముందుగా బల్క్ ఎస్ఎంఎస్‌లను దేశవ్యాప్తంగా లక్ష మందికి ఒకేసారి పంపుతారు. మీకు విదేశీ లాటరీ వచ్చిందని, దీని విలువ కోటిరూపాయలని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకు ఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది.ఈ లాటరీ, బహుమతిని తీసుకోవడానికి కొంతఖర్చు అవుతుందని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్ఎంఎస్‌లను చాలామంది నమ్మరు.కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్లు చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా పలానా బ్యాంకుల్లో కొంతనగదు జమచేయండని మోసగాళ్లు చెబు తారు. అయితే మోసగాళ్లు చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం.బ్యాంకుల్లో నగదు జమ చేయడంవల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదుచేస్తే మోసగాళ్లు ఎలాగూ పట్టుబడతా రనే ఉద్దేశంతో చాలామంది వారు సూచించినట్లుగా రాజస్థాన్, ఢిల్లీ,ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుఖాతాలకు నగదు జమచేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్లు వెంటనే వాటి నుంచి నగదు డ్రా చేసేస్తుంటారు.ఒకసారి నగదు డ్రా చేసు కున్న తరువాత మోసగాళ్లు బాధితులకు మళ్లీమళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకు మించి నగదుపంపాలని కోరుతూ డబ్బులను తెప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించిన సొమ్ముతో నేరగాళ్లు జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్ల ను కూడా మారుస్తున్నారు. ఈ తరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదుచేస్తూ నేరగాళ్లను అరెస్టు చేస్తూ జైళ్లకు తరలిస్తున్నా వారివద్ద నయాపైసాకూడా లేకపోవడంతో బాధితులకు ఎలాంటి మేలు చేయలేకపోతున్నారు.సైబర్ నేరగాళ్ల కొత్తతరహా నేరాలలోబ్యాంకుల సర్వర్లను హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకోవడం. 2022 జనవరి నెలలో నగరంలోని బంజారాహిల్స్‌లో గల మహేష్ బ్యాంక్ సర్వర్‌ను హ్యాక్ చేసిన విదేశీ నేరగాళ్లుస్వదేశీ నేరగాళ్లతో చేతులు కలిపి ఏకంగా 12.90కోట్ల రూపాయలను లూటీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు మూడు బ్యాంకులను సైబర్ నేరగాళ్లు ఇదే తరహాలో దోచుకోవడం విశేషం. నెట్ బ్యాంకింగ్‌లో వున్న లొసుగు లను తమకు అనుకూలంగా మలచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ఈ తరహా నేరాలకు పాల్పడుతుండడం దేశవ్యాప్తంగా గల బ్యాంకుల సర్వర్ల భద్రతపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. బ్యాంకులకు సర్వర్లు సమకూర్చే సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రైవేటువి కావడం,ఇందులోని సిబ్బంది తరచు ఉద్యోగాలు మారుతుంటున్న నేపథ్యంలో ఎక్కడైనా ఏదైనా తేడావస్తే సంస్థ రహస్యాలు బయటకు వెళ్లి చివరకు సైబర్ నేరగాళ్ల పాలయ్యే ప్రమాదం వుందని, అంతిమంగా ఇది బ్యాంకుల్లో వుండే నిధులను కాజేసేవరకు వెళ్లవచ్చని పోలీసులు చెబుతున్నా ఈ విషయాన్ని బ్యాంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. బ్యాంకుల్లో సర్వర్‌లు సరిగ్గా పనిచేయకపోవడంపై సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలచుకునే వీలుందని పోలీసులు చాలా కాలంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. ఒకవేళ నిజంగానే సైబర్ నేరగాళ్లు జాతీయ, కార్పొరేట్ బ్యాంకుల సర్వర్లపై దాడిచేస్తే అప్పుడు జరిగే పరిణామాలు ఊహించడానికి కూడా భయంగా వుంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈఘటనలపై జాతీయ,కార్పొరేట్‌సహా అన్ని బ్యాంకులు పాఠాలు నేర్వాల్సి న అవసరం ఎంతైనావుంది. ఇదిలా వుండగా ఈ తరహా మోసాలలో ముఖ్య భూమిక వహిస్తున్న బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించాలన్న కేంద్రహోంశాఖ నిర్ణయం కాగితాలకే పరిమితమైంది. లాటరీలు, బహుమతులతోపాటు పెళ్లిసంబంధాలు ఇలా అనేకరకాల మెసేజ్‌లను పంపుతున్న వారిపై నిఘా ఉంచడంతోపాటు ఇటువంటి సందేశాలను పూర్తిగా నిషేధించాలని కేంద్రం 12ఏళ్ల క్రితమే నిర్ణయించింది. దీనిపై సెల్‌ఫోన్ కంపెనీలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. అయితే ఎందుకో తెలియదుకానీ చివరినిమిషంలో ఈనిర్ణయం అమలు కాలేదు. ఈవిషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్ల ఆట కట్టినట్టేనని చెప్పాలి. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు పడాలంటే ఇప్పుడు వున్న చట్టాలకు బదులు సిఆర్‌పిసిలో మరింత సవరణ చేయాలని, ఐపిసి సెక్షన్లలోనూ పదును పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇప్పుడున్నచట్టాలను మార్చడం ద్వారా ఈ తరహా పాల్పడే వారికి వెంటనే బెయిల్ రాకుండా నివారించవచ్చని, దీంతోపాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో సైబర్ నేరాలను విచారించి నేరగాళ్లకు కనీస పక్షంలో ఏడేళ్లకు పైగా జైలు శిక్షలు పడేలా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ●

# మనసులు కలిసాయా?

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

చేతులు కలిసాయి.. మనసులు కలిసాయా? విపక్షాల భేటీ అనంతరం వినిపిస్తున్న పెద్దప్రశ్నఇదే. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని అధికారం నుంచి తొలగించాలనే లక్ష్యంతో ఓ 16 విపక్షాలు ఒక వేదికపైకి వచ్చి గత శుక్రవారం (23,జూన్) మంతనాలు జరిపాయి. దానికి ముందు రెండు నెలలుగా కాలికి బలపం కట్టుకొని తిరిగి ఈవిపక్షాల నాయకులందరినీ కలిసి,కూర్చుని మాట్లాడుకుందాంరండని ఆహ్వానించిన వారు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్. ఆయన ప్రయత్నాలు ఫలించి చివరికి చాలా మంది వచ్చి పాట్నాసభలో చేతులు కలిపి సుదీర్ఘంగానే చర్చలు జరిపారు.నితీశ్ పిలిచిన వారిలో కొందరు రాలేదు. కొందరిని ఆయన పిలవలేదు. అలా ఆయన పిలిచినా రానివారిలో ముఖ్యమైన నేత బిఎస్‌పి అధినేత్రి మాయావతి కాగా, పిలిపించుకోని నేత కెసిఆర్. వారిద్దరిని అలా ఉంచితే, వచ్చిన వారిలో కూడా అయిష్టంగానే కూర్చున్న ముఖ్యుడు ఢిల్లీ సిఎం కేజ్రివాల్. కాంగ్రెస్ అధ్యక్షుడైన ఖర్గే వచ్చారు. ఆయనతో పాటు రాహుల్‌గాంధీ కూడా వచ్చారు. ఆతిథ్యం ఇచ్చింది నితీశ్ కనుక సాధారణంగా ఆయన ఆధిక్యం వద్దన్నా కనబడుతుంది.మిగిలిన పార్టీలకంటె ఎక్కువ మంది ఎంపీల బలం ఉన్నది కనుక తమమాటే పై చేయి కావాలని కాంగ్రెస్ కూడా భావిస్తుంది. అది సహజమే. మిగిలిన వారంతా వారికి వంతపాడుతారా మరి! ఆ విషయంపైనే అందరూ దృష్టి కేంద్రీకరించారు. కాంగ్రెస్ చేసే ప్రతిపాదనలకు ఆప్ అడ్డుతగులుతూనే ఉంది. మమతది కూడా భిన్నస్వరమే. మరో పక్క స్టాలిన్ కూడా జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని వాంఛిస్తున్నవారే. ఇంతకాలం తండ్రిచాటు బిడ్డగానే ఉండిపోయిన స్టాలిన్ కరుణానిధి మరణానంతరం సిఎం కావడంతో తమిళనాట చక్రంతిప్పే అవకాశం దొరికింది. ఆ అవకాశాన్ని జాతీయస్థాయిలో ఉపయోగించుకోవాలన్నది ఆయన తాపత్రయం. కరుణానిధి ఉన్నప్పుడు ఆయన పలుమార్లు సిఎం అయినా ప్రధాని కావాలని ఎప్పుడూ ప్రకటించలేదు. రాష్ట్ర రాజకీయాలకే వారు పరిమితమయ్యారు. జయలలిత కూడా ప్రధాని పదవిపై కన్నేసినా, ఆ ఆలోచనకు దూరంగానే ఉండిపోయారు. కానీ స్టాలిన్ ఆలోచన ఇప్పుడు భిన్నంగా కనిపిస్తుంది.బిజెపితో జరిపేపోరులో తాను ముందువరుసలోకి రావాలన్నది ఆయన ఆకాంక్ష. కానీ ఆయనకు కాంగ్రెస్ మిత్రపక్షం కావడంతో రాహుల్‌ను కాదని ముందుకు వెళ్లలేరు. ఆ ఆలోచనల్లో సతమతమవుతున్న స్టాలిన్ విపక్ష భేటీలో కీలకంగానే వ్యవహరించినా, తనమాటే ఫైనల్ అనిపించుకోలేకపోయారు.అయితే ఆయన సొంతఅజెండా



నితీశ్‌కుమార్

ఆయనకు ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతు కోరుతున్న ఆప్ అప్పటికే 11 పార్టీల మద్దతు కూడగట్టింది. ఇక కాంగ్రెస్ మద్దతు కూడా లభిస్తే విపక్ష భేటీలోతానుకూడా పైచేయి కావాలనుకొంది. కానీ ఆప్ వ్యవహార్శైలి గమనించిన ఖర్గే, తమ మద్దతు విషయం దాటవేస్తూ తర్వాత చూద్దామనడంతో కేజ్రివాల్ అలకతోనే సమావేశం ముగిసింది. ఆయన కూడా 'క్రియాశీలకం'గా సమావేశంలో వ్యవహరించలేదనే తెలుస్తోంది.ఎన్సీపి అధినేతగా శరద్‌పవార్ సమావేశానికి హాజరైనా, ముభావంగానే ఉన్నట్లు కనిపించింది. సమావేశంలో నాయకత్వం తనకు అప్పగిస్తారనే అనుకున్నారు. కానీ నితీశ్,రాహుల్ నుంచి అటువంటి మాటేమీ వినిపించకపోవడంతో 'వచ్చాం, వెళ్లాం' అన్నట్లుగానే పవార్ కనిపించారు. ఉద్ధవ్‌థాకరే,హేమంత్ సోరెన్, అఖిలేష్ యాదవ్, మెహబూబాముఫ్తీ వంటి అగ్రనేతలు మరి కొందరు సమావేశంలో ఉన్నా వారిది ప్రేక్షకపాత్రగానే కనిపించింది. సొంత రాష్ట్రాలలో అధికారం చాలని అనుకునేవారే వారందరు. ప్రాంతీయ పార్టీల అధినేతలుగా ఎంతో కొంత బలంఉన్నా, వారెవరూజాతీయ స్థాయిలో చక్రం తిప్పగలిగిన వారు కాదు. కొంతలో కొంత మమత, కేజ్రివాల్, శరద్‌పవార్‌కు ఆశక్తి ఉన్నా వారికి సొంత అజెండాలు బలంగాఉన్నాయి.ఏమాత్రం అవకాశం దొరికినా ప్రధాని అవ్వాలనే కాంక్ష శరద్ పవార్, మమతలో ఎక్కువే ఉంది. మమత గతంలో కూడా అటువంటి ప్రయత్నాలు చేశారు. పవార్ ఓ 20యేళ్లుగా ఆ పదవి కోసం కాచుకొని ఉన్నారు. ఇక రాహుల్‌కు సరేసరి.అన్ని విపక్షాలకంటె ఎక్కువ సీట్లున్న పార్టీగా ఆయనకు ఎటూ ప్రాధాన్యం లభిస్తుంది. లాలూయాదవ్‌కు వార్ధక్యం మీదపడినా, ఏదో కాలక్షేపానికి ఆ సమావేశానికి వచ్చినట్లుగా కనిపించింది. 'రాహుల్! ఇంకా పెళ్లి చేసుకోవయ్యా' అంటూ చేతనైన జోకులు వేస్తూ సమావేశంలో గడిపారు కాని, నిర్దిష్టమైన సూచనలేమీ ఆయన చేయలేకపోయారు. ఇదిలా ఉండగా, ఈ పదహారు పార్టీల బృందానికి 'దేశభక్తి ప్రజాస్వామిక కూటమి'గా నామకరణం చేస్తున్నట్లు, కూటమి కన్వీనర్ బాధ్యతలు నితీశ్‌కు అప్పగిస్తున్నట్లు నాలుగైదు రోజులుగా ప్రచారమవుతోంది. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ఇంకా ఉంది. అది ఉండగా ఇదిఎలా ఏర్పడుతుందో వారే చెప్పాలి. ఒకవేళ యుపిఎను రద్దు చేసి కొత్త కూటమికి అదే పేరు ఖరారుచేస్తే దానినాయకత్వం కాంగ్రెస్‌కుఇస్తారో, లేదో ఇంకా తెలియదు. ఇస్తే ఈ 16 పార్టీలు ఇలాగే ఉంటాయా?అన్నదీ సందేహమే. ఇవ్వకపోతే ఆ కూటమిలో కాంగ్రెస్ ఉంటుందా? అన్నదీ సందేహమే. ఈ సందేహాలకు సమాధానాలు జులై 13న బెంగళూరులో జరిగే తదుపరి భేటీలో తేలవలసి ఉంది.ఎన్నో అనుమానాలు, ఎన్నో అభిప్రాయాల భేదాల మధ్య తొలి భేటీ జరిగింది. వాటిలో కొన్నయినా తొలగితే, రెండో భేటీ తర్వాత కూటమి చురుకుగా ముందుకు వెళ్లగలుగుతుంది. గతంలో అనేక విఫలయత్నాలు చేసినవారే మళ్లీ పావులు కదుపుతున్నారు. అందుకే అందరిలోను అనేకానేక సందేహాలు. మరోవంక మరో ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. వాటి విషయంలో ఈ కూటమి వ్యూహమేమిటో చూడాలి. ●

# బోల్సోనారోపై అనర్హత వేటు

బ్రెజిల్

**గన్ని మోహన్**

అవినీతి ఆరోపణలు, రాజకీయంగా పట్టు కోల్పోవడం లేదా తిరుగుబాటుతో పదవీ ఉద్వాసనకు గురవుతుండటం ప్రపంచదేశాల్లో ఇటీవల తరచుగా జరుగుతున్న పరిణామాలు. శ్రీలంకనుంచి ఇటు పాకిస్థాన్‌వరకూ అలాగే అటు అభివృద్ధి చెందిన ఇంగ్లండ్‌లో అయినాసరే అధ్యక్షులు లేదా ప్రధానులు ఉద్వాసనకు గురవుతూ రాజీనామాలుచేయడం సహజపరిణామాలుగా జరుగుతున్నాయి. అదే కోవలో ఇపుడు బ్రెజిల్ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారో ఉద్వాసనకు గురయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయనపై అనేక అభియోగాలు వెల్లువెత్తాయి. దీనితో విచారణజరిపిన కోర్టు ఎనిమిదేళ్లపాటు ఆయన ఎన్నికల్లో పోటీకి అనర్హుడని తీర్పునిచ్చింది. దేశంలోని ఓటింగ్ విధానాన్ని ఉల్లంఘించి ఆయన వ్యవహరించారన్నది ప్రధాన అభియోగం. బోల్సోనారో ప్రకటనలు అధ్యక్షభవనం చట్టాలను యథేచ్ఛ ఉల్లంఘించిందనడానికి నిదర్శనమని,ఎన్నికల్లో ఓటమి పాలైనంతమాత్రాన మద్దతుదారులను హింసకు ప్రేరేపించడం రాజ్యాంగవిరుద్ధమని తీర్పులో ప్రస్తావించారు.గత ఎన్నికల్లో లెఫ్టిస్ట్ నేత అయిన ల్యూఇజ్ ఇనాసియో లులాడా సిల్వా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దీనితో అప్పటి నుంచి బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, ఇవిఎంలు పారదర్శకత లేవని, బ్రెజిల్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేందుకు యంత్రాంగం సైతం తోడ్పాటునివ్వలేదంటూ ఆయన మద్దతుదారులు రోడ్డెక్కారు. ఈ ఆరోపణలను న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు. అనేక సంవత్సరాలపాటు విచారణజరిగిన ఈ కేసులో ఏడుగురు న్యాయమూర్తుల్లో ఐదుగురు బోల్సోనారోకు వ్యతిరేకంగానే తీర్పునిచ్చారు. ఇద్దరు మాత్రం బ్రెజిల్ మాజీకి అనుకూలంగా ఉదహరణలిచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మెజార్టీ న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఓటమికి మూడు నెలల ముందు జులైలో విదేశీ దౌత్యవేత్తలతో బోల్సోనారో సమావేశం నిర్వహించడాన్ని కూడా న్యాయమూర్తులు తప్పుపట్టారు. అయితే 1996 నుంచి వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల్లో పారదర్శకతను పాటిండంలో రాజీ పడినట్లు వచ్చిన ఆరోపణలపై సరైన ఆధారాలు చూపించలేకపోయారని బ్రెజిల్ న్యాయస్థానం టిఎస్ఇ ప్రకటించింది. మాజీ అధ్యక్షుడిపై నమోదయిన అభియోగాలకు సరైన వివరణలు ఇవ్వలేకపోయారని చెపుతూ బోల్సోనారో 2026లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడని ప్రకటించారు.బ్రెజిల్ రాజకీయాలకు మరో కొత్తనేత అవసరం అవుతుందని కూడా వారు



జైర్ బోల్సోనారో


సూచించారు. బోల్సోనారో తన ప్రసంగాల్లో హింసాత్మక ధోరణి, ఉద్రేక ప్రసంగాలుచేయడం, అబద్ధాలను వాస్తవాలుగా ప్రచారం చేసారని ప్రధాన న్యాయమూర్తి బెనెడిటో గోన్సాల్వెజ్ పేర్కొన్నారు. ఈ శైలిబ్రెజిల్ ఎన్నికల వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. గత ఏడాది నిర్వహించిన ఎన్నికల సభల్లో విజయం కోసం జైరే ఎన్నికల ప్రమాణాలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రజల్లో ఎన్నికల పట్ల ఒక అపనమ్మకాన్ని ఏర్పరిచేందుకు కృషిచేసారని, ఈ ధోరణి ప్రజాస్వామ్య వాతావరణానికి ముప్పువంటిదని జడ్జి ప్రస్తావించారు. బ్రెజిల్ ఎన్నికలు స్వేచ్ఛగా జరగవన్న సందేహాలను ప్రజల్లో రేకెత్తించారని, అందువల్ల రాజ్యాంగంప్రకారం అధ్యక్షుడు శిక్షార్హుడేనని మరొక న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ తీర్పుతో వేలాదిగా బోల్సోనారో మద్దతుదారులు బ్రెజిల్ రాజధాని బ్రాసిలి యాలో దాడులకు దిగారు. ఆఫీసులు ధ్వంసం చేసారు. లులా అధ్యక్ష పదవి నుంచి దించేందుకు మిలిటరీ జోక్యం చేసుకోవాలంటూ పెద్దపెట్టున హింసాత్మక వాతావరణం సృష్టించారన్న వాదనలతో కూడా న్యాయమూర్తులు ఏకీభవించారు. బోల్సోనారో మద్దతుదారులు చేసిన దాడులు డొనాల్డ్‌ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడి చేసినట్లుగా ఉందని, ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక పోవడం వల్లనే ఈ దాడులకు పూనుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. 50శాతం ఓట్లు బోల్సోనారోకు వచ్చినా అవేమీ ఫలితాలివ్వలేదు. చివరకు లులా దా సిల్వా ఎన్నికకు బాటలు వేసాయి. అంతేకాకుండా కొవిడ్ పర్యవేక్షణ లోపంవల్ల దేశంలో సుమారు ఏడు లక్షలమంది చనిపోయారని, ఫేస్‌మాస్క్‌లు, భౌతిక దూరం, వ్యాక్సిన్ల సరఫరా వంటి వాటిలో అనేక అవకతవకలకు బాధ్యులుగా పరిగణించాల్సిందేనని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అలాగే అమెజాన్ రైన్ ఫారెస్ట్‌ను విధ్వంసం చేయడంపైనా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు అంతర్జాతీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొన్నారు. తన పదవీకాలం ఓటమితో ముగియడంతో మూడునెలలపాటు అమెరికాలో గడిపిన బోల్సోనారోకు రానురాను ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నట్లు కనిపించింది. తన లిబరల్‌పార్టీ గౌరవా ధ్యక్షుడుగా కొనసాగేందుకు సైతం ఆయన తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అనేక కోర్టు కేసులు కూడా ఆయనపై నమోదయ్యాయి. బ్రాసిలియా దాడులను ప్రేరేపించారన్న ఒక్క ఆరోపణతోనే మాజీ అధ్యక్షుడిని జైలుకు పంపించవచ్చని కొందరు న్యాయకోవిదులు సైతం వ్యక్తం చేసారు. అలాగే బోగస్ కొవిడ్19 వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌తోపాటు సౌదీ అరేబియా నుంచి వజ్రాభరణాలను దొంగిలించుకుని తీసుకువచ్చారన్న అభియోగాలు కూడా ఆయనపై నమోదు కావడంతో ఇపుడు 2030 వరకూ ఆయన బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా మారిపోయారు. బ్రెజిల్ చరిత్రలోనే ఇలా ఎన్నికల్లో విధ్వంసానికి ప్రేరేపించారన్న అభియోగాలపై కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నేతగా జైర్‌బోల్సోనారో నిలిచిపోయారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# తెలంగాణపై కన్నడ ఎన్నికల ప్రభావం ఎంత?



మన్నారం నాగరాజు

కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. బిజెపి స్పీడ్ తగ్గితే కాంగ్రెస్ దూకుడు పెరిగింది.రాష్ట్ర స్థాయిలో బిఆర్‌ఎస్ దానిఅధినేత, అనుంగ నేతలస్వరం కూడా మారింది. ఇలా గత కొన్నిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ధరణి అంశం కూడా కేంద్రబిందువైంది. మొన్నటివరకు బిజెపి ధోరణి, బిజెపి లీడర్లపై విరుచుకుపడే బిఆర్‌ఎస్ నేతలు కూడా ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టిపెడుతున్నారు.దీనికిగల కారణం ఏమంటే కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బిజెపి కంటే కాంగ్రెస్‌తోనే ఎక్కువ ప్రమాదమని బిఆర్‌ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్‌పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది. కర్ణాటక ఎన్నికల ఫలితం మూలంగా తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త జోష్ వచ్చినట్టు తెలుస్తుంది.కెపిసిసి చీఫ్ డికె శివకుమార్-సిఎం సిద్దరామయ్యల స్ఫూర్తితో టీ సీనియర్ లీడర్లు అంతా కలిసి పనిచేస్తున్నట్లు కనిపించడం హర్షణీయం. తెలంగాణ సిఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్‌రెడ్డి,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అలా లీడర్లు అంతా కలిసిపాల్గొంటున్నారు. మరో వైపు ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికేపొంగులేటి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. ఇంక లాంఛనంగా చేరడం ఒకటే తరువాయి. మరోవైపు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బిఆర్‌ఎస్‌ను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్‌పార్టీ వల్లే అవుతుందనే సంకేతం ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లయింది.కర్ణాటకలో మాదిరి సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో తయారు చేస్తున్నారు. ధరణి తీసివేస్తాం. రెండు లక్షల వరకు రుణమాఫీ అంటూ రైతుల్ని ఆకర్షించే పనిలో పడ్డారు.అలాగేమహిళలకు తెలంగాణ అంతటా ఉచితబస్సు ప్రయాణం అంటూ మహిళలను కూడా ఆకర్షిస్తున్నారు. కెసిఆర్‌ను ఎదుర్కోవాలంటే సంక్షేమం ఒక్కటే చాలదు. సమ్మిళిత కృషి తప్పక కావాలి. రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడికి లేని తెలివితేటలు కెసిఆర్‌కు ఉన్నాయి. అదే మాదిరి ఆయన కుమారుడు, మంత్రి కెటిఆర్ కూడా చేస్తున్నారు.సిఎం కెసిఆర్ మాట్లాడినా, కెటిఆర్ మాట్లాడినా ఒకట్రెండు నెలల కిందట వరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బిజెపినే టార్గెట్‌గా ఉండేది. కానీ కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కీలక మార్పు కనిపిస్తోంది. రెండు వారాల కిందట జోగులాంబ గద్వాల కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ విమర్శలు సాగా యి. బిజెపిని విమర్శించేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలేదు. మూడేళ్లు తాను కష్టపడి ఇంత మంచి 'ధరణి'ని తయారు చేస్తే కాంగ్రెస్ పార్టీ వారు దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని తాను ఎక్కడ అడిగినా ధరణి ఉండాలనే ప్రజలు చెబుతున్నట్లు వ్యాఖ్యానించారు. ధరణి తీసేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి మీరే బుద్ధి చెప్పాలని ప్రజలను సిఎం కెసిఆర్ అభ్యర్థిస్తున్నారు. తర్వాత జరిగిన సభల్లోనూ కెసిఆర్ కాంగ్రెస్‌నే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇంతకుముందు ఇంకా చెప్పాలంటే మూడు, నాలుగేళ్లుగా కాంగ్రెస్‌పార్టీపై విమర్శల విషయంలో కెసిఆర్ సహా బిఆర్‌ఎస్ కీలక నేతలెవరూ సరిగ్గాపట్టించుకున్నది లేదు.ఆ పార్టీ తమకు ప్రత్యర్థి కాదన్నట్లుగా ధోరణి ఉండేది.ఇప్పుడు ఎన్నికలకు నాలుగైదు నెలల ముందు కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్ నేతలకుకాంగ్రెస్ లక్ష్యంగా మారింది. కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణలో క్షేత్రస్థాయిలో బలం ఉందనేది కాదనలేని సత్యం.కానీ హుజురాబాద్, దుబ్బాక, ఉప ఎన్నికలు,జిహెచ్‌ఎంసి ఎన్నికలతర్వాత బిజెపి బలం పుంజుకుందనే వాదన వినిపించింది.నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్ పోటీ



ఇచ్చినా,మళ్లీ మునుగోడుకు వచ్చేసరికి బిజెపి నుంచే బిఆర్‌ఎస్‌కు పోటీ ఎదురైంది. అందుకే బిజెపినే బిఆర్‌ఎస్ లక్ష్యంగా చేసుకునేది. కానీ కర్ణాటక ఎన్నికల తర్వాత మిగిలిన రాష్ట్రాలపరిస్థితి ఎలా ఉన్నా తెలంగాణలో రాజకీయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్‌పార్టీలో సరికొత్త ఉత్తేజం వచ్చిందని పలువురు విశ్లేషకులు సైతం చెబుతున్నారు. కర్ణాటక ఎన్నికలు ఒక మలుపుగా చెప్పవచ్చని, దీన్ని కాంగ్రెస్ పార్టీ ముమ్ముందు ఎంతవరకు వినియోగించుకోగలదనే చూడాల్సి ఉంది. కర్ణాటక ఫలితాలు కేవలం తెలంగాణలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పునరాలోచనలో పడేలా చేశాయి. వచ్చే ఐదురాష్ట్రాల ఎన్నికల్లో ఇదే తరహాలో ఉంటేఎలా? అనే అనుమానం కలిగేలా చేశాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత సంపూర్ణ మెజార్టీ రాకపోతే బిజెపికి ప్రాంతీయ పార్టీలు కీలకం. అందుకే ఇప్పుడు ప్రాంతీయ పార్టీలతో స్నేహం కోసం చూస్తోందన్న ప్రచారం ఉంది. తెలంగాణ వంటి చోట్ల శక్తియుక్తులు పెడితే ఉపయోగం లేదనే అభిప్రాయం కూడా బిజెపికి ఉండొచ్చు. దీనివల్ల కొంత దూకుడు తగ్గించింది. ఇదంతా ఒక భావన మాత్రమే. వాస్తవమేమిటనేది తెలియాలి. తెలంగాణ కాంగ్రెస్‌లో అనైక్యత, కెసిఆర్‌తో సమర్థంగా ఢీకొట్టే నాయకత్వం వంటి సమస్య ఉన్నప్పటికీ సంప్రదాయకరంగా కాంగ్రెస్ అనేది తెలంగాణలో ప్రధానపార్టీగా ఉంది. అందుకే కెసిఆర్ తన వ్యూహం కాంగ్రెస్‌వైపు మళ్లించారని స్పష్టంగా అనుకోవచ్చు. సాధారణంగా కర్ణాటకలో బిజెపి అపజయం అనేది సిద్ధాంతపరమైనదిగా చెప్పొచ్చు. పౌరహక్కులు, మేధావులు, సాహిత్యసంఘాలు బిజెపిని ఓడించాయనే వాదన ఉంది. తెలంగాణలోనూ పౌర సమాజం సంస్థలు ఉండేవి. అవి యాక్టివ్‌గా పనిచేస్తే కర్ణాటక వంటి పరిస్థితి తెలంగాణలో రావొచ్చు అని బిఆర్‌ఎస్ భావిస్తుందని చెప్పవచ్చు. కర్ణాటకలో వచ్చిన మార్పు ప్రభావం తెలంగాణలో ఉంటుందని బిఆర్‌ఎస్ అంచనా వేస్తుండవచ్చు. దీనికి కారణం చాలా వర్గాల్లో చాపకింద నీరులా అసంతృప్తి ఉంది. అది కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలంగాణ కాంగ్రెస్‌కు లాభిస్తుందని పలువురు చెప్పడం చూస్తున్నాం. ఇక ధరణి కేంద్రంగా రాజకీయాలు జరగడం కొత్త అంశం. ధరణి పోర్టల్‌ను 2020 అక్టోబరు 29న కెసిఆర్ ప్రారంభించారు. భూముల సమస్యలు తీర్చే ప్రధాన ఉద్దేశ్యంతో పోర్టల్‌ను తీసుకువచ్చినప్పటికీ సాంకేతికంగా సమస్యలు ఇంకా వేధిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపిమధ్య ధరణి కేంద్రంగానే విమర్శలు సాగుతున్నాయి. అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దుచేస్తామని కాంగ్రెస్ చెబుతుండగా అలాంటి వారిని బంగాళాఖాతంలో పడేయాలని కెసిఆర్ ప్రతివిమర్శలు చేస్తున్నారు. బిజెపి మాత్రం అధికారంలోకి వస్తే ధరణిలో మార్పులు వస్తాయని చెబుతోంది. తెలంగాణలో కానీ, కేంద్రంలో కానీ గత తొమ్మిదేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో లేదు. ఆ పార్టీని పాలనాపరమైన విధానాలపై లేదా నిధులు ఇవ్వడం లేదని విమర్శించడానికి బలమైన కారణాలు కెసిఆర్ వద్ద లేవనే చెప్పాలి. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశంతో టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చారు కెసిఆర్. మహా రాష్ట్రలో పార్టీ విస్తరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతవారంలో నాగ్‌పూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అయితే జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ప్రయత్నాలు కొద్దిరోజులుగా కాస్త నెమ్మదించాయని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రస్తుతం కెసిఆర్‌కు తొమ్మిదేళ్ల పాలనాపరమైన వ్యతిరేకత ఉంటుంది. దాన్ని అధిగమించడంతో కాంగ్రెస్‌తో ఎన్నికల్లో పోరాడాలి.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయే తప్ప తగ్గే అవకాశాలు తక్కువ. ప్రస్తుతం జాతీయ రాజకీయాలు అనేవి కెసిఆర్ లక్ష్యం కాకపోవచ్చు. కెసిఆర్ ఫోకస్ తెలంగాణలోనే ఉంటుంది. మరోవైపు కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోని నాయకులు ఏకతాటిపైకి వచ్చి మాట్లాడడం గమనిస్తున్నాం. కొందరు నాయకులు బిజెపిలోకి కాకుండా కాంగ్రెస్‌వైపు చూస్తు న్నారు. అన్నింటికంటే ఫైనాన్షియల్‌గా ఇబ్బంది ఉండకపోవచ్చు. ఒకనొకదశలో 2023లో బిఆర్‌ఎస్ వర్సెస్ బిజెపిగా ఎన్నికలు జరుగుతాయన్న వాదన బలంగా వినిపించింది. కానీ ఇప్పుడు కర్ణాటక ఎన్నికలతో సీను మారిందనే విశ్లేషకులు చెబుతున్నారు. మరి తెలంగాణ ప్రజల మనోగతం ఏమిటో మరికొద్ది నెలల్లో తేలాల్సి ఉంది. ●

# విద్యుత్ పొదుపు, ప్రమాణాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**మచిలీపట్నం, జూలై 1, ప్రభాత వార్త :**
విద్యుత్ భద్రత ప్రమాణాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకునేలా, విద్యుత్ పొదుపు పట్ల వినియోగదారులకు అవగాహన కల్పించాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డా. అపరాజితాసింగ్ విద్యుత్ అధికారులకు సూచించారు. గత నెల 26వ తేదీ నుండి ఈ నెల 2వ తేదీ వరకు



నిర్వహిస్తున్న జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని ఏ.పి.సి.పి.డి.సి.ఎల్ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ అధికారులు, సిబ్బందితో జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలు నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు లైఫ్ రిస్క్ చేసి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించవలసి ఉంటుందని, 24 అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియచేశారు. సిబ్బంది కరెంటు స్తంభాలపై, విద్యుత్ క్షేత్రాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాల్యంలోనే పాఠశాల విద్యార్థులకు విద్యుత్ భద్రత ప్రమాణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, అగ్నిమాపక వ్యవస్థలు సరిగ్గా పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గత నెల 18వ తేదీన విద్యుత్ ప్రమాదానికి గురై విద్యుత్ సిబ్బంది జి.పవన్‌కుమార్ మరణించగా.. ఆయనను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్‌డిఓ కిషోర్, విద్యుత్ శాఖ డి.ఇ.ఇలు, ఏ.ఇలు, జె.ఎల్.ఎమ్ వరకు వివిధ స్థాయిల విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న పశువుల ఆసుపత్రి..

**ఎ కొండూరు, జులై 1, ప్రభాతవార్త:**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మెట్ట ప్రాంత నియోజకవర్గంలోని ఎ కొండూరు గిరిజన మండలం చీమలపాడు గ్రామంలో పశువుల ఆసుపత్రి పూర్తిగా దెబ్బతిని కూలడానికి సిద్దంగా ఉంది. సుమారు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పశు వైద్యశాల భవనం శ్లాబు పూర్తిగా దెబ్బతినడం వల్ల వర్షానికి పూర్తిగా కారుతోంది. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ శ్లాబు పూర్తిగా దెబ్బతిని పెచ్చులూడుతుండడంతో ఆ పెచ్చులు పశు వైద్యుడిపై పడే ప్రమాదంతో పాటు భవనం పూర్తిగా కూలే స్థితిలో ఉంది. ఈ ఆసుపత్రి



భవనం శ్లాబు వర్షానికి కారుతుండడం వల్ల కింద ఫ్లోరింగ్ తలుపులు, దర్వాజాలు పూర్తిగా దెబ్బతినడంతో చెక్క బీరువాలోని రికార్డులు తడిసి పోతుండటంతో డాక్టర్ ఆందోళన చెందుతున్నాడు. ఇకనైనా ఈ కూలే స్థితిలో ఉన్న పశువైద్యశాలను పూర్తిగా కూలగొట్టి దాని స్థానంలో కొత్త పశువైద్యశాలను నిర్మించి డాక్టర్‌కు, రికార్డులకు రక్షణ కల్పించాలని ఈ ప్రాంత రైతులు పశుపోషకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సంగీత సృష్టికర్తల కోసం ప్రొఫెషనల్ సౌండ్ ఇంజనీర్లు

**విజయవాడ, జులై 1, ప్రభాతవార్త :**ప్రొఫెషనల్ సౌండ్ ఇంజనీర్లు సంగీత సృష్టికర్తల కోసం ఎండిఆర్-ఎంవి1 రిఫరెన్స్ మానిటర్ హెడ్‌ఫోన్‌లను ప్రకటించింది. హోమ్ స్టూడియోల కోసం కొత్త మైక్రోఫోన్‌ను సైతం సోనీ ప్రకటించింది. సి-80, స్వర, వాయిస్ రికార్డింగ్, ఇన్‌స్ట్రుమెంటల్ రికార్డింగ్, వ్లాగింగ్, వెబ్ కాస్టింగ్, పోడ్‌కాస్టింగ్ కోసం యూని డైరెక్షనల్ కండెన్సర్ మైక్రోఫోన్ అనువైనది. ఈ కొత్త ఉత్పత్తి సోనీ సి-800జి, సి-100 మైక్రోఫోన్‌ల సాంకేతికతను వారసత్వంగా పొందుతుందని పేర్కొన్నారు.

# 15,16 తేదీల్లో ప్రైమ్‌డే 'డిస్కవర్ జాయ్'

**విజయవాడ, జూలై 1,ప్రభాతవార్త:** ప్రైమ్‌డే 2023తో అమెజాన్ ఇండియా తన వార్షిక రెండురోజుల సంబరం 'డిస్కవర్ జాయ్'తో మరలా వచ్చింది.జూలై15 మధ్యాహ్నం 12గంటల నుంచి ఆరంభించి జూలై16 వరకు కొనసాగనుంది.గతంలో కంటే మెరుగ్గా, ప్రైమ్‌డే 7వ ఎడిషన్ గొప్పడీల్స్,ఆదాలు,బ్లాక్‌బస్టర్ వినోదం,నూతన ఆవిష్కరణలు మరెన్నింటినో ప్రైమ్ సభ్యులు హాయిగా కూర్చొని ప్రశాంతంగా బ్లాక్‌బస్టర్ వినోదాన్ని అందుకోవచ్చని, రెండురోజులు తమతృప్తి మేరకు షాపింగ్ చేయవచ్చని అమెజాన్‌ఇండియా ప్రైమ్, డెలివరీ ఎక్స్‌పీరియన్స్ డైరెక్టర్ తెలిపారు.

# తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తా

**తుళ్లూరు, జూలై1, ప్రభాతవార్త:**
తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తానని గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. శనివారం తుళ్లూరు మండల పరిధిలోని వెంకటపాలెంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ అదిష్టానం తాడికొండ నుంచి పోటీ చేయమంటే సీటు గెలిచి గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. వేరే నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి తనకు ఆసక్తి లేదని తేల్చి చెప్పారు. అదే విధంగా శ్రీవారి ఆలయంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం జరగనుందని.. అసక్తి గల దాతలు ఆలయ నిర్వాహకులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు భోగినేని అప్పారావు, మాదల మహేంద్ర, గాదె నాగేశ్వరరావు, నాయుడు నాగేశ్వరరావు, మేకల రవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టం తెలిసిన వైద్యుడు యేకుల కిరణ్‌కుమార్

**గుంటూరు విద్య, జూలై 1, ప్రభాతవార్త :** డాక్టర్స్ డే సందర్భంగా నూతనంగా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన యేకుల కిరణ్‌కుమార్ ను డాక్టర్స్ డే సందర్భంగా వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.శస్త్ర చికిత్సలో చేయి తిరిగి,ప్రముఖ వైద్యులుగా పేరొందిన డాక్టర్ కిరణ్‌కుమార్ జిజిహెచ్‌కు సూపరింటెండెంట్‌గా నియమితులు కావడం ఎంతైనా అభినందనీయమని దళిత బహుజన సంఘ నాయకులు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్,భీమ్‌సేన సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం,భీమ్ భారత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జల్దిమోహన్ తదితరులు పేర్కొన్నారు.



# 9న పద్మశాలీయ విద్యార్థులకు పుస్తకాలు,ఉపకార వేతనాలు పంపిణీ

**గుంటూరు కల్చరల్, జూలై 1, ప్రభాతవార్త :** పద్మశాలీయ సామాజిక విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 9వ తేది ఆదివారం ఉదయం 9గంటలకు స్థానిక గుజ్జనగుండ్ల ప్రగడ కోటయ్య భవనం ప్రాంగణంలో 21వ సంవత్సరం ఉచితంగా నోటు పుస్తకాలు,స్కూలు బ్యాగులు,ఉపకారవేతనాలు,మెరిట్ అవార్డుల పంపిణీ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుర్రం చినవీరయ్య,పడవల రాఘురామ్ లు పేర్కొన్నారు.హైస్కూల్,ఇంటర్మీడియట్,డిగ్రీ,పాలిటెక్నిక్‌లలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరికి మెరిట్ పారితోషికం అలాగే ఎంసెట్లో మెడికల్,ఇంజనీరింగ్ సీట్లు సాధించిన నలుగురు కి ప్రైజ్‌మనీ ఇవ్వబడుతుందన్నారు.ఈనెల 4వ తేది లోగా అభ్యర్థులు తమ ధరఖాస్తులు ప్రగడ కోటయ్య భవనం, సంక్షేమ సంఘం కార్యాలయానికి పంపాలని కోరారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 93981 04944, 9700027583లలో సంప్రదించాలని అధ్యక్షులు చిన వీరయ్య,కార్యదర్శి రఘురామ్‌లు తెలిపారు.

# విజయవాడ వార్త



# వైద్యుల సేవలు ప్రశంసనీయం

**గుంటూరు, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:**
మనకు ప్రాణం పోసేది అమ్మ అయితే ఆ ప్రాణానికి ఏదైనా ఆపద వస్తే చికిత్స చేసి పునర్జన్మనిచ్చే వైద్యులే కన్పించే దైవం అని మంత్రి విడదల రజనీ అన్నారు. శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో శుశృత హాలులో జిజిహెచ్ ప్రభుత్వం వైద్యుల సంఘం, జూనియర్ వైద్యుల సంఘంఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వైద్యుల దినోత్సవంలో మంత్రి రజనీ, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి యేసురత్నం, మేయర్ కావటి మనోహర్ నాయుడుతోకలిసి పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మంత్రి పండ్లు పంపిణీ చేశారు.. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సందర్శించారు. సభలో భారతరత్న డాక్టర్ బిసి రాయ్, దివంగత వైఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. మంత్రి రజనీ మాట్లాడుతూ, ఎంతో నిబద్ధతతో వైద్యులు పనిచేస్తారని, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి డాక్టర్లు ప్రజలకు వైద్యసేవలు అందించారని అన్నారు. వైద్యరంగంలో సరికొత్త విప్లవంత తీసుకొచ్చిన నేత అనగానే ఉమ్మడి రాష్ట్రంలో ప్రధానంగా గుర్తొచ్చే పేరు దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత దేశంలోనే సిఎం జగన్‌కు దక్కుతుందని అన్నారు. అనంతరం వైద్యరంగంలో దశాబ్దాలుగా జిజిహెచ్ వైద్యులు, వైద్యసిబ్బంది



శనివారం గుంటూరు జిజిహెచ్‌లో జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవంలో మంత్రి రజనీ

సేవలు అందిస్తున్న పలువురు సీనియర్ వైద్యులకు, జిజిహెచ్ అభివృద్ధిలోసహాయ సహకారాలు అందిస్తున్న వైద్యులను సన్మానించారు.. జీజీహెచ్ అభివృద్ధిలో కీలకంగా ఉన్న పొదిల ప్రసాద , బి.లక్ష్మీ, నాట్కో ఫౌండేషన్ వైస్‌చైర్మన్‌సదా శివరావుతోపాటు సీనియర్ వైద్యులుమద్దినేని గోపాలకృష్ణయ్య, మురళీ బాబూరావు, మాదవపెద్ది రాధాకృష్ణమూర్తి, కెఎస్ఎన్ చారీ, ఫణిభూషణ్, బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, సుధాకర్, రాజేంద్రప్రసాద్, ఫయాజ్ అహ్మద్, తారకనాథ్,సుబ్రహ్మణ్యం, విజయభాస్కర్ లను ఘనంగా సన్మానించారు. జీజీహెచ్‌లో డి ఎడిక్షన్ సెంటర్‌లో నియమించిన వైద్య సిబ్బందికి మంత్రి రజనీ ఉత్తర్వులు అందజేశారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాజ్యోతి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఛాతీ, కమ్యూనికల్ వ్యాధులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, పాల్గొన్నారు.

# కోలాహలంగా జగనన్న సురక్ష కార్యక్రమం

**ఎ కొండూరు, జులై 1, ప్రభాత'వార్త' :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరు గ్రామంలోని సచివాలయంలో శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు కోలాహలంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎ కొండూరు




గ్రామ సచివాలయం వద్ద ఎంపిడివో కెఎస్ రవికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్) సర్పంచ్ వెంపాటి రజని జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, వైస్ ఎంపిపి ఎ కొండూరు ఎంపిటిసి మెంబర్ సిద్దం పద్మ, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్ ఎంఇవో ఎం.రాజశేఖర్, ఇన్‌చార్జ్ విఆర్వో వెంకటేశ్వరమ్మ, గ్రామ పంచాయతీ సెక్రటరీ కెటి రాజు, సచివాలయ కార్యదర్శి ఎస్ మాణిక్యాలరావు పాల్గొని ప్రజలకు రైతులకు విద్యార్థులకు కావాల్సిన క్యాస్ట్, ఇన్‌కమ్, డేట్ ఆఫ్ బర్త్, రైస్ (బియ్యం) కార్డులో పేర్లు యాడ్ చేయడం, రైతులకు ముటేషన్ లాంటి వివిధ రకాల 327 పైగా సర్టిఫికెట్లను అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కంభంపాడు మాజీ సర్పంచ్ దాసరి సతీష్, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 347 సర్టిఫికెట్లు అందచేత

**ఎ కొండూరు, జులై 1, ప్రభాతవార్త:**
ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని




కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్‌డి రాధిక ఎంపిటిసి మెంబర్ వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి, సర్పంచ్ ఎం.సీతయ్య, జడ్పీటిసి మెంబర్ బి.గనియా నాయక్ పంచాయతీ సెక్రటరీ జె.శోభన్‌బాబు, గ్రామ సచివాలయ కార్యదర్శి మరీదు నాగబాబు, విఆర్వో వి.లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని ప్రజలకు రైతులకు వివిధ రకాల 347 సర్టిఫికెట్లు, 1బి, అడంగల్స్ అందచేశారు.

# ఘనంగా అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ వేడుక

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూలై 1, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ నిమ్మల శేషయ్య కార్యాలయంలో తమ తోటి సిబ్బందితో కలసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ...వైద్య వృత్తి మరియు వైద్యుల పరిస్థితి ఈ వైసీపీ ప్రభుత్వంలో దారుణం అయిపోయిం



దని,వైద్యులపై దాడులు,బెదిరింపులు ఎక్కువై పోయాయి అని అన్నారు. ఆకారణంగా ఒక మంచి డాక్టర్ అయిన డాక్టర్ సుధాకర్ ని మానసికంగా హింసించి ఆయన మరణానికి ఈ వైసీపీ కారణమయ్యారని అలాగే నరసరావుపేటలో ఒక వైద్యవృత్తికి చెందిన కుటుంబాన్ని బెదిరించడం దాడులుచేయడం ఇటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయని ఈ ప్రభుత్వంలో వైద్యులకు విలువలేకుండా పోయిందన్నారు.అలాగే తమ ప్రాణాలు ఫణంగా పెట్టి వైద్య చేస్తున్న వైద్యులకు చెందిన ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా సరిగా సకాలంలో రావడం లేదని ఆయన అన్నారు.కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించిన డాక్టర్లకు కనీసం గుర్తింపు కూడా కరువైందన్నారు.వైద్య రంగం గత తెదేపా ప్రభుత్వంలో పరుగులు పెట్టిందని వైద్యులకు కూడా తగిన గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.

# వైకాపా నేతల దోపిడీ

## : మొహమ్మద్ నసీర్ ఆరోపణ

**గుంటూరు, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:**
గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ముస్తఫా నివాసం ఉండే డివిజన్‌లో ముద్దిరాల కాలనీలో గతవారం పైపులైన్ల నిర్మాణం పేరిట రోడ్డుమధ్యలో గుంతలు తీసి మంచినీటి సరఫరాను నిలిపివేశారని స్థానిక మహిళలు గోడు వెళ్లబుచ్చారు. అంతేకాకుండా తీసిన మట్టిని ఇళ్ల ముందు వేసి ఉన్న నీటి కుళాయిలను పునరుద్ధరించాలన్నా, పనులు సాగాలన్నా ప్రతిఇంటికీ రూ. 4వేలు ఇవ్వాలని వైకాపా నేతలు వేధిస్తున్నారంటూ మహిళలు వాపోయారు.విషయం తెలుసుకున్న తూర్పు తెదేపా ఇన్‌చార్జి నసీర్ ఆప్రాంతాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ, స్థానికంగా నివసించే పేద, మధ్యతరగతి ప్రజలను వైకాపా నేతలు వేధిస్తున్నారంటూ తెలిపారు. ఈసందర్భంగా నజీర్ మాట్లాడుతూ, ఈప్రాంతంలో కనీసం మంచినీరు కూడ తెచ్చుకోలేని పరిస్థితి ఉందని చెప్పారు. పనులు చేయమంటే ప్రతి ఇంటికీ రూ. 4వేలు ఇవ్వాలంటూ స్థానిక వైకాపా నేత ఎమ్మెల్యే అనుచరుడు అమర్నాధ్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, పనులు సంబంధించిన కాంట్రాక్టర్‌తో లాలూచి వ్యవహారాలు నడపుతున్నారని ఆరోపించారు..మునిసిపల్ ఎఇ వెంకటేశ్వరరావును నసీర్ ఫోన్‌లో సంప్రదించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, వెంటనే పనులు పూర్తిచేసి స్థానిక పేదలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ తెదేపా నేతలు పల్లెపోగు రమేష్, ఎస్ అమర్నాద్, సుబానీ, ఖాసీంవలీ, ఖాజా, యడ్లపాటి శ్రీను, కోటీయ్య చెన్నయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరులో సౌత్‌ఇండియా షాపింగ్ మాల్

# మరో శుభారంభం

**గుంటూరు, జూలై1, ప్రభాతవార్త ప్రతినిధి**
: దేశంలోప్రసిద్ధిగాంచిన వస్త్రాల షోరూమ్ సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ ఏపిలో తన 31వ షోరూమ్‌ను శనివారం గుంటూరులో శుభారంభం చేసి మరింతగా విస్తరించింది.. గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల వారి జీవనశైలి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సౌత్ ఇండియా షాపింఘ్ మాల్ సంస్థ గుంటూరు సిటీలో నెలకొల్పిన రెండో షోరూమ్ కావటం విశేషం. ఇక్కడి జిన్నాటవర్ సెంటర్‌లో ఆరంభమైన ఈ సరికొత్త షోరూమ్ కుటుంబంలోని అన్నితరాల వారి అభిరుచులకు సరిపోయే షాపింగ్ అవసరాలు ఒకే చోట అందుబాటులో ఉన్నాయి.. ఈ షోరూమ్‌ను గుంటూరు 'పశ్చిమ' ఎమ్మెల్యే మద్దాలిగిరిధర్ ప్రారంభించారు. ఆత్మీయ అతిథులుగా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు నగరమేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్ షేక్‌సజాలా, 12వ వార్డు కార్పొరేటర్ షేక్ ఖాజా మొహిద్దీన్ చిష్టి, వైకాపా నాయకులురాలునూర్ ఫాతిమా విచ్చేశారు. ప్రముఖ సినీతార, 'సీతారామమ్' ఫేం మృణాల్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేసిన గుంటూరులో సరికొత్తగా ఆరంభించిన సౌత్‌ఇండియా షాపింగ్ మాల్‌లో అన్ని వయసుల వారిని అలరించే అద్భుతమైన కలెక్షన్లు విస్మయం గొలిపేలా ఉన్నాయని ప్రశంసించారు. సంప్రదాయ శైలి మొదలుకొని అధునాతన జీవనశైలిని ప్రతిబింభించే కలెక్షన్స్‌ను గుంటూరు వాసులు కొనుగోలు చేయగలరని, రానున్న పండగలు, వివాహాల సీజన్ల షాపింగ్ కోసం సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్‌కి విచ్చేయగలరని అందాల సినీతార గుంటూరుషాపింగ్ ప్రియులను ఆహ్వానించారు.. అనంతరం సౌత్‌ఇండియా షాపింగ్ మాల్‌డైరెక్టర్ సురేశ్ సీర్ణ మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులు, శుభప్రదమైన జ్యోతిని వెలిగించిన సినీతార మృణాల్ ఠాకూర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక బ్రాండ్‌గా ముద్ర వేసుకున్న సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ముఖ్యమైన కేంద్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించబోతోందని అన్నారు. రీటైల్ రంగానికి సంబంధించినంత వరకు నాణ్యతతో, సరసమైన ధరల్లో సరిసాటిలేని వస్త్రాభరణాల కలెక్షన్లు అందించటంలో సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ ప్రథమ శ్రేణిలో ఉందని పేర్కొన్నారు. మరో డైరెక్టర్ అభినయ్ మాట్లాడుతూ, సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్‌లో లభించే ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్ వంటి వెరైటీలతో కూడిన పట్టు కలెక్షన్ గురించి వివరించారు. మరో డైరెక్టర్ రాకేశ్ మాట్లాడుతూ, గుంటూరులో తమ సరికొత్త షోరూమ్‌లో ఆషాఢ, శ్రావణం సేల్స్‌లోని ప్రత్యేకతలను వివరించారు.. మరో డైరెక్టర్ కేశవ్ మాట్లాడుతూ, తమ షాపింగ్ మాల్‌లోని సరికొత్త కలెక్షన్లు, షోకేస్డ్ డిజైన్స్ గురించిచెబుతూ, అధునాత పోకడలతో కూడిన చుడీదార్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్స్, కిడ్స్‌వేర్, లేడీస్ వెస్ట్రన్‌వేర్, బ్రాండెడ్ లేడీస్‌వేర్ వంటి వెరైటీలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. వినూత్న షాపింగ్ అనుభూతిని ఆశించే కస్టమర్లకు సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ సదా స్వాగతం పలుకుతోందని పేర్కొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమం అర్హులకు చేరువ చేయడమే తమ లక్ష్యం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, జులై 1, ప్రభాత వార్త :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పెద్ద పీఠ వేశారని ఆ క్రమంలో ప్రతి గడపకు వెళ్ళి గత నాలుగేళ్ళుగా ప్రభుత్వం అందించే సంక్షేమ పదకాల గురించి ఆరాతీయడంతో పాటుగా అర్హులై సంక్షేమం పొందన వారికి పొందే దిశగా చర్యలు తీసుకోవడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నందివెలుగు గ్రామంలో 5వ రోజు కార్యక్రమాన్ని శనివారం శ్రీకృష్ణ దేవస్థానం నుండి ప్రారంభించారు. ఎమ్మెల్యే శివకుమార్ వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్‌కుమార్, ఎంపిటిసి 2 షేక్ సిలార్‌జాని తదితర వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ఏవి పొందుతున్నారు అనే అంశాన్ని తెలుసుకుంటూ, గ్రామంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులకు పలు సూచనలు చేస్తూ గడప గడప కార్యక్రమాన్ని కొనసాగించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ లక్ష్యాలతో కూడిన విద్యను అభ్యశించాలన్న దిశగా గ్రామాల్లో నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి విద్యా రంగంలో తీసుకువచ్చిన పెనుమార్పులు ప్రజలు గమనించాలని శివకుమార్ ఈ సందర్భంగా అన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్యశ్రీ సేవలు ఇలా సామాన్యులకు చేయూతనిచ్చే సంక్షేమ రాజ్యం జగనన్న పాలనలోనే సాధ్యమైందని మరోసారి ప్రజలు జగనన్న ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాల్సిన అవసరాన్ని శివకుమార్ వివరించారు. గత ప్రభుత్వాలు పదవుల కోసమే సంక్షేమం అన్నట్లుగా వ్యవహరించే వారని అధికారంలోకి రాగానే బుట్టదాఖలు చేసే వారని ఆరోపించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11రకాల ప్రయోజనకరమైన సేవలను ప్రభుత్వం ప్రజల చెంతకు తీసుకువస్తుందని ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ఏర్పడిన జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# చంద్రన్న మినీ మ్యానిఫెస్టో భవిష్యత్‌కు గ్యారెంటీ

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**తెనాలి, జులై 1, ప్రభాత వార్త :** సంక్షేమం మాటున సామాన్య మధ్య తరగతి ప్రజలను సంక్షోభం కోరల్లోకి నెట్టేసిన పాలకుల తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారని సంపద సృష్టించి సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న ప్రధాన లక్ష్యంతో చంద్రన్న మినీ మ్యానిపెస్టో ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ ఇస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక ఐతానగర్‌లో 2వ వార్డు పరిధిలో గత మూడు రోజులుగా జరుగుతున్న చంద్రన్న మినీ మ్యానిపెస్టో భవిష్యత్ గ్యారెంటీ చైతన్య యాత్ర వార్డులో శనివారం ముగిసింది. ముగింపు సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన చర్చా వేదికలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని స్థానిక ప్రజలకు మినీ మ్యానిపెస్టో యొక్క ఉపయోగాన్ని విపులీకరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, రాష్ట్ర పార్టీ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్, నన్నపనేని సుధాకర్, ఈదర పూర్ణచంద్, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# సంఘటిత దిశగా ఏర్పాటైనదే ఆల్ ఇండియా ఇన్సూరెన్సు ఎంప్లాయిస్ అసోసియేషన్

**తెనాలి, జులై 3 ప్రభాత వార్త :** ఒంటరి తనం నుండి సంఘటిత దిశగా అనే నినాదంతో 1951జులై 1వ తేదిన ఆల్ ఇండియా ఇన్స్యూరెన్సు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆవిర్భవించిందని మచిలీపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు వేదాంతం ఫణీంద్ర అన్నారు. స్థానిక ఎల్ఐసి ప్రాంగణంలో శనివారం ఆల్ ఇండియా ఇన్స్యూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్స్యూరెన్సు కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ తెనాలిశాఖ అధ్యక్షులు తూనుగుంట్ల సురేష్, యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మచిలీపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు వేదాంతం ఫణీంద్ర యూనియన్ ఆవిర్భావ ప్రాధాన్యతను కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ రంగ ఎల్ఐసిని కాపాడటానికి ఏడు దశాబ్దాలుగా నిరంతర పోరాటాన్ని ఆల్ ఇండియా ఇన్స్యూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చేస్తున్న తీరును వివరించారు. గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంతో అనుసంధానం చేస్తూ ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్తానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఎల్ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవటం పాలసీ దారుల ప్రయోజనాలను ఎల్ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకై ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఇన్స్యూరెన్సు ఎంప్లాయిస్ యూనియన్ ప్రస్తుతం వారి ముందున్న లక్ష్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ తెనాలిశాఖ కార్యదర్శి దేవరకొండ వెంకట సుబ్బారావు, కోళ్ళపూడి రాజు, బి.పూర్ణనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, జులై 1, ప్రభాత వార్త :** పట్టణంలోని 36,37వార్డుల పరిధిలోని సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం రజక చెరువు పార్కు ఆవరణలో శనివారం ఏర్పాటు చేశారు. కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్లకు అప్లై చేసిన అర్హులైన వారికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, సిరి కృష్ణ, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతో కుర్రా శ్రీను జన్మదిన వేడుకలు

**తెనాలి, జులై 1, ప్రభాత వార్త :** రక్తదాతగా సామాజిక సేవకుడిగా పట్టణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా భిన్నమైన కార్యక్రమాలతో సమాజ సేవాభిలాషగా తెనాలి ప్రాంత వాసులకు సుపరిచితుడైన కుర్రా శ్రీను జన్మదిన వేడుకలను శనివారం ఆయన మిత్రులు పలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. తొలుత బుర్రిపాలెం రోడ్డులోని గోశాలలో గోవులకు సాంప్రదాయ పూజలు నిర్వహించి ఆహారాన్ని అందించారు. అనంతరం షేక్ మీరావలి ఆధ్వర్యంలో ఎస్ఆర్‌కె శర్మ ఏర్పాటు చేసిన కుర్రా శ్రీను జన్మదిన వేడుకల కేక్‌ను కట్ చేసి అభిమానులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మీరావలి మాట్లాడుతూ చిరకాల మిత్రుడు సేవాతత్పరుడు కుర్రా శ్రీను మరిన్ని పుట్టిన రోజులు జరుపుకుంటూ సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించాలని అభిలాషించారు. ముఖ్యంగా కరోనా సమయంలో సొంతవారే చనిపోయిన వ్యక్తి దగ్గరకు రావడానికి భయపడుతున్న నాటి పరిస్థితుల్లో ఎంతో మంది కరోనా మృతులను కుర్రా శ్రీను తమ మిత్ర మండలితో అంతిమ సంస్కారాలు నిర్వహించడమే కాక వారి అస్థికలను కాశీలో గంగలో కలిపి వారి ఆత్మలకు శాంతి చేకూరే విధంగా కాశీ క్షేత్రంలో పిండ ప్రదానాలు చేశారని అంతే కాకుండా, కరోనా సమయం నుండి అన్నదాన సేవలను ఓ ప్రణాళిక ప్రకారం కొనసాగిస్తున్నారని ఇలా అనేక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక సేవల్లో కుర్రాశ్రీను పాత్ర ఎంతో కొంత ఉంటుందని ఆయన అభిమానులు శ్రీనుకు శుభాకాంక్షల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుతు రాజశేఖర్‌రెడ్డి, షేక్ కాలేషా, రవిశంకర్, షేక్ చినబాజీ, గంజనబోయిన ప్రతాప్, అక్కల రమేష్, అన్నం గణపతి, షేక్ మౌలాలి, చంటి, మునిపల్లి వంశీ, అల్లం దుర్గాప్రసాద్, బంగారు పోతురాజు, కుర్రా యశ్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా పథక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న కారణాలతో పథకాలు ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీని ద్వారా గ్రామంలోని సుమారు 10 రకాలకు పైగా సేవలను పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమం ద్వారా ప్రారంభించిన ఒక్కరోజునే 692మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలను పరిరక్షించాలి

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** గ్రంథాలయాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు గ్రంథాలను పరిరక్షించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు సూచించారు. అనంతపురం జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రంథాలయాధికారులు గ్రంథాలను పరిరక్షిచాలని, చెదలు, పురుగులు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠకులకు సౌకర్యంగా ఉండే విధంగా గ్రంథాలయాధికారులు సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి నెలా మొదటి శనివారం మనం-మన గ్రంథాలయం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మనం-మన గ్రంథాలయం గురించి వివరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రంథాలయాలను ఆధునీకరించడంతోపాటు డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థకు మూల కారకుడయ్యాడన్నారు. గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు అయితే డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థ పితామహుడిగా జగన్మోహనరెడ్డి నిలిచారన్నారు. గ్రంథాలయ పరిసరాలలోఉన్న చెత్తను స్వయంగా తొలగించి పలువురికి ఆదర్శవంతమయ్యారు.



# పేద ముస్లింలకు అంజుమన్ కమిటి అండ

**- అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము)**


**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** పేద ముస్లింలకు అంజుమన్ కమిటి అండగా ఉంటుందని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము) చెప్పారు. పట్టణంలోని 27వ వార్డు నిరుపేద కుటుం చెంది షేక్ రహిమున్ కుమార్తె షేక్ రేష్మ వివాహానికి అంజుమన్ కమిటి తరపున బీరువాను అందించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి డైరెక్టర్లు షేక్ నాగూర్‌బాష, సయ్యద్ జిలాని, షేక్ మొహిద్దీన్, పఠాన్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పాలన వైకాపాతోనే

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** సంక్షేమ పాలన వైకాపాతోనే సాధ్యమని చెప్పి చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 17వ సచివాలయం పరిధిలోని శనివారం జరిగిన జగనన్న



సురక్షా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకమూ అమూల్యమైందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలను విజయవంతంగా నడిపిన ఘనత జగన్‌దేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాల రుచి ఈ రాష్ట్రానికి చూపించారన్నారు. రాజశేఖరరెడ్డి తనయుడిగా జగన్మోహనరెడ్డి కూడా పథకాలను పక్కాగా అమలు చేసి తండ్రి, కొడుకులు సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారన్నారు. కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో 109మందికి ఇన్‌కం సర్టిఫికెట్లు, 105మందికి కుల దృవీకరణ పత్రాలను అందజేశామన్నారు. ఆధార్ మొబైల్ లింకింగ్ కూడా 28మందికి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నాయకులు షేక్ మహ్మద్(మాము), అల్లం సాంబయ్య, అమిరినేని సాంబశివరావు, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య తదితరులున్నారు.

# కాజా గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలు

**మంగళగిరి, జూలై 1, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగర పాలకసంస్థ పరిధిలో ఉన్న కాజా గ్రామంలో ప్రజలు తాగునీటికి కష్టాలు పడుతున్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతుంటే కనీసం వారికి ట్యాంకర్లతో అయినా నీటిని అందించాలన్న ఆలోచన ప్రజాప్రతినిధులకు గాని అధికారులకు గాని రాకపోవడం గమనార్హం. కాజా గ్రామంలో దాదాపు 12వేలకు పైగా జనాభా ఉన్నారు. కాజా గ్రామ వెంకటరెడ్డి పాలెం పుల్లయ్యనగర్ ప్రాంతాల్లో విస్తరించి ఉంది గ్రామానికి రక్షిత మంచినీటి పథకం కింద గుంటూరు చానల్ నుంచి పైప్‌లైన్ల ద్వారా నీటిని తరలించి ఫిల్టర్ చేసి రిజర్వాయర్‌లోకి ఎక్కిస్తారు. ఉదయం మధ్యాహ్నం సాయంత్రం ప్రాంతాలవారీగా నీటిని సరఫరా చేస్తారు అయితే ప్రధాన నీటి వనరు గుంటూరు చానల్లో గుర్రపుడెక్క, తూటాకు విపరీతంగా పెరిగిపోయాయి. గుంటూరు చానల్లో నీరంతా మురుగునీరుగా మారిపోయింది. ఈ నీటినే ప్రజలకు తాగునీరుగా అందిస్తున్నారు ఇప్పుడు గుంటూరు చానల్లో నుండి వస్తున్న నీరు మురుగు కంపు కొడుతుంది. అదే నీటిని ఫిల్టర్ చేసి ప్రజలకు పంపిస్తున్నారు. నీరు ఫిల్టర్ చేయడంలో లోపమా అధికారుల పర్యవేక్షణ లోపమా అన్న విషయాలు ఉన్నతాధికారుల పరిశీలనతో బయటపడాలి తరచుగా పంచాయతీ రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా నిలిచిపోతోంది. కొన్నిసార్లు మోటార్లు కాలిపోయాయని కొన్నిసార్లు పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని కొన్నిసార్లు నీటి వనరులు సరిగా లేవని అధికారులు సాకులు చెబుతున్నారు. సరే నెలలో రెండు మూడు రోజులు నీళ్ళు రాకపోయినా ఇబ్బంది లేదని ప్రజలు సరిపెట్టుకుంటున్నారు కానీ ఇప్పుడు ఏకంగా పది రోజులుగా నీరు రావడం లేదు. ఈ పరిస్థితి కి కారణం అధికారుల నిర్లక్ష్యమే అని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇదేంటి అని అడిగితే చెరువులో మట్టి తవ్వకాల కోసం నీటిని బయటకు పోస్తున్నామని అధికారులు చెప్పటం గమనార్హం ఒక పక్క ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులుపడుతుంటే ఆ సమస్య పరిష్కరించాల్సిన అధికారులు విస్మరించి చెరువులో ఉన్న నీటిని మట్టికోసం బయటకు తోడిపోయడం ఏంటని ప్రజలు ప్రశ్నిసు _న్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు అధికారులు అప్పుడప్పుడు ఒక పది నిమిషాలు రెండు మూడు బజార్లలో నీటిని వదులుతు న్నారు. అది కూడా కేవలం 10నిమిషాలే వస్తున్నాయి ఇప్పుడు వస్తున్న నీరు కూడా మురికిగా ఉంటున్నాయి. తీవ్రదుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నారు. ఈ నీటిని తాగితే రోగాల బారిన పడతామని భావించి కొందరు ఫిల్టర్ నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఒకవైపు ఎండలు ఇంకా తగ్గలేదు మరోవైపు తాగునీరందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో ఈ సమస్యపై జనసేన నాయకుడు కంకణాల శంకర్ స్పందించి మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. అధికారుల దృష్టికి ఈ సమస్య కూడా తీసుకెళ్ళామని అయితే వారు పొంతనలు లేని సమాధానాలు చెబుతున్నారన్నారు. మరోవైపు గ్రామంలో పైప్‌లైన్ల వద్ద ఏరా ్పటుచేసిన మ్యాన్‌హోల్‌స గుంటల వద్ద కనీసం రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. వర్షాలు పడితే ఈ గుంటలు నిండిపోయి కనిపించవని అన్నారు. తరచుగా అప్పుడప్పుడు ఈ మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి మంచినీటి సరఫరా పునరుద్ధరించాలని అదేవిధంగా మ్యాన్ హోల్స్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# పారదర్శకతకు మారుపేరు వైకాపా ప్రభుత్వం

**ఎంపిపి భవనం పద్మలీల**

**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** పారదర్శకతకు మారుపేరుగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను తు.చ. తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. డిప్యూటీ తహశీల్దార్ నేలబొట్ల వాసు మాట్లాడుతూ ప్రభుత్వమే గ్రామాల్లో స్వయంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామస్తులకు అవసరమైన వివిధ రకాల సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ఇది సుభ పరిణామమన్నారు. మామిళ్ళపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమం ద్వారా 153మందికి ఆదాయ దృవీకరణ పత్రాలు, 160మందికి కుల దృవీకరణ పత్రాలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, సర్పంచి యానాదిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు

**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** మన కంటికి కనిపించే దైవమైన వైద్యులను సత్కరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి అన్నారు. డాక్టర్స్‌డే వేడుకలను పురస్కరించుకొని శనివారం రవి డెంటల్ క్లినిక్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు మన్నవ అనుసూయాదేవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పరాశరం రంగవల్లి మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి : అన్న ఆర్యోక్తిని అనుసరించి వైద్యులంతా భగవంతునితో సమానమన్నారు. మనకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా తక్షణమే వైద్యులను సంప్రదించి పరిష్కరించుకుంటామన్నారు. అలాంటి వైద్యులను డాక్టర్స్‌డే రోజు సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాకేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.శేషుకుమారి, కోశాధికారి బి.శబలాదేవి, జి.కృష్ణకుమారి, బి.నాగమంజరి, ఎం.అమరేశ్వరి, ఎం.లక్ష్మీసుభాషిణి, ఉమాకుమారి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్స్‌డే

**తెనాలి, జులై 1, ప్రభాత వార్త :** వ్యాధికి మందు, రోగికి వైద్యుడు అని వార్యమని మెడిసన్ ద్వారా వ్యాధి నయమైతే వైద్యుడి ద్వారా రోగికి ఉపశమనం లభిస్తుందని హ్యాపీ హాస్పటల్ వైద్య నిపుణురాలు డాక్టర్ పవని ప్రియాంక అన్నారు. ఆజాదీకా అమృతోత్సవం సందర్భంగా ఎఎస్ఎన్ ఫార్మశీ కళాశాలలో జన ఓషదీ పథకం క్రింద పార్మసూటికల్స్ మందుల ద్వారా లభ్యత, సౌలభ్యంపై జరిగిన జాతీయ సెమినార్‌లో తక్కువ ధరలో మందుల తయారీ గురించి డాక్టర్ అల్లూ హరికృష్ణ, డాక్టర్ హేమంత్‌కుమార్‌లు వివరించగా జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హ్యాపీ హాస్పటల్ వైద్య నిపుణురాలు పవని ప్రియాంక మాట్లాడుతూ దేవుడు జన్మనిస్తే వైద్యుడు పునర్జనిస్తాడని, మంచి ఆరోగ్య సంరక్షణ మనకు అందుబాటులో ఉందని మెడికల్ క్యాంపులు, వైద్య పరీక్షలు ద్వారా మందులను కూడా ఉచితంగా అందించే విదానం కొనసాగుతుందన్నారు. పార్మశిస్టులు, డాక్టర్లు వైద్య రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని మందులు వ్యాధిని నయం చేస్తే డాక్టర్ రోగిని నయం చేస్తాడని పవని ప్రియాంక అన్నారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమణ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ప్రొఫెసర్ ఫణికృష్ణ, పలువురు ఫార్మశీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అధికారం ఉన్నా..లేకున్నా ఆలపాటి ప్రజా పక్షం

**8 మంది పేదలకు ఆలపాటి సొంత ఖర్చుతో పించన్‌లు పంపిణీ**

**కొల్లిపర, జూలై 1 ప్రభాతవార్త:** అధికారం ఉన్నా..లేకున్నా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజా పక్షమేనని మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అన్నారు. శనివారం తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర, తూములూరు, దావులూరు, దావులూరిపాలెం గ్రామాల్లో కొంత మందికి ప్రభుత్వ పించన్‌లు రాకపోవటంతో మంచి మనస్సుతో స్పందించిన ఆలపాటి రాజా అందజేసిన డబ్బులను పించన్‌ల క్రింద ఆరిమండ ధనమ్మకు, బిర్రా నాంచారయ్యకు, వెంకటేశ్వర్లుకు ఒక్కొక్కరికి రూ.1500 లను శనివారం చిన కోటిరెడ్డి స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేసారు. ఇదేవిధంగా కోటా శివన్నారాయణకు రూ.2 వేలు, పఠాన్ జాన్ సైదాకు రూ.2 వేలు, ఉయ్యూరు సావిత్రికి రూ.2 వేలను అందజేసారు. ఈ సందర్భంగా చిన కోటిరెడ్డి మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకోనేందుకు ఆలపాటి రాజా తనవంతు సహాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేసారన్నారు. ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం డిఎస్సీ ప్రకటిస్తానని ఇంత వరకు ఒక్క డిఎస్సీ కూడా వేయలేదన్నారు. వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అక్రమాలను..అవినీతిని ప్రొత్సహిస్తున్నారని అదేమని ప్రశ్నిస్తే ప్రతి పక్షాలను పోలీసులతో అణిచివేస్తున్నారన్నారు. జగనన్న సురక్షా పేరుతో మళ్ళీ మోసం చేసేందుకు సిద్ధం అయ్యాడన్నారు. ఎన్నికలలో పింఛన్ 3 వేలు ఇస్తానని ఇంత వరకు అమలు చేయకపోవటం సిగ్గుచేటన్నారు. 2024 లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల అకాంక్షల మేరకు పనిచేయని ఈ చవట దద్దమ్మ ప్రభుత్వాన్ని తొందరలోనే కూల్చేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. ఒక మంచి సంకల్పంతో మన ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంచి మనస్సుతో పేదలను ఆదుకునేందుకు మరోక అడుగు ముందుకు వేయటంతో గ్రామాల్లో నిరు పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటా మార్కండేయులు, కొల్లి కోటిరెడ్డి, జంగా శ్రీనివాసరెడ్డి, విస్సారపు శ్రీనివాసరావు, షేక్ రఫీ, హేసాన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యం

### అట్టహాసంగా జగనన్న సురక్ష కార్యక్రమం

**కారంపూడి, జూలై 1 ప్రభాతవార్త:** సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చినగార్లపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామంలో గ్రామస్తుల నుంచి 126 అర్జీలు రాగా వాటిని అక్కడికక్కడే పరిష్కరించి అర్హత పత్రాలను అందజేశారు. ఉపాధిహామీ పథకం కింద 24 మందికి జాబ్‌కార్డులు లేకపోవడంతో వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వం నుంచి లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితోనే జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా లబ్ధి పొందక మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్‌కార్డు, హౌసింగ్, పట్టాదారు పాసు పుస్తకాలు, పట్టాదారుకు మొబైల్ నంబరు సీడింగ్, కుటుంబసభ్యుల ధృవపత్రం, అడంగల్, రేషన్‌కార్డులో చేర్పులు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో కె అద్దెయ్య, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె రామచంద్రమూర్తి, మండల ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధా స్రవంతి, ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఎలక్ట్రికల్ ఏఈ కోటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బుజ్జి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి హైమావతి, వీఆర్వో శివరామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్

**మాచర్ల, జూలై 1 ప్రభాతవార్త:** అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 10, 11 తేదీల్లో నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ పులుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సీఐటియూ కార్యాలయంలో నిర్వహించిన అంగన్‌వాడీ సెక్టార్ లీడర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వేతనాలు, ఐసీడీఎస్ బడ్జెట్ పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించకపోగా ఐసీడీఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లను కుదించడానికి నూతన విద్యా విధానం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉషా, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.



## గొట్టిపాళ్ల, గంగలకుంటలో జగనన్న సురక్ష కార్యక్రమం

**మాచర్ల, జూలై 1 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలోని గొట్టిపాళ్ల, గంగలకుంట గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారులకు దృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## గురుపౌర్ణమికి సాయి మందిరాలు ముస్తాబు

**కారంపూడి, జూలై 1 ప్రభాతవార్త:** మండలంలోని సాయి మందిరాలు ఈనెల 3వ తేదీన జరగనున్న గురు పౌర్ణమి వేడుకలకు ముస్తాబయ్యాయి. కారంపూడిలోని దేవాలయాల వీధిలో ఉన్న షిర్డీసాయి మందిరం, ఆర్యవైశ్య వీధిలో ఉన్న సత్యసాయి మందిరం, ఎన్ఎస్‌పీ కాలనీలో ఉన్న నాగసాయి మందిరం, గాదెవారిపల్లె గ్రామంలోని సాయి మందిరాలు ముస్తాబయ్యాయి. గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు ఆయా దేవాలయాల కమిటి సభ్యులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. సాయి మందిరాలను రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.



## చెట్లను నాటుద్దాం....పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**దుర్గి, జూలై 1, ప్రభాతవార్త :** చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని టెరిటోరియం డిపిహెచ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గోడె ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన రాజానగర్, దుర్గి, మాచర్ల గ్రామాలలో పర్యటించారు. ఈ సందర ్భంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్‌ను నిషేధించాలని, పిల్లలను చదివించుకోవాలని, సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ సెంటర్ ఉపయోగాలను తల్లిదండ్రులకు, యువతి, యువకులకు సూచించారు. అడవులను నరకటం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి జీవం గల ప్రాణకోటికి నీరు దొరకని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రతి ఇంటా పెరటితోటను పెంచాలని అందుకు తమవంతుగా విత్తనాలు, మొక్కలను అందిస్తామన్నారు. మహిళలు పొదుపు చేసుకుంటే కుటుంబ ఆర్థిక పరిస్థితులను చక్క పెట్టుకోవచ్చన్నారు. మహిళలకు చేతివృత్తులను నేర్పించడానికి ఒక టీచర్‌ను ఏర్పాటు చేసి కుట్టుమిషన్లను అందచేస్తామన్నారు. వారి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో పర్యటించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఒసి సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, మాచర్ల క్లస్టర్ కోఆర్డినేటర్ కోటా యోహాను, వివి.నాగలక్ష్మి, కె.శైలజ, సిహెచ్ జోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## సికెల్‌సెల్ అనీమియా నిర్మూలనపై అవగాహన

**దుర్గి, జులై 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ సికిల్‌సెల్ అనీమియా నిర్మూలనపై శనివారం పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. అనీమియా వ్యాధి పరీక్షలు, దాని నిర్మూలన తదితర అంశాలపై భారత ప్రధాని నరేంద్రమోడి సందేశాన్ని గ్రామస్తులకు వినిపించారు. వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వివరాలకు సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. వైయస్ఆర్ క్లీనిక్ సిబ్బంది యంయల్‌హెచ్‌పి ఎ.సుబోద్, ఎయన్‌యం శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రంలో జాతీయ సికెల్‌సెల్ అనిమియా నిర్మూలన ఉద్యమం

**విజయపురిసౌత్, జూలై 1 ప్రభాతవార్త :** మాచర్ల మండలంలోని తాళ్లపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ సికెల్‌సెల్ అనిమియా నిర్మూలన ఉద్యమ కార్యక్రమం జరిగింది. ఇందుకు సంబంధించిన లాంచింగ్ వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, వైద్యులు డాక్టర్ వెస్లీ, శివలీలా, డాక్టర్ ప్రదీప్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక మార్కెట్‌యార్డులోనూ 9,1,26 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు జేసి శ్యామ్‌ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు ఆతుకూరి ఆంజనేయులు, ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, కమిషనర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలానికి రెండు గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలలో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందలేనివారికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, 12 రకాల ధృవీకరణ పత్రాలను ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. సచివాలయాలలో ఎంపిడిఓ, తహశీల్దార్, అధికార సిబ్బంది ప్రత్యేకంగా ఉండి తక్షణమే సర్టిఫికెట్లు అందజేస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు న్యాయం చేసిన ఏకైక సిఎం వై.ఎస్.జగన్

**రొంపిచర్ల, జూలై 1 ప్రభాతవార్త :** పేద ప్రజలకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులకు నూటికి నూరుశాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్లు, గృహ సారధులు వెళ్ళి అర్హులైన వారికి కుల, ఆదాయ, బర్త్ సర్టిఫికెట్లు, రేషన్‌కార్డులో మార్పులు, ఆధార్ కార్డులు వంటివి 11 రకాల సర్టిఫికెట్లు గ్రామ సచివాలయాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు ఆయా సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంకారావు, ఎంపిడిఓ కె.మాధ్యుబాబు, సర్పంచ్ వీరరాఘవయ్య, నాయకులు గడ్డం వెంకట్రావు, సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.



## గోపిరెడ్డి ఛారిటీస్ సేవా కార్యక్రమం

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :** క్రిష్టియన్‌పాలెంలో శనివారం గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని వైకాపా ఎస్.సి.సెల్ జిల్లా నాయకులు కందుల ఎజ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వార్డులో మందా మోష పక్షవాతంతో బాధపడుతూ మరణించినట్లు తెలిపారు. వారి ఆత్మకు శాంతికలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపిరెడ్డి ఛారిటీస్ తరపున అంత్యక్రియలకు శవపేటికను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా కందుల ఎజ్రా కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ

**నరసరావుపేట టౌన్, జూలై 1 ప్రభాతవార్త :** వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ పరిచయ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావుకు జిల్లా కమిటీ నాయకులను ఈ సందర్భంగా పరిచయం చేశారు. రాష్ట్ర కార్యదర్శి డిఎస్పీరావు జిల్లా కమిటీ సభ్యులను, స్టేట్ కమిటీ సభ్యులను, జోనల్ కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. జిల్లా కార్యదర్శిగా జి.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా టి.సుధాకర్ ఎంపికయ్యారు.

## వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సిఏ కోర్సుపై అవగాహన సదస్సు

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :** రావిపాడురోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం సిఏ కోర్సుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ వందనపు సత్యదేవ్ కామర్స్ విద్యార్థులకు సిఏ కోర్సుపై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో సిఏల ప్రాధాన్యత గురించి జిఎస్‌టి పై అవగాహన కల్పించారు. బికాం విద్యార్థులకు అకౌంట్స్ విభాగంలో మంచి ఉద్యోగ అవకాశాల ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు, కె.రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, సురేష్‌బాబు, ఎన్.కోటేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వన్‌డే క్రికెట్ పోటీలు

**నరసరావుపేట టౌన్, జూలై 1 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 19 సంవత్సరాలలోపు బాలుర అంతర్ జిల్లాల వన్‌డే క్రికెట్ పోటీలు నిర్వహించారు. బాలుర అంతర్ జిల్లాల పోటీలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా జట్టుపై కృష్ణా జిల్లా జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గోదావరి జట్టు 196 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కృష్ణాజిల్లా జట్టు ఏడు వికెట్లు కోల్పోయి 197 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ పోటీలను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఏపి క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు పోటీలను పర్యవేక్షించారు.

## స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**నకరికల్లు, జూలై 1 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఎస్ఆర్‌కెటి కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అదే విధంగా జవహర్‌నగర్‌లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవులు, గురులింగం, సుబ్బారావు, సుధాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

**మాచర్ల, జూలై 1 ప్రభాతవార్త:** వైద్యమంటే వృత్తి కాదు.. ప్రాణాలను కాపాడే శక్తి అని పలువురు కొనియాడారు. మాచర్ల పట్టణంలో శనివారం పలుచోట్ల ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. రింగు రోడ్డు సెంటర్లోని డాక్టర్ పీఎస్సార్ ఆంజనేయులు మీనాక్షి కంటి వైద్యశాలలో వైద్యులు కేక్‌ను కట్ చేశారు. అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, మిగిలిన వైద్యులను దుశ్శాలువలతో సన్మానించారు. అలాగే కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో డాక్టర్ హరీష్‌కుమార్‌ను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో చిరుమామిళ్ల కృష్ణయ్య, పఠాన్ నాగూర్‌వలి, పందిరి నరసింహారావు, డాక్టర్ రామకోటయ్య, మస్తాన్‌వలి, సత్యప్రసాద్, చందోలు నాగేశ్వరరావు, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో దళితులపై దాడులు పెరిగాయి

**వినుకొండ, జులై1, ప్రభాతవార్త:** దళితులకు మేనమామ అని చెప్పుకునే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ళ పాలనలో ఏం మేలు చేశారో చెప్పాలని తెదేపా రా ష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు ప్రశ్నించారు. దళితులపై దాడులను ఖండిస్తూ నిరసనగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత ద్రోహి జగన్ అంటూ నినాదాలు చేశారు. జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు అధికమయ్యాయని ధ్వజమెత్తారు. కార్పొరేషన్ రుణాలు కాజేశారని విమర్శించారు. జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హనుమానాయక్, ఈశ్వరయ్య, పున్నయ్య, రామయ్య, బాబు, అక్కయ్య ఆనందరావు, రంగయ్య, దాసు, నాసర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

**రాజుపాలెం, జూలై 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా నెమలిపురి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ కె.వి.కృష్ణకుమార్ శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 112 మంది వైద్యపరీక్షలు చేశారు. హైపర్ టెన్షన్ 22 మందికి, డయాబెటిస్ 19 మందికి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్ళి గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు చేసి మందులను అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ఆరోగ్య సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదుర్గా, తేజశ్విని, నాగమణి, రాజు, పూర్ణచంద్రరావు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ గిరీష్‌కు షైనింగ్ స్టార్‌ఆఫ్ ఇండియా అవార్డు

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :**

పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌లో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ కోట శబరిగిరీష్‌కు షైనింగ్ స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు లభించింది. రాష్ట్రం నుండి ఈ అవార్డుకు ముగ్గురు గుండె వైద్య నిపుణులు ఎంపికయ్యారు. అంజిరెడ్డి హాస్పటల్స్‌లో అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ సహాయంతో క్లిష్టమైన గుండె వ్యాధులకు డాక్టర్ గిరీష్ చికిత్సను అందిస్తున్నారు. తన విశేష అనుభవంతో పల్నాడు ప్రజలతో పాటు ప్రకాశం జిల్లా వారికి విశేషమైన సేవలు అందిస్తూ వారి ఆదరాభిమానాలను పొందారు. కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా అవార్డును ఆయనకు అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవార్డు గ్రహీత డాక్టర్ గిరీష్‌ను అభినందించారు.




## బస్సుయాత్రను విజయవంతం చేసినవారికి జి.వి.ఆంజనేయులు అభినందన

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :** బస్సుయాత్రను విజయవంతం చేసినవారికి టిడిపి జిల్లా జి.వి.ఆంజనేయులు శనివారం అభినందనలు తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారపార్టీ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించిన బస్సుయాత్రకు అన్నివర్గాల ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఆయా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు ఘన స్వాగతం పలకడం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో బస్సుయాత్ర జరిగిందని తెలియజేశారు. పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. అదే విధంగా దళితులు, గిరిజనులపై నేరాలు జరుగుతున్నాయన్నారు. నియంత్రించాల్సిన పోలీసులు విధులను గాలికి వదిలేశారని, నిందితులకు కొమ్ము కాస్తున్నారని తెలిపారు. దళితులకు సంబంధించిన కేసుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బలహీన వర్గాలు ఏకమై వైకాపా పార్టీని ఓడించాలని ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు.



## వైకాపా పాలనలో ఎస్సీలకు అన్యాయం : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం డాక్టర్ అరవింద్‌బాబు నాయకత్వంలో అంబేద ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ బలహీన వర్గాలపై అట్రాసిటీ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని తెలిపారు. 256 మందిపై దాడులు జరిగాయన్నారు. అదే విధంగా పలువురిపై కేసులు సైతం నమోదు చేశారన్నారు. అదే విధంగా విదేశీ విద్య తొలగించారని, ప్రస్తుతం ఉన్న విద్యా పథకానికి సిఎం జగన్ పేరు పెట్టుకున్నారని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో బలహీన వర్గాలవారు వైకాపా పార్టీని ఓడించాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొట్టా కిరణ్, జాహ్నవి, చింతిరాల బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ...ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**రొంపిచర్ల, జూలై 1 ప్రభాతవార్త :** మండలంలోని మునమాక, కొత్తపల్లి గ్రామాలలో పార్టీ కార్యకర్తలు మృతిచెందారు. వారి కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎం.కోటయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మునమాక గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి షేక్.కరీమ్‌షా (38) చనిపోయారు. వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రూ.5 లక్షల విలువ చేసే మొబైల్స్ రికవరీ

**నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా మొబైల్స్ పోగొట్టుకున్నవారికి సుమారు 30 సెలఫోన్‌లను జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి శనివారం తిరిగి అందజేశారు. వీటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా చరవాణి పోగొట్టుకుంటే మొబైల్ వివరాలను సెంట్రల్ ఎక్యూప్‌మెంట్ ఐడెంటి రిజిస్ట్రార్ (సిఇఐఆర్) వెబ్‌సైట్ అయిన డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌సిఇఐఆర్‌డాట్ జిఓవిడాట్‌ఇన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే ఆ నెంబర్ సర్వీస్ ఆపరేటర్ దగ్గర డూప్లికేట్ నెంబర్ తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి మొబైల్ లాస్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. అదే విధంగా ఐఎంఇఐని బ్లాక్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు సి.ఐ.ప్రభాకర్, సిడిఆర్‌టీం పాల్గొన్నారు.



# 'ఘంటసాల ది గ్రేట్' బయోపిక్



అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రం ఘంటసాల ది గ్రేట్.. టైటిల్ పాత్రలో యువగాయకుడు కృష్ణచైతన్య ఆయన భర్య సావిత్రి పాత్రలో మృదలు నటించారు., అన్యుక్తరామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పతాకంపై శ్రీమతి ఫణి నిర్మాతగా, గాయకు డు జివి భాస్కర్ నిర్మాణ సారధ్యం లో ఈచిత్రం తెరకెక్కింది.. ఘంటసాల పాటశాల సంకలనకర్త సిహెచ్ రామారావు దర్శకత్వం వహించారు. షూటిగ్ తదితర కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్‌లో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రం పోస్టర్‌ను ఫిల్మ్ చాంబర్‌లో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ ఆవిష్కరించారు.. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఘంట సాల అనగానే మనందరి ఒళ్లు పులకిస్తుందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి




కథతో ఆయన పై ఉన్న అభిమానంతో దర్శకుడు రామారావు ఈ ప్రయత్నం చేశారన్నారు.. ఈ ప్రయత్నానికి నిర్మాతలు చక్కని సహకారం అందించామనానరు.. ఘంటసాలగారి మీద మనకున్న అభిమానాన్ని చూపిం చాలంటే ఈసినిమాన సూపర్‌హిట్ చేయాలాని ఫిల్మ్ ఇండస్ట్రీ తరపున ప్రేక్షకులను కోరుతున్నానని అన్నారు.. టైటిల్ పాత్ర పోషించిన కృష్ణచైతన్యకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, నిర్మాతల మండలి కోశాధికారి తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఘంటసాల పాత్రధారి కృష్ణచైతన్య, చిత్ర నిర్మాణ సారధి జివి భాస్కర్, చిత్ర సమర్పకుడు లక్ష్మీప్రసాద్, చిత్ర దర్శకుడు సిహెచ్ రామారావు, దర్శకుడు బాబ్జీ, బాలాజీ కర్రి తదితరులు మాట్లా్లడారు. ఈసినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.


# సంక్రాంతికి 'హను-మాన్'



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొంలి చిత్రం 'హను-మాన్'.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రం కొత్త విడుదల తేదీని ఖరారు చేశారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ పాన ఇండియా చిత్రాని వచ్చే ఏడాది జనవరి 12న విడుదలచేస్తున్నట్లు మేకర్స తెలిపారు. హైబడ్జెట్ చిత్రాల లాగ్ థియేట్రికల్ రన్ కోసం మంచి సీజన్, ఫర్ఫెక్ట్ విడుదల తేదీ అవసరం అన్నారు.. సంక్రాంతి అతిపెద్ద సీజన్ మిగిలిన పనుల కోసం సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో ప్రమోట్ చేయటానికి కూడ కావాల్సి న సమయం దొరుకుతుం దన్నారు. విడుదల తేదీ పోస్టర్‌లో హీరో తేజ సజ్జ చేతిలో హనుమాన్ జెండాతో ఒక కొండపై నుంచి మరొక కొండకు దూకటం కన్పిస్తుంది.. ఇది హనుమంతుని ఆశీర్వాదంతో సూపర్ పవర్‌ను కలిగిన అండర్‌డాగ్‌ను చూపుతుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్ విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా వివేష స్పందన లభించింది. ఆర్ట్ వర్క్ కూడిన హనుమాన్ చాలీసా కూడ మంచి ఆదరణ పొందింది. హను-మాన్ తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం,ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది..హను-మాన్ అంజనాద్రి ఊహాత్మక ప్రదేశంలోసెటప్ చేయబడింది.. కథానాయకుడు హనుమంతుని శక్తులను పొంది అంజనాద్రి కోసం ఎలా పోరాడాడనేది చిత్ర కథాంశం. సినిమా కాన్సెప్ట్ యూనివర్స లగా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఉంది. ఈచిత్రం తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పైకె. నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని ర్పతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్‌కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రనెడ్డి వ్యవహరిస్తున్నారు.

# 'హర ఓం హర' టైటిల్ లోగో రిలీజ్

యూవీటి స్టూడియోస్, హాలీవుడ్ ప్రొడక్షన్ కంపెనీ, శ్రియా ప్రొడక్షన్స్ సంయుక్తంగా హర ఓం హర అనే సినిమాను నిర్మిస్తున్నారు. కనిక, ఆమని, రవివర్మ, జ్యోతిరెడ్డి, మేక రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈసినిమాను దేవేంద్ర మదన్‌సింగ్ నేగి, అశోక్ ఖుల్లార్ నిర్మిస్తున్నారు.. షేర్ దర్శకత్వం వహించారు. ఈసినిమాకు షేర్ దర్శకత్వం వహించటమే కాకుండా ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ లోగోను తాజాగా రివీల్ చేశారు. హీరో సుమన్, తెలంగాణఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, టిఎఫ్‌సిసి వైస్‌చైర్మన్ గురురాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




కుటుంబ సమేతంగా చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మేకర్లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. టైటిల్ లోగో రిలీజ్ చేసిన అనంతరం హీరో సుమన్ మాట్లాడారు. సినిమా మంచి విజయం సాదించాలని కోరారు. దర్శకుడు షేర్ ఈ సినిమాతో మరోస్థాయికి వెళ్లాలని అన్నారు. టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, షేర్‌ను తెలుగులోనే కాకుండా అన్ని భాషల చిత్రాలను తెరకెక్కించేస్థాయికి దర్శకుడు ఎదగాలని అన్నారు. గురురాజ్ ,నటుడు, దర్శకుడు షేర్ మాట్లాడారు.




# దిల్ రాజుచే 'బ్లడ్ అండ్ చాక్లెట్ ' ఫస్ట్‌లుక్



లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ అయిన ఎస్. పిక్చర్స్ పతాకంపై రూపొం దిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్‌మాల్ వంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధిం చిన సంగతి తెలిసిందే..అదే పంథలో డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్ లో మొదటి సారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు.. జాతీయ అవార్డు గ్రహీత వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అర్జున్ దాస్ హీరోగా, దుసరా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ను ట్విట్టర్ వేదికగా దిల్ రాజు విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21 విడుదల కానుంది.. తెలుగులో ఎస్ ఆర్‌డి ఎస్ సంస్థ ఈచిత్రానిన విడుదల చేయనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు జివి ప్రకాష్ నాలుగు అద్భుతమైన పాటలు అందించారు.. ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందని దర్శకుడు వసంతబాలన్ చెప్పారు.. ఈచిత్రంలో వనితా విజయ్‌కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి నటించారు.

**శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బాగ్ సాలే'..నేహాసోలంకి హీరోయిన్‌గా నటించింది. ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్, కామెడీగా ఈసినిమా తెరకెక్కింది... ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్ బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.గంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న బాగ్‌సాలే రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈక్రమంలో చిత్ర విశేషాలను దర్శకుడు ప్రణీత్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## సినిమా అంతా పరిగెత్తడమే: అందుకే ఈ టైటిల్




కరోనా వల్ల ఈసినిమా ఆలస్యమైంది.. మత్తు వదలరా సినిమాను చూసిన తర్వాత ఈ కథను ఆయనే సెట్ అవుతాడన్పించింది.. ఇదొక కల్పిత కథ. నిజానికి ఉంగరాల పిచ్చి ఉందని అంటారు.. అందుకే హైదరాబాద్ బ్యాగ్రౌండ్‌ను ఎంచుకున్నాను.. పూర్తిగాక్రైమ్ కామెడీ జానర్‌లోనే ఉంటుంది.. స్ట్రెస్ బస్టర్ అయ్యేలా ఉంటుంది.. కామెడీ బాగా వచ్చింది... అన్ని పాత్రలు నవ్విస్తాయి. వర్షిణి ఓ ఫ్రస్టేటెడ్ అమ్మాయిలా కన్పిస్తుంది.. ఆమెకంటూ ప్రత్యేకమైన క్యారెక్టరైజేషన్ ఉంటుంది.. నేహా సోలంకి డాడ్ లిటిల్ ప్రిన్సెస్ పాత్రలో నటించింది.. శ్రీసింహాది కూడ మంచి పాత్ర.. ఈసినిమాలో అంతా పరిగెత్తటమే ఉంటుంది.. అందుకే ఇలా టైటిల్ పెట్టాం.. పరుగు, దౌడ్ ఇలా చాలా టైటిల్స్ అనుకున్నాం.. కానా భాగ్‌సాలే అనే టైటిల్ సౌండింగ్ బాగుం దని పెట్టాం. అయితే సినిమాలోఎక్కడా కూడ సాలే అనే పదాన్ని వాడలేదు.. ఈసినిమాలో అన్ని ప్రాంతాల యాసలుంటాయి.. నందినీరాయ్ పూర్తిగా తెలంగాణ స్లాంగ్‌లో ఉంటుంది. కార్తికేయ2 క్లైమాక్స్‌ను కాలభైరవ చేస్తుంటే విన్నాను. అద్భుతంగా అన్పిం చింది. అందుకే ఈసినిమాకు భైవరను తీసుకున్నాం.. ఈచిత్రానికి కన్పించని హీరో అతనే.. కరోనా నాకు ఎంతో సాయపడింది.. ప్రపంచంలో క్రైమ్ కామెడీలెన్ని ఉన్నాయో అన్నీ చూశాను.. వాటి ప్రభావం నాపై పడింది. ఈసినిమాను ఎక్కువగా లోకల్‌ఆనే షూట్ చేశాం... అలా లైవ్ లొకేషన్‌లో షూట్ చేసినపుడు కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. రామకృష్ణ మాస్టర్ యాక్షన్ సీన్స్ కంపోజ్ చేశారు. ఒకే తరహా, జానర్‌సినిమాలు చేయటం నాకు ఇష్టం ఉండదు.. నెక్ట్స్ స్పోర్ట్స్ జానర్‌లో చేస్తాను.. కథ పూర్తయింది.. త్వరలోనే వివరాలు చెబుతా.. మాస్ డైరెక్టర్లు అందరూ నచ్చుతారు. అందుకే నేను ఈ జాన్‌లో ఈసినిమాను తీశాను..నెక్ట్స్ సినిమాలకు కూడ ఇది కాస్త హెల్ప్ అవుతుంది.. మా నిర్మాత అర్జున్‌గారు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. ఖర్చుకి వెనుకాడలేదు. సినిమా బాగుంటే జనాలు చూస్తున్నారు. చిన్నదా ? పెద్దదా? అని ఆడియెన్స్ పట్టించుకోవటం లేదు. అదే మా నమ్మకం.

# వరుణ్‌తేజ్‌చే 'మా ఊరి పొలిమేర-2' టీజర్

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర2. డాక్టర్ అనిల్ విష్వనాధ్ , సత్యం రాజేష , డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి,బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ చిత్రం శ్రీను ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెలాఖరులో విడుదలకు సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్



లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సత్యం రాజేష్ నాకు మంచి మిత్రుడు అని, ఓటిటి లో తను నటించిన మా ఊరి పొలిమేర చూశానని అన్నారు. నాకు చాలా బాగా నచ్చింద న్నారు. ఇపుడు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈచిత్రంకూడ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. ఇది కూడ హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, ఫస్ట్‌పార్ట్ కంటే రెండో పార్ట్ అంతకు మించి ఉంటుందన్నారు. స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ బాగా నచ్చిందన్నారు. ఒక మంచి సినిమాను ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, నటి కామాక్షి, నటుడు సత్యం రాజేష్, మాట్లాడారు.

# చాలాకాలం తర్వాత వస్తున్న అందమైన మూవీ 'శాంతల'


కర్ణాటక రాష్ట్రంలోని మార్మూల ప్రాంతంలో జరిగిన యద్ధార్ధ సంఘటన ఆధారంగా తెరకెక్కిన పీరియాడికల్ చిత్రం శాంతల.. యిర్రంకి సుబ్బలక్ష్మి సమర్పణలో ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై నూతన నటుడు నిహాల్‌కోదాటి హీరోగా నటిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ వెబ్‌సిరీస్‌లో అంతర్జాతీయంగా మంచి పేరు తెచ్చుకున్న ఆశ్లేష ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శేషరెడ్డి పెద్దిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. డాక్టర్ యిర్రంకి సురేష్ నిర్మిస్తున్నారు. సీతారామం వంటి బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందించిన విశాల్ చంద్రశేఖర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలోని రెండు పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం మీడియాకు ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. దర్శకుడు శేషు మాట్లాడుతూ, ఈ కథను నేను కెఎస్ రామారావుగారికి చెప్పగానే, ఆయన చాలా బాగుందని చెప్పారన్నారు .పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి తీసుకురా నేను తీస్తాను అని అన్నారరని తెలిపారు. దాదాపు ఏడాదిన్నపాటు




తిరిగానని, నన్ను నమ్మి ఈ అవకాశం ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సినిమాలోని అన్ని క్రా ఫ్ట్‌ల విషయంలో ఆయన కేర్ తీసుకుని ఇలా చేయాలి, అలా చేయాలి అంటూ సలహాలు ఇస్తూ. సినిమా అద్భుతంగా రావటానికి కారకులయ్యారని అన్నారు.. కెఎస్ రామారావు మాట్లాడుతూ, అమెరికాలో ఉన్న ఈసినిమా నిర్మాతలకు కథ నచ్చటంతోమేం ఇక్కడి చేయటం కష్టం కాబట్టి మీరే ఆ బాధ్యతలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. ప్రస్తుతం చిన్న సినిమాల సక్సెస్‌రేట్ బాగాలేనందున ముందు నేను దానికి ఇంట్రెస్ట్ చూపలేదని అన్నారు. కానీ వారికి మాత్రం ఓటిటిలో అయినా ఎంతోకొంత వర్కవుట్ కాకపోతుందా అని నమ్మకం అన్నారు. అయితే మీ సారధ్యంలోనే ముందుకు వెళ్తామ న్నారని మీరే ప్రాజెక్టునునడిపించాలని అన్నారని తెలిపారు. కథ బాగుందని ఆ నమ్మకతోనే నేను కూడ ఈ టీమ్‌తో కలిశానని అన్నారు.. శేషు మంచి అనుభవం ఉన్న వ్యక్తి అన్నారు. మా బ్యానర్‌లోక్రిమినల్ మూవీ నుంచి పనిచేశాడనితెలిపారు. చాలా కాలం తర్వాత వస్తున్న అందమైన చిన్న సినిమా అన్నారు. తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ,కన్నడ, మలయాళం మొత్తం 6 భాషల్లో చేశామని, సినిమాపై ఉన్న మా నమ్మకానికి ఇదో మంచి ఉదాహరణ అన్నారు.. కార్యక్రమంలో డిఒపి రమేష్ ఆర్,. ఎడిటర్ శశాంక్ ఉప్పుటూరి, సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, హీరో నిహాల్, హీరోయిన్ అశ్లేష ఠాకూర్ తదితరులు మాట్లాడారు.

# ఆసక్తి రేకెత్తించేలా 'సర్కారు నౌకరి'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్‌కె టెలీషో ప్రై.లి. బ్యానర్‌పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో సర్కారు నౌకరి అనే నూతన చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. సింగర్ సునీత తనయకుడు ఆకాష్ ఈ సినిమాతో హీరోగాపరిచయం అవుతున్నారు. భావనా వళపం డల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ విడుదలచేశారు. సర్కారు నౌకరి అంటూ రాబోతున్న ఈ మూవీ ఫస్ట్‌లుక్ ఇపుడు ఆసక్తి రేపుతోంది.. మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్‌లో హీరో సైకిల్ మీద కన్పిస్తుండటం, బ్యాగ్రౌండ ఉన్నచెట్టుకి ఓ డబ్బా వేలా డటం, దానిపై పెద్ద రోగం చిన్న ఉపాయం... ఆని రాసి ఉండ టం ఇవన్నీకూడ సినిమాపై మరింత ఆసక్తిని పెంచేస్తు న్నాయి. హీరో ఆకాష్ కూడ ఎంతో సహజంగా కన్పిస్తు న్నారు.. ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుందని ఈ ఫస్ట్‌లుక్‌తో మేకర్స్ వదిలిన క్యాప్షన్ చూస్తుంటే సినిమాలో కథ ఎంతో లోతుగా బలంగా ఉన్నట్టు అన్పిస్తోంది..



# రూ.1.61లక్షల కోట్లను దాటిన జిఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ,జులై 1:** దేశవ్యాప్తంగా వస్తుసేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు సాధించాయి. జూన్‌నెలలో 1,61,497 కోట్లరూపాయల జిఎస్టీ వసూళ్లు ఉన్నట్లు ఆర్థిక శాఖప్రకటించింది. వీటిలోకేంద్రంపరంగా జిఎస్టీరూపంలో 31,013 కోట్లు, ఎస్‌జీ ఎస్టీకింద 38,292 కోట్లు ఐజిఎస్టీకింద 80,292 కోట్లు వసూలయ్యాయి. గత ఏడాదిజూన్‌నెలతో పోలిస్తే 12శాతం పెరిగాయి. ఐజిఎస్టీలో దిగుమతి ఉత్ప త్తులపైనుంచి కూడా 39,035 కోట్లు వసూలుచేసారు. అలాగే సెస్‌రూపంలో 11,900 కోట్లు వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపై 1028 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకుగాను 36,224 కోట్లరూపాయలు సిజిఎస్టి, 30,269 కోట్లు ఎస్‌జిఎస్టీకి కేటాయింపులుచేసింది. మొత్తం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల జూన్ 2023కు నెలవారీ కేటాయింపులు 67,237 కోట్లవరకూ ఉన్నాయి. సిజిఎస్టి 68,561కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. గత ఏడాదిజూన్‌లో మొత్తం .144 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈ ఏడాది వసూళ్లు 12శాతంపెరిగాయి. జీఎస్టీవసూళ్లు 1.60 లక్షల కోట్లను దాటడం ఇది వరుసగా నాలుగోసారి. 2021-22లో తొలి త్రైమాసికంలో జీఎస్టీ సగటు వసూళ్లు రూ.1.10 లక్షలకోట్లు ఉంటే 2022-23లో తొలిత్రైమాసికానికి 1.51 లక్షలకోట్లకు చేరాయి. అలాగే 2023-24 ఆర్థికసంవత్సరం తొలిత్రైమాసకంలో కూడా 1.69 లక్షలకోట్లకుపెరిగింది. ఇక తెలుగురాష్ట్రాల జీఎస్టీ వసూళ్లపరంగా చూస్తే తెలంగాణలో 4681.39 కోట్లు వసూల్లున్నాయి. గత ఏడాది 3901.45కోట్లతోపోలిస్తే 20శాతంపెరిగాయి.గతఏడాది ఆంధ్రప్రదేశ్‌లో 2986.52 కోట్లువ సూలు కాగా ఈ ఏడాది జూన్‌లో 3477.42కోట్లు వసూళ్లు జరిగాయి. గత ఏడాదితోపోలిస్తే16శాతంవృద్ధినమోదయింది.ఎప్పటిలాగే మహారాష్ట్ర 26,098.78 కోట్లతో అగ్రస్థానంలోనిలిచింది. గత ఏడాదితో పోలిస్తే 17శాతం పన్నువసూళ్లుపెరిగాయి. జూన్‌నెలలో దేశీయ లావాదేవీలతో పన్ను వసూల్లు 18శాతంపెరిగాయి. జిఎస్‌టి స్థూలవసూళ్లు వరుసగా నాలుగోసారి దాటినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.



## భారీ భద్రతతో అమర్‌నాథ్ యాత్ర

**శ్రీనగర్, జులై 1:** సుప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్ర శనివారం నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 31వ తేదీ వరకూ అమర్‌నాథ్ యాత్ర కొనసాగనుంది. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రతా దళాలను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రం దర్శనలో భాగంగా భక్తులు మంచుతో కూడిన శివలింగాన్ని దర్శించుకోనున్నారు. మొత్తంగా 62 రోజుల పాటు సాగే ఈ యాత్రలో పాల్గొనేందుకు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు చేరుకోనున్నారు. మొదటి మార్గంలో వెళ్లేవారు షెహల్గావ్ నుంచి పంచతరుణికి వెళ్లి,అక్కడి నుంచి అమర్‌నాథ్ గుహకు చేరుకుంటారు. రెండో మార్గంలో వెళ్లే వారు శ్రీనగర్ నుంచి బాల్తాల్‌కు వెళ్లి అక్కడి నుంచి సుమారు 14 కిలోమీటర్లు పయనించి మంచు లింగాన్ని దర్శించుకుంటారు. అమర్‌నాథ్ యాత్రకి ఐటిబిపి దళాలు భారీ భద్రత కల్పిస్తున్నాయి. ఈ యేడాది 3 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వస్తారని అంచనా వేస్తున్నారు.



## కోటి లాటరీ గెలుచుకున్న కార్మికుడికి పోలీస్ భద్రత!

**తిరువనంతపురం, జులై1:** లాటరీలో రూ.కోటి నగదు గెలుచుకున్న ఓ కార్మికుడు నన్ను కాపాడండి అంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అతడిని ఎవరైనా వెంబ డిస్తున్నారేమోనని తొలుత పోలీసులు భావించారు. ఆ తర్వాత అసలు కథ తెలుసుకుని నోరెళ్లబెట్టారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన బిర్సు రాంబ వలస కార్మికులు ప్రస్తుతం కేరళలో పనిచేస్తున్నాడు. అతను ఫిఫ్టీ, ఫిఫ్టీ అనే లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ నంబరుకు రూ.కోటి బహుమతి లభించింది. దీంతో తనపై ఏ సమయంలోనైనా దాడి జరగవచ్చని ఆందోళన చెందిన రాంబ తంపనూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. తాను గెలుపొందిన లాటరీ గురించి వివరించాడు. భద్రత కావాలని అభ్యర్థించాడు. డబ్బులు ఎలా పొందాలో తనకు తెలియదని, నిర్వాహకుల నుంచి నగదు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు. దీంతో పోలీసులు ఆ మేరకు చర్యలు చేపట్టారు. డబ్బులను జాగ్రత్తగా వాడుకోవాలని రాంబకు సూచించారు.

## రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు మైసూరు వర్సిటీ గౌరవ డాక్టరేట్



**మైసూరు,జులై 1:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయ నున్నట్లు మైసూరు సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఉపకులపతి డాక్టర్ శరణప్ప వి హల్సే మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే స్నాతకోత్సవానికి రాష్ట్రపతిభవన్‌కు ఆహ్వానం పంపించామన్నారు.ఇప్పటివరకూ స్పందన రాలేదని తెలిపారు. జులై 3న రాష్ట్రపతి బెంగళూరుకు వస్తున్నారని, రాజ్‌భవన్‌లో తాము ఆమెకు గౌరవడాక్టరేట్ అందిస్తామని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందు ఆదివాసీ సముదాయాలకు ఉపాధ్యాయురాలిగా ఆమె అందించిన సేవలకు డాక్టరేట్ ఇవ్వాలని తీర్మానించినట్లు డాక్టర్ శరణప్ప తెలిపారు. విద్యావేత్తలు ఎన్.రామచంద్రయ్య, ఎస్ఎన్ వెంకటలక్ష్మినరసింహరాజులకు ప్రత్యేక పురస్కారాలు, విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలు, 44 బంగారు పతకాలు, 27 నగదు పురస్కారాలు అందిస్తామని ఆయన వివరించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,228కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,809 మంది కోలుకోగా 1513 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,906కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,69,829కిచేరగా,80,21,182మందివరకు కోలుకున్నారు. 1,48,554 మందిప్రాణాలుకోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 69,06,984కి చేరింది.అందులో 68,33,995మందికోలుకున్నారు.71,942మంది మరణించారు.

# ప్రపంచంలో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి

### జర్మనీ జనాభాకంటే ఎక్కువమంది కస్టమర్లు, విలీనం తర్వాత 120 మిలియన్ల కస్టమర్లు. 18 లక్షల కోట్ల ఆస్తులు




**న్యూఢిల్లీ,జులై 1:** మెగా వీలనంతో ప్రైవేటురంగంలోని హెడ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సుమారు 120 మిలియన్ల కస్టమర్లు ఉన్నారు. జర్మనీ జనాభా కంటే ఎక్కువమంది కస్టమర్లు ఈ బ్యాంకులో ఉన్నట్లు నిపుణులు అంచనా. శనివారమే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెడిఎఫ్‌సి హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు విలీనం పూర్తిచేసుకున్నాయి. రివర్స్ విలీనంతో దేశంలోని మొట్టమొదటి హోంఫైనాన్స్ కంపెనీ మనుగడ ఇక తెరమరుగయింది. ప్రపంచంలోని అత్యంత విలువైన నాలుగో బ్యాంకుగా జాబితాలో చోటుదక్కించుకుంది. అమెరికా, చైనా బ్యాంకర్ల తర్వాత భారతీయ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి నిలిచింది. 2022 ఏప్రిల్ నాల్గవ తేదీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొత్తం హోమ్‌ఫైనాన్స్ సంస్థను విలీనంచేసుకునేందుకు అంగీకరించింది. అప్పట్లో 40 బిలియన్ డాలర్ల విలువైన ఈ కంపెనీని మొత్తం అన్ని స్టాక్స్‌కొనుగోలు డీల్‌కింద అంగీకరించింది. ఈ రెండు సంస్థల విలీనంతో ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి 18 లక్షలకోట్ల స్థిరాస్తులున్న సంస్థగా నిలిచింది. 1.77 లక్షలమంది ఉద్యోగులతో 8300కిపైగా శాఖలు ఏర్పాటుచేసింది. ఈక్విటీ మార్కెట్ విలువల్లో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. జెపిమోర్గాన్, చైనాకు చెందిన ఐసిబి, బ్యాంక్ ఆఫ్ అమెరికా తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకునిలిచింది. జంట విలీనంతో ఈ సంస్థ మార్కెట్ విలువలు 172 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31నాటికి మొత్తం 41 లక్షలకోట్ల వ్యాపారం జరిగింది. రెండుసంస్థల సమిష్టి లాభం 60వేల కోట్లవరకూ ఉంది. హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్‌గా పేర్కొనే ఈ సంస్థల ఉమ్మడి వాటాలు 14శాతం ఎరిగాయి. రిలయన్స్ కంటే భారీస్థాయికి వెళ్లింది. రిలయన్స్ కంటే 10.4శాతం వెయిటేజి ఉన్నట్లు ఈక్విటీ నిపుణులు అంచనావేసారు. అంతర్జాతీయ బ్యాంకులు హెచ్‌ఎస్‌బిసి హోల్డింగ్స్, సిటీగ్రూప్ ఇంక్‌ల కంటే ముందుకు దూసుకుపోతోంది. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిసిఐబ్యాంకు తర్వాత మూడో బ్యాంకుగా నిలిచింది. విలీనం తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అనుబంధ సంస్థలు హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్, హెచ్‌డిపి ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డిఎఫ్‌సి అసెట్‌మేనేజ్‌మెంట్, హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి క్యాపిటల్ అడ్వయిజర్స్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి పరిధిలోనికే వస్తున్నాయి.



## కెన్యాలో రద్దీ రోడ్డుపై ట్రక్కు బీభత్సం

### 48 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు

**నైరోబీ, జులై 1:** కెన్యాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పశ్చిమ కెన్యాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 48 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. ఓ ట్రక్కు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లో వెళితే..పశ్చిమకెన్యాలో రద్దీగా ఉండే లొండియాని జంక్షన్‌లో ఓ ట్రక్కు అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొనడంతో పాటు పాదచారులపైకి దూసుకెళ్లింది. కెరిచో-నరుకు పట్టణాల మధ్య హైవేపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 48మంది మృతి చెందినట్లు గుర్తించామని స్థానిక పోలీసులు తెలిపారు. మరో 30మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. దీంతో గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. పలు మినీబస్సుల శిథిలాలు, బోల్తాపడిన ట్రక్కులో కార్మికులు చిక్కుకుపోయారని పోలీసులు చెబుతున్నారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే రోడ్డుపై అధిక వేగంగా వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పడంతో ఎనిమిది వాహనాలను, బైక్‌లను, పాదచారులను ఢీకొట్టింది.లొండియాని జంక్షన్ రద్దీగా ఉండేప్రాంతం కావడంతో భారీగా ప్రాణనష్టం జరిగింది.ఇక ఈ ప్రమాదం ఘటనపై కెన్యాఅధ్యక్షుడు విలియం రూటో సంతాపం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై కెరిఖో కౌంటీ గవర్నర్ ఎరిక్ ముటాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఫ్రాన్స్‌లో ఘర్షణలు.. కచేరిలో అధ్యక్షుడు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు




**పారిస్, జులై 1:** పోలీస్ కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మృతి ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేస్తోంది. పౌరులు పెద్దఎత్తున విధ్వంసానికి పాల్పడుతూ ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. మంగళవారం నుంచి ఈ ఘర్షణలు కొనసాగుతున్నాయి. వీటిని కట్టడి చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం 45వేల మంది బలగాలను మోహరించింది. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆందోళనల సమయంలో ఆయన మ్యూజిక్ కన్సర్ట్ (కచేరీ)లో పాల్గొనడమే అందుకు కారణం. ఆ కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారిస్‌లో జరిగిన బ్రిటిష్ సింగర్ ఎల్టాన్ జాన్ కన్సర్ట్‌కు మేక్రాన్, ఆయన సతీమణి ఇటీవల హాజరయ్యారు. ఆ విడియోలు చూసి నెటిజన్లు మేక్రాన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆందోళనకారులు ఫ్రాన్స్ నగరాల్లో విధ్వంసం సృష్టిస్తుంటే, మేక్రాన్ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఉన్నారు. అక్కడ ఉత్సాహంగా సతీమణితో కలిసి కాలు కదిపారు అంటూ ఓ నెటిజన్ రాసుకొచ్చారు. నిజానికి ఆ ఈవెంట్ బుధవారం జరిగింది. అప్పటికి ఘర్షణలు ఉద్ధృతంగా లేవు. కానీ ఈ విడియో ఇప్పుడు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఎల్టాన్ జాన్‌తో కలిసి వారిద్దరు దిగిన ఫోటోను సింగర్ ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దాని కింద కూడా ఇలాంటి కామెంట్లు కనిపిస్తున్నాయి. అల్లర్లవేళ మేక్రాన్ తన హోంమంత్రికి అండగా ఉండకుండా ఎల్టాన్‌ను ప్రశం సించేందుకే మొగ్గుచూపారు అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. తన అధికారంలో ఉండగా ఒక టీనేజ్ పిల్లాడు చనిపోతే, మేక్రాన్ సంగీతాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ సమయంలో ఇది సరికాదు అని మరొకరు ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉండగా, హింసాత్మక ఘటనపై మేక్రాన్ దేశ ప్రజలతో మాట్లాడారు. దేశంలో అల్లర్లను అదుపులోకి తెచ్చేందుకు యువతను ఇంటిపట్టునే ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు ఫ్రాన్స్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాలపై ఆంక్షలు విధించాలంటూ అధికారులకు సూచించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టే సమాచారాన్ని తొలగించే విషయమై ఆయా సంస్థలతో కలిసి తమ ప్రభుత్వం పనిచేస్తుందని మేక్రాన్ తెలిపారు. హింసను ఎగదోసేందుకు సోషల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకునేవారిని గుర్తించేందుకూ ప్రయత్నిస్తామన్నారు. గురువారం రాత్రి అరెస్టు అయిన ఆందోళనకారుల్లో ఎక్కువ మంది యువతే ఉన్నారని, వారిలో కొంతమంది మరీ చిన్నవారని, ఈ నేపథ్యంలో అటువంటివారిని గడప దాటకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని మేక్రాన్ స్పష్టం చేశారు.

# వియత్నాంకు భారత్ యుద్ధనౌక గిఫ్ట్

## ఇక చైనాకు చుక్కలే!

**న్యూఢిల్లీ, జులై1:** రక్షణ రంగంలో పురోగమిస్తున్న భారత్ తాజాగా తీసుకున్న ఓ నిర్ణయం చాలా అరుదైనదిగా పరిగణించబడుతోంది. వియత్నాంకు యుద్ధనౌకను బహుమతిగా ఇస్తాం అని భారత్ ప్రకటించిన 10రోజుల్లోనే దాన్ని అమలు చేసింది. స్వదేశీ నిర్మిత కార్వెట్ ఐఎన్ఎస్ కిర్పాన్ అనే యుద్ధనౌక భారతదేశ తూర్పు తీరంలోని విశాఖపట్నం నుండి వియత్నాంకు బయలుదేరినట్లు ఇండియన్ నేవీ తెలిపింది. కాగా భారత్ మరో దేశానికి యుద్ధనౌకను గిఫ్ట్ ఇవ్వడం ఇదే తొలిసారి. వియత్నాం రక్షణ మంత్రి జనరల్ ఫాన్ వాన్ గియాంగ్ గత నెలలోభారత్‌లో పర్యటించినప్పుడు ఈ బహుమతిని ప్రకటించిన విషయం తెలిసిందే. భారత నౌకాదళం ఒక ప్రకటనలో కిర్పాన్ యుద్ధ నౌక బదిలీ సారూప్యత కలిగిన భాగస్వాములకు వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది అని పేర్కొంది. భారత్ గతంలో మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలకు చిన్న పడవలు, సైనిక సామగ్రిని, మయన్మార్‌కు జలాంతర్గామిని అందించింది. దక్షిణ చైనా సముద్ర తీరంలో చైనా పొరుగుదేశమైన వియత్నాంకు యుద్ధనౌకను భారత్ అందించడం కీలకంగా మారింది. ఐఎన్ఎస్ కిర్పాన్, భారతదేశంలో నిర్మించబడింది. 1991లో భారత నౌకాదళంలోకి ప్రవేశించబడింది. ఇది దేశీయంగా నిర్మించిన మూడవ ఖుక్రీ క్లాస్ క్షిపణి కార్వెట్. ఇప్పటికీ యాక్టివ్ సర్వీస్‌లో ఉన్న ఈ యుద్ధనౌకలో ఆయుధాలు, సెన్సార్ల శ్రేణిని అమర్చబడి ఉంటుంది. ఇది 1,350 టన్నుల బరువున్న ఓడ. వియత్నాంకు దీన్ని బహుమతిగా ఇచ్చిన నేపథ్యంలో దీని స్థానంలో భారతదేశం కొత్త నౌకను రంగంలోకి తీసుకురావాలని యోచిస్తోంది. భారతదేశం, వియత్నాం ఇటీవలి సంవత్సరాలలో తమ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి. రక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి దక్షిణ చైనా సముద్రంలో చైనా కార్యకలాపాలపై భారత్, వియత్నాం దేశాలు ఆగ్రహంగానే ఉన్నాయి. కొన్నాళ్లుగా దక్షిణ చైనా కార్యకలాపాలను వియత్నాం పదే పదే విమర్శిస్తోంది. చైనా దాని సార్వభౌమాధికార హక్కులు, అధికార పరిధిని ఉల్లంఘిస్తోందని పేర్కొంది. వియత్నాం మంత్రి గతనెల భారతదేశ పర్యటన సందర్భంగా రెండుదేశాలు 2009 నాటి తమ సుదీర్ఘ సహకారాన్ని, 2016లో సంతకం చేసిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని ఉదహరించారు. 2030 వరకు విస్తరించే భారతదేశం, వియత్నాం రక్షణ భాగస్వామ్యంపై జాయింట్ విజన్ స్టేట్‌మెంట్‌పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

## యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో స్పెయిన్ అధ్యక్షుడి పర్యటన



**మాడ్రిడ్,జులై 1:** యూరోపియన్ యూనియన్‌కు ఆరునెలలపాటు అధ్యక్ష స్థానం బాధ్యతలు స్వీకరించిన స్పెయిన్‌ప్రధాని పెడ్రో శాంచెజ్ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో శనివారం పర్యటించారు. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతు నిస్తుందని ఆయన ప్రకటించారు. పోలండ్‌నుంచి రైలులో శాంచెజ్ ఉక్రెయిన్ రాజధాని క్యీవ్‌నగరానికి చేరుకున్నారు. ఉక్రెయిన్ పార్లమెంటులో స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకు పెడ్రో శాంచెజ్‌ప్రసంగిస్తారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీతోపాటు ఆయన వివిధ ప్రాంతాల్లోకూడా పర్యటిస్తారు. రెండురోజులముందే ఆయన తాను ఉక్రెయిన్‌పర్యటనకు వెళు తున్నట్లు ప్రకటించారు. బ్రస్సెల్స్‌లోజరిగిన యూరోనేతల సదస్సులోనే పెడ్రో శాంచెజ్ ప్రకటన చేసారు. యూరోపియన్‌యూనియన్‌లోకి ఉక్రెయిన్‌ప్రవేశానికి కూడా సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇదే సరైన చర్య అని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌లోప్రస్తుతం జరుగుతున్న యుద్ధ విరమణ యూరోపియన్ యూనియన్‌కు ఉన్న అత్యధికప్రాధాన్యతల్లో ఒకటని అన్నారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత శాంచెజ్ ఉక్రెయిన్‌లో మూడోసారి పర్యటన చేస్తు న్నారు. ఆదివారం తిరిగి మాడ్రిడ్ చేరుకుంటారు. యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఛార్లెస్ మైఖేల్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్‌ను కూడా కలుసుకుని చర్చలు జరుపుతారు. పోలండ్, హంగరీ దేశాలతో యూరోపియన్‌కూటమికి ఉన్న వలసల వివాదం కూడా తన ప్రెసిడెన్సీలోనే పరిష్కరించేందుకు శాంచెజ్ యోచిస్తున్నారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా యూరోప్ యూనియన్‌లోకి వచ్చే వలసజీవుల బాధ్యత ఆదేశాలే తీసుకోవాలని గత మండలి సమావేశంలోనే తీర్మానిస్తే పోలండ్, హంగరీలు ఇందుకు వ్యతిరేకించాయి. ఈనెల 23వ తేదీనే స్పెయిన్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో స్పెయిన్‌కు రొటేషన్ అధ్యక్షపదవి వచ్చింది. శాంచెజ్ వామపక్ష సంకీర్ణ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కన్సర్వేటివ్ పాలనాయంత్రాంగాన్ని పూర్తిగా మార్చాలని చూస్తోంది. ఈలోపే ఈనెల 17,18 తేదీల్లోబ్రస్సెల్స్‌లో ఈయూ లాటిన్ అమెరికా సదస్సు జరుగుతున్నది. ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ సదస్సులోనే కీలక అంవాలను చర్చించి పరిష్కరించాలనిచూస్తున్నారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల్లో భారీ పెట్టుబడుల అంశం కూడా ప్రస్తావనకు రానుంది. విద్యుత్‌మార్కెట్‌సంస్కరణలకు స్పెయిన్ కూడా మద్దతిస్తోంది. అలాగే సౌరశక్తి, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజెన్ వ్యవస్థలను ప్రోత్సహిస్తోంది.

# వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సాలీనా




# రూ. 6.5 లక్షల కోట్ల వ్యయం

### 17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 1:** వ్యవసాయ రంగంతోపాటు రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లు వ్యయం చేస్తున్నదని ప్రధానమంత్రి మోడీ శనివారం తెలిపారు. రైతులకు తామిచ్చిన వాగ్దానాల గురించి కేంద్రం మాట్లాడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తెస్తున్నదని ఆయన నొక్కిచెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఇక్కడ నిర్వహించిన 17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ప్రసంగించారు. రాజకీయాలకు తావులేకుండా జాతీయ విధానానికి, సామాజిక అంశాలకు వాహకాలుగా మారాలని ప్రధానమంత్రి మోడీ సహకార సంఘాలను కోరారు. తమ కార్యకలాపాల్లో భాగంగా సహకార సంఘాలు అవినీతిరహితంగా, పారదర్శకతకు ఓ నమూనాగా ఉండాలన్నారు. అలాగే డిజిటల్ సాధనాలను పెద్దఎత్తున వాడుకలోకి తేవాలన్నారు. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంపు దిశగా కృషి చేయడం ద్వారా దేశం వంటనూనెల విషయంలో స్వావలంబన మార్పు చెందడానికి కృషి చేయాలని సహకార సంఘాలకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. వ్యవసాయం, సంబంధిత రంగాల్లో కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను మోడీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. మిగతా దేశాలతో పోల్చితే కేంద్రప్రభుత్వం రైతులకు తక్కువ ధరలకే ఎరువులను సరఫరా చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. అలాగే పిఎం కిసాన్ పథకం కింద రైతుల నుంచి ఆహారా ధాన్యాలను పెద్ద ఎత్తున్న కేంద్రం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేసి ఆ సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ చేసిందన్నారు. సగటున, తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతుల సంక్షేమం కోసం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో ప్రతి రైతుకు సాలీనా ఏదో ఒక మార్గంలో దాదాపు రూ. 50 వేలు దక్కేలా ప్రభుత్వం చూస్తుందని ప్రధాని మోడీ అన్నారు. అంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి రైతుకు వివిధ రూపాల్లో దాదాపు రూ. 50వేలు చేకూరేలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. కనీస మద్దతు ధరకు గత తొమ్మిదేళ్లుగా రైతులను నుంచి ధాన్యం సేకరించి కేంద్రం 15 లక్షల కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వగలిగిందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

# మల్టీస్టేట్ కోఆపరేటివ్స్‌లో సంస్కరణలు : అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై1:** బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టంలో సవరణలు పార్లమెంటరీ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసిందని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెడతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సహకార రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 17వ భారత సహకార కాంగ్రెస్ సమావేశాల్లో అమిత్ షా మాట్లాడారు. అమృతకాల్‌లో భాగంగా చైతన్యభారత్ కోసం సహకార శ్రేయస్సు పేరుతో నేషనల్ కోపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ ప్రధాని మోడీ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అది కార్యరూపం దాల్చిందని అమిత్ షా అన్నారు. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ దేశంలో గత 115 ఏళ్లుగా వినిపిస్తూనే ఉంది. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలనేది సహకార రంగంలోని కార్మికుల ప్రధాన డిమాండ్ 2019లో నరేంద్రమోడీ ప్రధాని రెండో సారి ఎన్నికైన తర్వాత ప్రత్యేకంగా సహకార మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు అని అమిత్‌షా పేర్కొన్నారు. రాజ్యాంగపరిధిలో రాష్ట్ర, కేంద్ర హక్కులకు భంగం వాటిల్లకుండా సహకార చట్టంలో ఏకరూపత తీసుకొచ్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. సహకార రంగంలో అవలంభించాల్సిన విధానాలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించడంతో పాటు భారతీయ సహకార ఉద్యమాన్ని భవిష్యత్‌లో ఎలా ముందుకు తీసుకెళ్లాలన్నదానిపై నిర్ణయం తీసుకోవడమే లక్ష్యంగా జులై1,2 తేదీల్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ సహకార సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ సహకార కూటమి ప్రతినిధులు, పలువురు మంత్రులు, ప్రముఖ సంస్థల ప్రతినిధులంతా కలిసి దాదాపు 3,600 మందికిపైగా పాల్గొన్నారు. బహుళరాష్ట్ర సహకార సంఘాల చట్టం 1984 సవరణకు గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ సంఘాలుప్రజాస్వామికంగా జవాబుదారీతనంతో పనిచేసేలా చూడటానికి సహకార ఎన్నికల ప్రాధికార సంఘం ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. సహకార సమాచార అధికారి, అంబుడ్స్‌మన్ నియమాకాలకు అవకాశం దక్కుతుంది. ప్రస్తుతం దేశ మంతటా 1500 ఎంఎస్‌సిఎస్‌లు ఉన్నాయి. భారత్‌లోని ఏ సహకార సంఘమైనా ఏదైనా ఎంఎస్‌సిఎస్‌లో విలీనం కావడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. సహకారరంగం అధికారాలను కేంద్రం గుప్పిట్లోకి తీసుకోవడానికి ఈబిల్లు సహకరిస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.బిల్లులోని అయిదు క్లాజులపై చట్టాలు చేసే అధికారి లోక్‌సభకు లేదు కాబట్టి దాన్ని ఉపసంహరించాలని కాంగ్రెస్ పట్టుపడుతోంది.



## ఒడిశా రైలు ప్రమాదం.. ఇప్పటికీ మార్చురీలోనే 76 మృతదేహాలు

### తాజాగా కీలక అధికారిపై వేటు

**భువనేశ్వర్, జులై 1:** ఒడిశా రైలు ప్రమాదం జరిగి నెలరోజులు కావస్తున్నా, ఇప్పటికీ ఆ దుర్ఘటనలో మృతి చెందిన వారి గుర్తింపు ప్రక్రియ పూర్తి కాలేదు. ఇంకా 76 మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆ భౌతిక కాయాలను భువనేశ్వర్ ఎయిమ్స్‌లో భద్రపరిచినట్లు వెల్లడించారు. బాలేశ్వర్ రైలు ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి 81 మృతదేహాలు భువనేశ్వర్ ఎయిమ్స్‌లోని మార్చురీలో భద్రపరిచాం. వాటి నుంచి నమూనాలను సేకరించి డిఎన్ఎ పరీక్షలను పంపించాం. వాటిలో 29 మృతదేహాలను గుర్తించాం. వాటి కుటుంబసభ్యులకు సమాచారం అందించాం. ఇంకా 52 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

గుర్తించిన వాటిలో ఐదు మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాం అని తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో తాజాగా ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ అర్చనా జోషి కర్ణాటకలోని యెలహంకలోని రైలు చక్రాల ఫ్యాక్టరీకి బదలీ అయ్యారు. ఆమె స్థానంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఆఫీసర్ అనిల్ కుమార్ మిశ్రను రైల్వే బోర్డు నియమించింది.

అంతకుముందు రైల్వే బోర్డు ఈ జోన్ నుంచి అయిదుగురు సీనియర్ జోన్ అధికారులను బదలీ చేసిన విషయం విదితమే.



రైల్వే సీనియర్ పిఆర్ఓగా పని చేసిన షకీల్ అహ్మద్‌కు సత్కరిస్తున్న సిపిఆర్ఓ రాకేష్, సిబ్బంది

# రైల్వే సీనియర్ పిఆర్ఓ షకీల్ అహ్మద్ సేవలు అభినందనీయం: రైల్వే సిపిఆర్ఓ రాకేష్

**గుంతకల్లు రైల్వే, జులై 1 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయంలో సీనియర్ పిఆర్ఓగా పని చేసిన షకీల్ అహ్మద్ సేవలు అభినందనీయమని రైల్వే సిపిఆర్ఓ సిహెచ్.రాకేష్ ప్రశంసించారు. నాలుగు దశాబ్దాలపాటు 1983 నుంచి దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో వివిధ హోదాల్లో పని చేసిన షకీల్ అహ్మద్ ఎక్కడ పని చేసినా వృత్తి పట్ల పూర్తి స్థాయి నిబద్ధతతో, చిత్తశుద్ధితో, అంకిత భావంతో విధులు నిర్వర్తించిన ఆయన పదవి విరమణ గావించారు. ఈ సందర్భంగా రైల్వే సిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో వక్తలు షకీల్ అహ్మద్ దంపతులకు ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. షకీల్ అహ్మద్ గతంలో సిపిఆర్ఓలుగా పనిచేసి ఎం.రాజు, పనబాక కృష్ణయ్య, ఎన్‌వి.రమణారెడ్డి, పనబాక కిష్టయ్య, ఎం.ఉమాశంకం కుమార్, చంద్రిమరాయ్, సిహెచ్.రాకేష్‌లో వద్ద పని చేస్తున్న సమయంలోను, అలాగే 2020 జూన్ నుంచి ఈ ఏడాది జూన్ 25 వరకు రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అధారిటీ (ఆర్ఎల్‌డిఎ) మార్కెటింగ్ విభ్యాగం డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తు ఇటు రైల్వే యజమాన్యానికి, మీడియాకు మధ్య సమన్వయకర్తగా షకీల్ అహ్మద్ తనదైన విశిష్ట శైలిలో సేవలను అందించారని పేర్కొంటూ.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని నెమర వేసుకున్నారు. సమావేశంలో ప్రస్తుత పిఆర్ఓ రాజేష్ పూర్వపు పిఆర్ఓ ఎఫ్ఆర్ మైఖేల్, సిపిఆర్ఐలు శ్రీనివాస్, నాగరాజు, కరుణాకర్, అనిల్ కుమార్ సిపిఆర్ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 9న రాష్ట్ర విఆర్వో అధికారుల సంఘం ఎన్నికలు

## సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, జులై 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఎన్నికలు జులై 9 ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్ ఫిలించాంబర్‌లో నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు వెల్లడించారు. ఈ ఎన్నికలకు అధికారిగా ఆర్.చిరంజీవిరావు, ఎపి సర్వే సంఘం రాష్ట్ర అధ్యక్షులు అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఎపిజిఎ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.సుగుణ, ఎలక్షన్ అబ్జర్వర్‌గా అసిస్టెంట్ రిజిష్టర్ కోపరేషన్ డిపార్ట్‌మెంట్ జి.నాగ సాయి వ్యవహరిస్తారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా విఆర్వో అధికారులు మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి ఎన్నికలు పూర్తిచేసుకుని 9న రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల అనం తరం రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపి ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ కాకర్ల వెంకట రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి.ఆస్కార్‌రావు, ఏపి ఎన్జీవోస్ పశ్చిమ కృష్ణ అధ్యక్షులు వి.విద్యాసాగర్, ఏపి రెవెన్యూ జెఎసి ఛైర్మన్ వాసా దివాకర్, ఏపి రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లాం విద్యాసాగర్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆసక్తి వున్నవారందరూ ఈ ఎన్నికల్లో పాల్గొని రాష్ట్ర విఆర్వోల సంఘం బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు కోరారు.

# రైల్వే ఐఆర్‌పిఎస్ ఉన్నతాధికారుల బదలీలు

## - దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా పి.కిషోర్‌బాబు

**గుంతకల్లు రైల్వే, జులై 1 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలోని వివిధ జోన్‌లలో పని చేస్తున్న పలువురు ఇండియన్ రైల్వే వర్సనల్ సర్వీసు (ఐఆర్‌పిఎస్) క్యాడర్‌కు చెందిన ఉన్నతాధికారులను తాజాగా బదిలీలు చేస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా పని చేస్తున్న రాజీవ్ కిషోర్ రైల్వే బోర్డు మానవ వనరుల విభాగంలో అదనపు సభ్యుడిగా నియమితులు కావడంతో ఆయన స్థానంలో సిపిఓ (గెజిటెడ్)గా నపి చేస్తున్న 1991 బ్యాచ్‌కి చెందిన డైరెక్ట్ ఐఆర్‌పిఎస్ ఉన్నతాధికారి పి.కిషోర్‌బాబును పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ సిపిఓగా నియమించారు. అలాగే ప్రస్తుతం నైరుతీ రైల్వే జోన్‌లో పని చేస్తున్న ఆర్.అయిపూను అదే రైల్వే జోన్‌లోనే పిసిపిఓగా పోస్టింగ్ కల్పించారు. ఆగ్నేయ రైల్వేజోన్‌లో పనిచేస్తున్న మహూవా వర్మను ఆగ్నేయ రైల్వే జోన్ పరిధిలోనే పోస్టింగ్ కల్పించారు. .తెలుగురాష్ట్రాలకు చెందిన కిషోర్‌బాబు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష ద్వారా ఎంపికైన డైరెక్ట్ ఐఆర్‌పిఎస్ అధికారి, సర్వీసు ప్రారంభంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సహాయ పర్సనల్ అధికారి (ట్రాఫిక్)గా తన కెరీర్‌ను ప్రారంభజంచి.. ఇడిపిఎంగానూ, సీనియర్ డిపిఓ హోదాల్లో పనిచేశారు. 2014లో సీనియర్ గ్రేడ్ హోదా పొంది సదరన్ రైల్వే, చెన్నై డివిజన్‌లో అదనపు డిఆర్ఎంగాను, ఉత్తర సరిహద్దు రైల్వే జోన్ సిపి (అడ్మిన్)గా పని చేస్తూ గత ఏడాది జనవరి 17 న దక్షిణమధ్య రైల్వే జోన్‌కు సిపిఓ (గెజిటెడ్)గా బదిలీపై వచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యానికి, కార్మికులకు మధ్య ఏర్పడ్డ వివాదాలకు సంధానకర్తగా వ్యవహరిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో కార్మికుల పక్షాననిలిచే కార్మిక పక్షపాతిగా పేరుగాంచారు.

# ఎపి అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం!

## బిఆర్ఎస్ ఎపిలో బలోపేతం కావాలి

## రాష్ట్ర నాయకుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్



కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జులై 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి టిడిపి,వైసిపి పార్టీలతో సాధ్యం కాదని,తెలంగాణను ఎలాగైతే బంగారు తెలంగాణగా కేసిఆర్ మార్చారో..ఆయన వల్లే ఈ రాష్ట్రం బాగుపడుతుందని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర నాయకుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ అన్నారు.ఈ మేరకు శనివారం ఏపిలో బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బలోపేతం కావాలని కోరుతూ ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్ల పూర్తయింది.గత ఐదేళ్ల టిడిపి పాలనలో,ప్రస్తుత నాలుగేళ్ల వైసిపి పాలనలో ఈ రాష్ట్రం ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు.ఉద్యమ స్ఫూర్తి,అభివృద్ధి నినాదంతో తెలంగాణను సాధించి దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన కేసిఆర్ సమర్థ పాలనతో ఏపి తిరిగి పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆకాంక్షించారు.2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ ఏపిలో మూడవ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కల్లూరు బాలసుబ్రహ్మణ్యం,బెల్లంకొండ నరేష్, జ్ఞానేశ్వరి, సాయికుమార్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనంత వైభవం శాకంబరి దేవి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జులై 1, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాఢ మాస శాకాంబరి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మొదటి రోజైన శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన,



: ఆశీర్వచన మండపంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి శ్రీనివాస రెడ్డి

అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ గావించారు. ఈ పూజాధికాలలో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అలాగే జులై 2 (ఆదివారం) ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని, సోమవారం సాయంత్రం స్వామి అమ్మవార్లు పౌర్ణమి గిరి ప్రదక్షిణలో భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు శనివారం పామర్రు భవానీ బృందం 50 మంది, రత్నకుమారి బృందం 50మంది, రేవతి బృందం 50 మంది, ఇతర బృందాలు మొత్తం 900మంది పైగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించుకున్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.సుజాత, కుటుంబ సభ్యులతో జస్టిస్ సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులతో జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి'లు రాగా ఆలయ అధికారులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయమర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పాత కక్షల కారణంగా రోడ్డుపై నిద్రపోతున్న ఓ వ్యక్తి తలపై బండరాయితో కొట్టి హత్య చేసిన ముద్దాయికి నాంపల్లి నాలుగవ ఎం ఎస్‌జె కోర్టు జీవిత ఖైదు విధించింది. దీనికి సంబంధించిన వివకాలను సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు శనివారం మీడియాకు వెల్లడించారు. 2019 డిసెంబర్ 30వ తేదీన నాంపల్లి బజార్‌ఘాట్‌లో ఒక టైలర్ దుకాణం ఎదుట రోడ్డుపై నిద్రపోతున్న వ్యక్తిని మధ్యాహ్నం 12 గంటల సమయంలో మరో వ్యక్తి తలపై బండరాయితో మో దడంతో అతను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. దీనిపై టైలర్ దుకాణం యజమాని పోలీసులకు సమాచారం అందించాడు. దీనిపై కేసు నమోదు చేసిన నాంపల్లి పో లీసులు విచారణ చేయగా హతుడి పేరు ముబారక్ అలీగా తేలింది. ఇదే సమయంలో ముబాక్ అలీని తలపై మోది హత్య చేసింది మహమ్మద్ ఖాదర్ (46)గా తేలింది. కర్నాటకు చెందిన ఇతను బోరబండలో వుంటూ కూలీగా పనిచేస్తుండే వాడు. ఇతనికి ముబారక్ అలీతో పాత గొడవలు వున్నాయి. ఈ గొడవల కారణంగానే ముబారక్ అలీని హత్య చేయాలని నిర్ణయించి దానిని పక్కాగా అమలు చేశాడు. కాగా ఈ కేసును తీవ్రంగా పరిగణించిన నాటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నిందితుడు మహమ్మద్ ఖాదర్‌ను వెంటనే అరెస్టు చేసి రిమాండుకు తరలించి, స్వల్ప సమయంలోనే కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి ఈ కేసుకు సంబంధించిన వా దోపవాదాలు కోర్టులో జరుగుతున్నాయి. దీనిపై శుక్రవారం నాడు నాలుగవ ఎంఎస్‌జె కోర్టు న్యాయమూర్తి సాయి భూపతి తీర్పు వెలువరిస్తూ ముద్దాయి మహమ్మద్ ఖా దర్‌కు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో పిపిగా శ్రీవాణి వ్యవహరించారు. ప్రస్తుత నాంపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేశారు.

# 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలి

## 152మందిపై కేసులు ఎత్తివేయాలి

## నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.హరగోపాల్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌర ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతూ, ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి నిర్బంధ చట్టాలను ప్రభుత్వాలు ఎడాపెడిగా ఉపయోగిస్తున్నాయని నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.జి.హరగోపాల్ అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, విమలక్క తది తరులతోపాటు వివిధ పౌర సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తాడ్వాయి కేసులో ఆరుగురిపై మాత్రమే 'ఉపా' కేసు ఎత్తివేశారని, మిగితా వారిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజాసంఘాల నాయకులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసి 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం లభించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగ పరిధిలో పనిచేసే వ్యక్తులను, సంస్థలను ఇబ్బంది పెట్టేందుకు 'చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం'



'ఉపా'ను పనిముట్టుగా వాడుతు న్నార న్నారు. ప్రజాసంఘాలు, హక్కుల సంఘాల కార్యకర్తలపై అక్రమ కేసుల బనా యించి, జైలుకు పంపుతూ తీవ్రభయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజా స్వామ్యబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రొఫెసర్లు, లాయర్లు, టీచర్లు, విద్యార్థులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, యువతపై విచక్షణారహితంగా అక్రమ కేసులు బనాయించడం నిత్యకృత్యమై పోయిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామిక వాతా వరణం వస్తుందని తాము ఆశించామని ఉమ్మడి రాష్ట్రంలో కూడా అమలు కానీ నిర్బంధ విధానాలు నేడు అమలు పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎం. రాఘవాచారి, కె.రవిచందర్, ప్రొఫెసర్ పద్మజాషా, నారాయణ0రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఖజానా ఆదాయం రూ.31,699 కోట్లు

## వ్యయం రూ. 28,171 కోట్లు..

## గతంలోకంటే పెరిగిన పన్నుల రాబడి

## తొలి రెండునెలల్లో ఆర్థిక పరిస్థితి ఆశాజనకం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఖజానా మిగులు దిశగా వెళుతోంది. గతం కంటే పన్నుల రాబడి పెరిగినా, అదే సమయంలో ఖర్చు కూడా పెరిగింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంది. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం ఏప్రిల్, మే నెలలకు సంబంధించి రాష్ట్ర సర్కార్‌కు వివిధ మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం 31 వేల 699 కోట్ల రూపాయలు కాగా, వ్యయం మాత్రం 28 వేల కోట్ల రూపాయలుగా ఉంది. ఈ లెక్కన ఆదాయం, వ్యయానికి మధ్య 3 వేల 528 కోట్ల రూపాయల మేర మిగులు ఏర్పడింది. పన్నుల ఆదాయం గణనీయంగా పెరగడంతో ఖజానా మిగులులో కొనసాగుతోంది. 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో పన్నుల రూపేణా 1 లక్షా 52 వేల 499 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం లెక్కవేసింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో పన్నుల ఆదాయం కింద 20 వేల 97 కోట్ల రూపాయలు ఖజానాకు చేరాయి. అలాగే జీఎస్టీ ద్వారా 7 వేల 430 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుండి 2 వేల 358 రూపాయలు, అమ్మకం పన్నుల నుండి 4 వేల 802 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల ద్వారా 2 వేల 683 కోట్ల రూపాయల మేర సమకూరాయి. అలాగే కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 1 వెయ్యి 494 కోట్ల రూపాయలు, ఇతర పన్నుల కింద మరో 1 వెయ్యి 327 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. ఇలా అన్ని రకాల పన్నుల ద్వారా ఏప్రిల్ నెలలో రాష్ట్ర ఖజానాకు 9 వేల 698 కోట్ల రూపాయలు రాగా, మే నెలలో అది 10 వేల 399 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇక పన్నేతర ఆదాయానికి వస్తే రెండు నెలల్లో 891 కోట్ల రూపాయల మేర పన్నేతర ఆదాయం వచ్చింది. గ్రాంట్ల రూపంలో 438 కోట్ల రూపాయలు ఇలా అన్ని రకాలుగాను ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్ర ప్రభుత్వానికి 22 వేల 427 కోట్ల రూపాయలు సమకూరాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 9 వేల 266 కోట్ల రూపాయలను రుణాల ద్వారా సమీకరించుకుంది. తద్వారా మే నెలాఖరు వరకూ ఖజానాకు మొత్తం 31 వేల 699 కోట్ల రూపాయలు చేరాయి. ఇలా బడ్జెట్‌లో అంచనా వేసిన అన్ని రకాల రెవెన్యూ రాబడి 2 లక్షల 16 వేల 566 కోట్ల రూపాయల్లో ఇది 10 శాతానికి పైగా నమోదైంది. ఇక వ్యయం విషయానికి వస్తే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో 2 లక్షల 49 వేల 209 కోట్ల రూపాయలుగా పేర్కొనగా, తొలి రెండు నెలలో ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు 11 శాతం చొప్పున 28 వేల 171 కోట్ల రూపాయలుగా ఉంది. ఇందులో రెవెన్యూ వ్యయం 21 వేల 385 కోట్ల రూపాయలు కాగా, మూలధన వ్యయం 6 వేల 785 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ వ్యయంలో సాధారణ రంగంపై 8 వేల 379 కోట్ల రూపాయలు, సామాజిక రంగంపై 10 వేల 516 కోట్ల రూపాయు, ఆర్థిక రంగంపై 9 వేల 275 కోట్ల రూపాయలను వ్యయం చేసింది. ఈ ఖర్చులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల నిమిత్తం 6 వేల 784 కోట్ల రూపాయలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ కింద మరో 2 వేల 779 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. అలాగే తీసుకున్న రుణాలకు కిస్తీలు, వాటికి వడ్డీలు కింద 3 వేల 205 కోట్ల రూపాయలు, విద్యుత్ తదితర రాయితీలకు గాను 1 వెయ్యి 923 కోట్ల రూపాయలను వ్యయం చేసింది.

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కర్ణాటక మంత్రి, ఎఐసిసి తెలంగాణ మాజీ ఇన్‌చార్జి సెక్రటరీ బోసురాజు మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం నగరానికి వచ్చిన ఆయన జుబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసానికి వచ్చారు. ఈసందర్భంగా బోజురాజుకు రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. మంత్రిగా తొలిసారి ఇంటికి వచ్చిన బోజురాజను శాలువతో సత్కరించారు. ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఉన్నారు.

# విపత్తు స్పందన నిధి కింద రూ.6,194 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర విపత్తు స్పందన నిధి (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్)) కింద తెలంగాణతో సహా దేశంలోని 19 రాష్ట్రాలకు 6,194.40 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1,209.60 కోట్ల రూపాయలను కేంద్రం వాటా కింద నాలుగు రాష్ట్రలైన తెలంగాణ, చత్తీస్‌గఢ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్‌కు మంజూరు చేసింది. మిగిలిన 4,984.80 కోట్ల రూపాయలను ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాలకు విడుదల చేసింది. వీటిలో ఎపితో పాటు, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, బీహార్, గోవా, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, పంజాబ్, తమిళనాడు, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు ఉన్నాయి.

### బెంగళూరు, విజయవాడకు టికెట్లలో 10 శాతం రాయితీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** బెంగళూరు, విజయవాడ రూట్లలో టికెట్‌పై 10 శాతం రాయితీ కల్పించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ముందస్తు రిజర్వేషన్ సదుపాయం ఉన్న సర్వీసుల్లో ఈ రాయితీ వర్తిసుందని సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ రెండు మార్గాల్లో రాను, పోను రిజర్వేషన్ చేసుకుంటే తిరుగు ప్రయాణంపై ఈ రాయితీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది.

# ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చలేదు

- మోడీ ఎందుకు సారీ చెప్పాలి?
- బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి కెటిఆర్ మతిస్థిమితం కోల్పో యా రని, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని రాజకీయాలు మాట్లాడుతున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలం గాణకు మోడీ సారీ చెప్పాలని మంత్రి కెటిఆర్ అర్థం లేకుండా మాట్లాడు తున్నారంటూ మండిపడ్డారు. విభజన హామీలను మీటింగ్‌కు హాజరుకాకుండా దుమ్మొ కొట్టింది, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనిది కెసిఆర్ అన్నారు. ఇందుకు తెలంగాణ సమాజానికి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సారీ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఉచితంగా ఇస్తానని, ఇండ్లు లేని వారందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని హామీలు ఇచ్చి అమలు చేయనందుకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రజలకు బిఆర్ఎస్ షాక్ ఇచ్చారని, రాబోయే ఎన్నికల్లో మరో షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు.



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

### కాళేశ్వరం అవినీతిపై కేంద్రం విచారణకు ఆదేశించాలి: బిజెపి నేత గూడూరు

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంపై కాగ్ వెల్లడించిన వివరాలపై విచారణకు ఆదేశించాలని బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి కేంద్రాన్ని కోరారు. గత కొన్ని నెలలుగా ఈ ప్రాజెక్టుపై అధ్యయనం చేసిన కాగ్ ప్రాజెక్టు అమలులో తీవ్ర అవకతవకలు జరిగాయని, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసిందన్నారు. శనివారం ఈ మేరకు ఒకన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక నుంచి తప్పుకుందని, నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయి, వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని కాగ్ పేర్కొందన్నారు. కాగ్ పరిశీలన ప్రకారం రాబోయే సంవత్సరాలలో కాళేశ్వర ప్రాజెక్టు రాష్ట్రానికి ఐరావతంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డిపిఆర్ ఆధారంగా కేంద్రం రూ.81,911కోట్ల వ్యయానికి అనుమతి ఇవ్వగా తాజా అంచనాల ప్రకారం ఖర్చు రూ.1.49కోట్లు దాటిందన్నారు. ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియోపై రాష్ట్ర ప్రభుత్వం కూడా అబద్ధం చెప్పిందన్నారు. ఒక రూపాయికి కాస్ట్ బెనిఫిట్ రేషియో 1.81గా ఉంటుందని పేర్కొన్నారు. అయితే అది ఒక్కో రూపాయి 0.52గా ఉందన్నారు. 163 టిఎంసిల నీటితో ప్రాజెక్టు కింద రెండు పంటలకు నీరు ఇవ్వవచ్చని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. అయితే ఈ నీరు ఖరీఫ్ సీజన్‌కు మాత్రమే సాగునీటి సౌకర్యం కల్పిస్తుందని కాగ్ గుర్తించిందన్నారు. రాష్ట్రంలో సమర్థ దర్యాప్తు సంస్థ లేనందున కేంద్రం రంగంలోకి దిగాలన్నారు.

# 25 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు అవకాశం

## ఇప్పటివరకు ప్రభుత్వ కాలేజీల్లో 44వేల అడ్మిషన్లు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్, గురుకుల, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టడానికి ఈ నెల 25 వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ మే 15 నుంచి ప్రారంభమైంది. అయితే మే నెలాఖరు వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు కొనసాగాయి. జూన్ 1 నుంచి కాలేజీలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వ కాలేల్లో చేరే లోపే ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్లను పూర్తి చేసుకొని క్లాసులను ప్రారంభించాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 423 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 44 వేల మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఒకేసారి లాగిన్ ఐడీలు ఇవ్వడంతో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో చేరిన విద్యార్థుల వివరాలను వెంటనే ఇంటర్ బోర్డుకు పంపించామని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు చెప్పి వారిని అక్కడి నుంచి రాకుండా చేశాయి. గతంలో ఇలా కాకుండా ప్రభుత్వ కాలేజీలకు ముందుగా లాగిన్ ఐడీలు ఇచ్చిన తరువాత ప్రైవేటు కాలేజీలకు ఇచ్చేవారు. ఈసారి ముందుగానే ఇవ్వడంతో ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటి వరకు నెలరోజుల్లో 44వేల అడ్మిషన్లు మాత్రమే అయ్యాయి. గత ఏడాదిలో సుమారు లక్ష మంది వరకు అడ్మిషన్లు కాగా.. వారిలో సుమారు 15వేల నుంచి 20వేల మంది ప్రభుత్వ కాలేజీల నుంచి ప్రైవేటు కాలేజీలకు వెళ్లారు.

### తెలంగాణ బతుకమ్మ చీరెలకు రూ.351.52 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** బతుకమ్మ చీరల నిమిత్తం తెలంగాణ సర్కార్ 351.52 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో బతుకమ్మ పండగకు రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలను ప్రతిపాదించింది.

# ఆధ్యాత్మికకతతోనే మానసిక ప్రశాంతత

**- ఆధ్యాత్మిక వేత్త చిన్న అయ్యగారు**



**పొన్నూరు, జూలై 1, ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతత దొరుకుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీనివాస నృసింహ తాతాచార్యులు(చిన్న అయ్యగారు) అన్నారు. ఆపదోద్ధారక శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది వ్యాఖ్యాతలు వారి అమూల్యమైన సందేశాల ద్వారా సమాజాన్ని చైతన్య పరుస్తున్నారన్నారు. వారిలో నంద్యాలకు చెందిన దీవి హయగ్రీవాచార్యులు ఒకరన్నారు. హయగ్రీవాచార్యులు తిరుమల, శ్రీశైలం, అహోబిలం, మహానంది, తదితర పుణ్యక్షేత్రాలలో ఉత్సవాలసందర్భంగా వ్యాఖ్యాతగా వ్యవహరించారన్నారు. ఆపదోద్ధారక కోదండరామాలయం ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంలో శ్రీరామ చరితాన్ని కళ్ళకు కట్టినట్లు తమ ఉపన్యాసం మూలంగా తెలియజేశారన్నారు. నిరాఘాటంగా, తన వాగ్దాటి ద్వారా ఎందరో భక్తుల మన్ననలు అందుకొన్నారన్నారు. అదే విధంగా డాక్టర్ మృదయనాథ్‌ను, ప్రత్యేక వ్యాఖ్యాతగా వచ్చిన ఎస్ఏటి ఆచార్యను సత్కరించారు. అదే విధంగా యాజీకస్వామి బృందావనం ఆదిత్య నృసింహాచార్యులును సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో క్రియాశిల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

**దాచేపల్లి, జులై 1, ప్రభాతవార్త:** భారత కమ్యూనిష్టుపార్టీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరుగుతున్న క్రియాశిల కార్యకర్తల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు నారాయణపురంలోని మందపాటి నాగిరెడ్డి కళ్యాణ మండపంలో శనివారం ప్రారంభమైనవి. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పాల్గోని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ



విన్యాసాలపై పార్టీలకు సరైన బుద్ధి చెబుదామని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నేడు దేశంలో చవురు ధర తగ్గిపోయినా గ్యాస్, పెట్రోల్, డీజిల్ అమాంతం ఆకాశాన్ని అంటుతున్నాయని సమాన్య ప్రజలు ఎలా జీవించాలో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో వున్న పార్టీలకు వెన్నుముక లేదని పూర్తిగా కేంద్రానికి సాగిల పడుతున్నాయని ప్రజలపై భారాలు మొపుతున్నా తమకేమి పట్టనట్లు ఒకరి మీద ఒకరు వ్యక్తిగత విమర్శలు, దాడులు చేసుకుంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యాక్రమంలో ఎఐటియూసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు, ఏఐటియూసి రాష్ట్ర గౌరవఅధ్యక్షులు వి. రాధాకృష్ణ, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి గని, సిపిఐ సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, జిల్లా సహాయ కార్యదిర్శి కాసా రాంబాబు, గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మాచర్ల నియోజకవర్గ కార ్యదర్శి శ్రీనివాసరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కొమెరా వెంకట్రావ్, ఏఐటియూసి సీనియర్ నాయకులు వేముల వెంకటరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు తెలనాకుల సత్యన్నారాయణ, బుర్రి కృష్ణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే లక్షమే జగనన్న సురక్ష పథకం



**పిడుగురాళ్ళ, జులై 1, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే లక్షమే జగనన్న సురక్ష పథకమని గురజాల శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి అన్నారు. పిడుగురాళ్ళ మున్సిపాలిటీ పరిధిలో గాంధీ నగర్ 1 2వ సచివాలయంలో జరుగుతున్న సురక్ష కార్యాక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత వున్నా ప్రభుత్వ పథకాలకు రూరంగా వున్న వారిని గుర్తించి సంక్షమ పథకాలను అందించేందుకు జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున ్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమాలు నాలుగు వారాల పాటు నిర్వహించన్నుట్లు ప్రతి ఇక్కరూ ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో సచివాలయ సిబ్బంది వైపిపి నేతులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమం..గ్రామాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి**

**కొల్లిపర, జూలై 1 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం..గ్రామాభివృద్ధే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపరలో రూ.11 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణానికి కృష్ణారెడ్డి స్థానిక నేతలతొ కలసి వంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలకు సుమారు రూ.60



లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందని చెబుతూ త్వరలో ఆ నిధులతో నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలియజేసారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కొమ్మారెడ్డి లక్ష్మీ, సచివాలయం కన్వినర్ అవుతు సాంబిరెడ్డి, నాయకులు జొన్నల అమ్మిరెడ్డి, భీమవరపు సీతారామిరెడ్డి, గుదిబండి నాగిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, అవుతు పోతిరెడ్డి, పిల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం..అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర, జూలై 1 ప్రభాతవార్త:** ప్రభుత్వం సంక్షేమాన్ని..అభివృద్ధిని రెండు కళ్ళు బావిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నవరం, బొమ్ముమవానిపాలెం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి నాగశేఖర్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం



అన్నారు. 11 రకాల సర్వీసులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం ఎంపిపి భీమవరపు పద్మావతి, తహాశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ చంద్రమోహన్, సర్పంచ్‌లు కొల్లి రజని, తాతా శ్రీలక్ష్మిలు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో ఏడిప వెంకట్రావు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపిఆర్‌డి పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి, నాయకులు బొమ్ము శ్రీనివాసరెడ్డి, అవుతు శేఖర్‌రెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, జొన్నల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి ఆధ్వర్యంలో వైద్యుల ఆడిటర్స్ దినోత్సవ వేడుకలు



**సత్తెనపల్లి, జూలై 1 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు వైద్యులకు, ఒక ఆడిటర్‌కు చిరు సత్కారం చేశారు. డాక్టర్ యక్కల సుధాకర్, డాక్టర్ డిఏ సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు. న్యాయవాది సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండి సుదీర్ఘకాలంగా వైద్యసేవలను అందించడం ఎంతో సంతోషమన్నారు. అదే విధంగా ప్రేమ్‌చంద్‌ను అభినందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావు, అన్నం కృష్ణ, కొత్తూరి హరిమణికంఠ, భరత్, హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్‌డే సెలబ్రేషన్స్

**సత్తెనపల్లి, జూలై 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను శనివారం నిర్వహించారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ కొత్త రామకృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టర్ షకీలాశ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలలో ఎంతో మార్పు




వచ్చిందన్నారు. చల్లా నాగరాజారెడ్డి మాట్లాడుతూ కార్డియాలజీకి సంబంధించి అవసరమైన ఉచిత సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ సొంత ఊరుకు సేవ చేసేందుకు అవకాశం రావడం వరమన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజలకు అందించేందుకు కొత్త మార్పులను తీసుకువచ్చిందని తెలియజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుజాత, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేట నెల రోజుల పాటు నిషేధం

**అమరావతి, జూలై 1 ప్రభాతవార్త :** నదీ పరివాహక ప్రాంతంలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేట నిషేధమని మత్స్యశాఖ పర్యవేక్షణ అధికారి భాగ్యలత తెలిపారు. జలాశయంలో మత్స్య సంపద అభివృద్ధి కోసం చేపల సంతానోత్పత్తి కాలంగా భావించి ప్రభుత్వం మత్స్యకారులను కృష్ణానదిలో వేటకు వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఎంపీడీవో సమక్షంలో వివరాలను తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

# పెదకూరపాడులో వేద మెడికల్ కాలేజ్ ఏర్పాటు



**పెదకూరపాడు, జూలై 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పారా మెడికల్ కళాశాలకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. పారా మెడికల్ బోర్డు కార్యదర్శి డాక్టర్ స్వరాజ్‌లక్ష్మి చేతుల మీదుగా అనుమతి పత్రాన్ని రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని విద్యార్థులు పెదకూరపాడులో ఏర్పాటు చేసిన వేద మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రభావతి మాట్లాడుతూ ఇంటర్ అర్హతతో వివిధ కోర్సుల ఉన్నాయని ప్రభుత్వ మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# జెసిఎస్ కన్వీనర్‌గా మాగులూరి



**పెదకూరపాడు, జూలై 1 ప్రభాతవార్త :** జగనన్న సచివాలయ సారధుల కన్వీనర్‌గా పెదకూరపాడు మండలం హుస్సేన్‌నగరం సర్పంచ్ మాగులూరి అనీల్‌కుమార్‌కు వైకాపా కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మాగులూరి అనీల్‌కుమార్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాలను సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్తున్నానన్నారు. సాంకేతిక లోపాలతో సంక్షేమ పథకాలు అందరివారు జగనన్న సురక్ష గ్రామ సభలలో పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాల్లో రాష్ట్రంలోనే ముందుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన మండల వైకాపా పార్టీ నాయకులు ఎమ్మెల్యే శంకరరావుకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మతాలను రెచ్చగొట్టడానికే తెరపైకి ఉమ్మడి పౌరస్మృతి

**ఎన్నికల్లో లబ్ధి కోసం ప్రధాని కుట్ర**

**సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి పౌర స్మృతిని ప్రధాని నరేంద్ర మోడీ తెరపైకి తీసుకొచ్చి మతాలను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి పౌర స్మృతి, జీఎస్టీని వ్యతిరేకించిన మోడీ.. ప్రధానమంత్రి అయ్యాక ఆ రెండింటిని సమర్థిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్రం కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు సమీస్తున్న ప్రస్తుత తరుణంలో ఉమ్మడి పౌర స్మృతిని ముందుకు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఒక దేశంలో రెండు చట్టాలు ఎలా ఉంటాయని వారు వాదనలు తీసుకువస్తున్నారని, దేశం ఎలా ఆవిర్భవించదనే విషయం వారికి తెలియదన్నారు. అన్ని కులాలు, మతాలు, ఆసేతు హిమాచలం వరకు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు దేశ స్వాతంత్ర్యం కోసం ఐక్యంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బీజేపీ పాల్గొనలేదని వారు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. అలాంటి కుట్రలు చేస్తేనే కర్ణాటక ఎన్నికల్లో శృంగభంగం జరిగిందని నారాయణ గుర్తు చేశారు. దేశం నాశనమైన పరవాలేదు కానీ కామన్ సివిల్ కోడ్ తెస్తామంటున్నారని విమర్శించారు.

### 2004 నాటి ఉద్యోగులకు పాత పెన్షన్‌ను

### అమలు చేయాలి: సిఎంకు సిపిఐ కూనంనేని లేఖ

2004కు ముందు ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు విడుదలై ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారందరికీ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శనివారం లేఖ రాశారు. 2004 నుంచి దేశంలో నూతన పెన్షన్ విధానంలో భాగం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.9.2004 నుంచి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్) అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను బలవంతంగా ఈ పెన్షన్ విధానంలోకి తీసుకొచ్చిందని.. కాబట్టి 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఆ తరువాత నియామకాలు జరిగిన వారందరికీ పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని కోరారు.

# విద్యుత్ బిల్లు కట్టమన్నందుకు లైన్‌మన్‌పై పెట్రోల్‌పోసి హత్యాయత్నం

**గజ్వేల్, జులై 1, ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లు కట్టలేదని కనెక్షన్ తొలగించేందుకు లైన్‌మెన్ కరెంటు స్తంభం ఎక్కడంతో ఇంటి యజమాని పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం వద్దకువెళ్లి బాటిల్‌లో పెట్రోల్ తీసుకొని లైన్‌మన్‌పై పోసి నిప్పంటించే ప్రయత్నం చేశాడు. గజ్వేల్ సిఐ వీరప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వవార్డు క్యాసారంలో మూడు సంవత్సరాల నుండి నాంపల్లి నరేష్ విద్యుత్ లైన్‌మన్‌గా విధులు నిర్వహి స్తున్నారు. శనివారం ఉదయం క్యాసారంలో విద్యుత్ బిల్లుల వసూళ్లకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చాకలి కరుణాకర్ ఇంటి వద్దకు వెళ్లి గత రెండు నెలల నుండి బిల్లు కట్టలేదని, బిల్లు కట్టకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని లైన్‌మన్ నరేష్ తెలిపారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగగా లైన్‌మన్ నరేష్ అక్కడే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి కనెక్షన్ తొలగించే ప్రయత్నం చేశాడు. దీంతో వినియోగ దారుడు కరుణాకర్ అక్కడే ఉన్న ద్విచక్ర వాహనం నుండి పెట్రోల్‌ను బాటిల్‌లోకి తీసుకొని లైన్‌మన్ నరేష్‌పైపోసి నిప్పంటించే ప్రయత్నం చేయగా కరుణాకర్ భార్య అడ్డుపడి ఆపడంతో పెద్దప్రమాదం తప్పినట్లు సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కరు ణాకర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

# సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగాన్ని ప్రోత్సహించాలి

**● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగాన్ని ప్రోత్సాహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కర్బన ఉద్గార తీవ్రత తగ్గింపు, సాంప్రదాయేతర ఇంధన శక్తి రంగాన్ని ప్రోత్సాహించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధనం సంచిత సామర్థ్యం 6335 మెగావాట్లుగా ఉందన్నారు. ఇంధన మిశ్రమంలో పునరుత్పాదకాలను అవలంబిస్తున్న రాష్ట్రాలలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. 2023లో పునరుత్పాదక ఇంధన స్వీకరణ 9.8శాతం ఉందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 14.1శాతానికి పెరిగిందన్నారు. వ్యవస్థాపక సామర్థ్యం పరంగా పునరుత్పాదక నీశక్తివాటా దాదాపు 25శాతం ఉందని ఇంధన పొదుపు చర్యలను అవలంబించడంలో తెలంగాణ రాష్ట్ర అగ్రగామిగా ఉందని, ఈ రంగాన్ని ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం టిఎస్‌రెడ్‌కోకి భూములు అందించడానికి గ్రామం, మండలాల వారీగా స్థలాలను గుర్తించి నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని టిఎస్‌రెడ్‌కో ఎండిని ఆదేశించారు. కెలంగాణ రాష్ట్ర సోలో్ పాలసీ 2015 నప్రమోషన్ ప్రయోజనాలతో 2015లో జారీ చేయబడిందని ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ సిస్టంలను టిఎస్‌రెడ్‌కో ద్వారా తప్పని సరిగా అమర్చాలన్నారు. అని ప్రభుత్వ శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీచేయాలన్నారు. గృహాలకు సోలార్ రూఫ్‌టాప్‌లను తప్పనిసరిగా చేయడానికి సూచనలు జారీచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రహదారులు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, పంచా యతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రవాణాశాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, టిఎస్‌రెడ్‌కో ఎండి జానయ్యలు పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్షలో సెల్‌ఫోన్‌తో పట్టుబడిన అభ్యర్థి

**చెప్పుల్లో దాచుకుని పరీక్షకు హాజరు!**

**హైదరాబాద్ (సైదాబాద్), జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో శనివార ం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో ఓ అభ్యర్థి సెల్‌ఫోన్‌తో పట్టుబడ్డాడు. చెప్పుల్లో సోల్‌ఫోన్ దాచుకుని పరీక్షకు హాజరయ్యాడు. వరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం చంపాపేట మారుతీనగర్‌లోని సక్సెస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో అ ంబర్‌పేట గోల్నాకకు చెందిన కె.రాజేష్(34) అనే అభ్యర్థి గ్రూపు-4 పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష ప్రారంభమైన పది నిమిషాలకే గదిలోని ఇన్విజిలేటర్‌కు అనుమానం వచ్చి రాజేష్‌ను గమనించగా అతని వద్ద సెల్‌ఫోన్ కనిపించింది. దీంతో వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ సరితకు సమాచారం అందించగా, ఆమె ఐఎస్ సదన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పరీక్షా కేంద్రానికి చేరుకుని రాజేష్‌ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాజేష్‌పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

**సిబ్బంది నిర్లక్ష్యం..**గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని అధికా రులు పేర్కొన్నప్పటికీ పరీక్షా కేంద్రాల వద్ద మాత్రం సిబ్బంది నిర్లక్ష్యం కనిపించింది. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోని గదుల్లోకి అనుమతించాల్సి ఉండగా పరీక్ష రాసే గదిలోకి సెల్‌ఫోన్‌ను చెప్పుల్లో దాచుకుని తీసుకువెళ్తున్నా సిబ్బంది పట్టించుకోలేదా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.

# వివక్ష చూపితే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం

**● బిసి విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి : ఎంపి ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 1, ప్రభాతవార్త:** బి.సి విద్యార్థుల పట్ల వివక్షచూపితే ప్రభుత్వాన్ని కూల్చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. కాలేజీ కోర్సులు చదివే బి.సి విద్యార్థులకు పూర్తి ఫీజుల స్కీంను పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.5వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెష్ చార్జీలు పెంచడంతో పాటు బి.సి కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమభవనాన్ని వేలాది మంది విద్యార్థులతో కలిసి ముట్ట డించారు.



ఈ సందర్భంగా ధర్నాకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లా డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సి విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తుందన్నారు. బి.సిల ఆగ్రహానికి ప్రభుత్వం గురైతే మనుగడ కష్టమన్నారు. 2008లో బి.సి సంక్షేమ సంఘం పోరాడి ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీమ్ పెట్టించినప్పుడు కాలేజీ కోర్సుల మొత్తం ఫీజులను మంజూరు చేసే విధంగా ప్రభుత్వం జి.ఓ.నెం 18 జారీ చేసిందని గుర్తు చేసి, 2013 వరకు పూర్తి ఫీజులు మంజూరు చేసిందన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, యం.బి.ఎ, యం.సి.ఎ, పి.జి, డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తంతో పాటు ట్యూషన్, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం భరించేదన్నారు. 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు పరిమితులు విధిస్తూ ఇంజనీరింగ్‌కు 35 వేలు మాత్రమే మంజూరు చేస్తామని చెప్పడంతో పాటు ఇతర కోర్సులకు పరిమితి విధిస్తూ జి.ఓ.లో మార్పులు చేయడం తగదన్నారు. ఇంటర్, డిగ్రీ, పి.జి విద్యార్థులకు ఫీజులు పెంచడంతో బి.సి విద్యార్థులు ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 295 బి.సి కాలేజీ హాస్టళ్లకు, 321 బి.సి గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేకపోవడం బి.సిల పట్ల వివక్ష చూపడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బి.సిల పట్ల చూపి స్తున్న వివక్ష ఇలానే కొనసాగితే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ ముట్టడిలో బి.సి సంఘం రాష్ట్ర నాయకులు నీల వెంకటేష్, ఎర్ర సత్యం, బి.సి వెంకయ్య, సాయిగౌడ్, మల్లేష్, భాస్కర్, అనీల్, చంద్రశేఖర్, సాయి, వెంకట్, రాహులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతి వృత్తులకు సిఎం కెసిఆర్ చేయూత

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 1, ప్రభాతవార్త:** గ్రామీణ వ్యవస్థను అన్ని రకాలుగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఎన్నడూ లేనివిధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం వివిద చేతి వృత్తులకు చెందిన చైర్మన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో పాటు ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, టెక్స్‌టైల్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ గూడూరి ప్రవీన్‌నేతలు పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సహకారం ఫలితంగా రాష్ట్రంలో లక్షలాది మంది చేతివృత్తుల ప్రజలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను అబ్ధిదారులకు సరైనరీతిలో అందే విధంగా వృత్తి కులాలకు చెందిన కార్పొరేషన్లు, ఫెడరేషన్‌లు తమ వంతు కృషి చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన తరగతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, వాటి ఫలితంగా అనుభవంలోకి వస్తున్న ఫలితాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# స్కాట్లాండ్‌చేతిలో విండీస్ ఓటమి

## క్వాలిఫయర్స్‌లోనే ఇంటిబాట పట్టిన మాజీ ఛాంపియన్



**హరారే:** రెండుసార్లు ప్రపంచకప్ విజేతగా నిలిచిన ఒకప్పటి మేటిజట్టు వెస్టిండీస్‌కు ఘోరమైన పరాభవం ఎదురయింది. క్వాలిఫయర్స్‌లోనే ఇంటిబాటపట్టింది. పసికూన స్కాట్లాండ్‌చేతిలో చిత్తుగా అవమానకరమైన రీతిలో ఓటమి పాలయి టోర్నీనుంచే నిష్క్రమించింది. ఇక వెస్టిండీస్ నిష్క్రమణతో సూపర్‌సిక్సెస్‌లో ఇప్పటికే చరో విజయం సాధించిన జింబాబ్వే, శ్రీలంకకు టాప్10లో నిలిచేందుకు మార్గం ఏర్పడింది. ఒకప్పుడు క్రికెట్‌లో ఒక వెలుగు వెలిగిన విండీస్ స్కాట్లాండ్‌చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓడి అభిమానులకు షాక్ ఇచ్చింది. వన్డే ప్రపంచకప్ 2023 ఆతిథ్య టీమిండియా సహా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు మెగా ఈవెంట్‌కు నేరుగా అర్హత సాధిస్తున్నాయి. ఎనిమిదిజట్లతో క్వాలిఫయర్స్‌లో సూపర్‌సిక్సెస్ దశలో టాప్2లో నిలిచిన టీమ్‌లు వరల్డ్‌కప్ టోర్నీలో ఆడతాయి. ఇందుకోసం జింబాబ్వే వేదికగా శ్రీలంక, వెస్టిండీస్‌తోపాటు అసోసియేట్ దేశాలు తలపడగా గ్రూప్ ఏనుంచి జింబాబ్వే, నెదర్లాండ్స్, వెస్టిండీస్, గ్రూప్‌నుంచి శ్రీలంక, స్కాట్లాండ్, ఒమన్ సూపర్‌సిక్స్‌కు చేరాయి. జింబాబ్వే, ఒమన్‌జట్టును, శ్రీలంక నెదర్లాండ్స్‌ఉ ఓడించి వరల్డ్‌కప్ ఈవెంట్‌కు అర్హత సాధించేక్రమంలో అడుగుముందుకేసాయి. మూడుమ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన విండీస్ తొలిమ్యాచ్‌లోనే స్కాట్లాండ్ వంటి పసికూనచేతిలో ఓడటం వెస్టిండీస్ చెత్త ఆట తీరుకు అద్దం పడుతోంది.

గ్రూప్‌దశలో నెదర్లాండ్స్‌చేతిలోకూడా విండీస్ చిత్తయింది. స్కాట్లాండ్ టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 43.5 ఓవర్లకే కుప్పకూలింది. స్కాటిష్ బౌలర్ల విజృంభణతో 181 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో జేసన్ హోల్డర్ 45పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. లక్ష్య సాధనలో స్కాట్లాండ్ ఓపెనర్ క్రిస్టఫర్ మెక్‌బ్రిడ్ డకౌట్ కావడంతో ఆదిలోనే తడబడింది. అయితే మరో ఓపెనర్ వికెట్ కీపర్ బ్యాటర్ మాథ్యూక్రాస్ అద్భుతంగా ఆడాడు.

74 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రాండన్ మెకహనఉలెన్ 69 పరుగులుసాధించి జట్టు విజయంలో కీలకంగా నిలిచి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా సాధించాడు.



## పాక్ జట్టుకోసం భారత్‌కు
# పాక్ సెక్యూరిటీ టీమ్!

**కరాచి:** వన్డే వరల్డ్‌కప్‌కోసం తమ జట్టునుపంపాలా వద్దా అన్న సందేహంతో పాకిస్థాన్ ఉంది. దీనికోసం ముందుగా ఒక సెక్యూరిటీ బృందాన్ని భారత్‌కు పంపించాలని పాక్‌ప్రభుత్వం నిర్ణయించింది భారత్‌లో పాక్ మ్యాచ్‌లున్న నగరాల్లో ఈసెక్యూరిటీ బృందం ముందుగా పర్యటించి భద్రతా చర్యలను పరిశీలిస్తుందని తెలుస్తోంది. ఈ బృందం ఇచ్చిన నివేదికను బట్టి పాక్ జట్టును పంపించేందుకు ఆదేశ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందని తెలుస్తోంది. సెక్యూరిటీ బృందం ఎప్పుడు పంపించాలన్న దానిపై పిసిబి చీఫ్ నిర్ణయం తీసుకుంటాడు. పిసిబి ప్రతినిధులతోకలిసి ఈ డెలిగేషన్ భారత్‌కు వస్తుంది. అక్కడ పాకిస్థాన్‌మ్యాచ్‌లున్న నగరాల్లో తీసుకున్న భద్రతా చర్యలను పరిశీలించి నివేదిక ఇస్తుందని ఇంటర్‌ప్రావిన్షియల్‌కోఆర్డినేషన్‌కు చెందిన అధికారులు తెలిపారు.

కాగా పాకిస్థాన్ భారత్‌తో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కత్తా, అహ్మదాబాద్‌లలో ఈ బృందం పర్యటిస్తుంది. భారత్‌లోపర్యటనకుముందు పిసిబి ప్రభుత్వ అనుమతి కోరడం సహజమే. ఇపుడు కూడా ఒకబృందాన్ని పంపిస్తోందని ఆ అధికారి చెపుతూ మ్యాచ్‌లు జరిగే నగరాల్లోని భద్రతాధికారులతో ఈబృందం సభ్యులు చర్చలుజరుపుతారు. ఈ బృందం ఆడేందుకు వీలులేదని చెపితే షెడ్యూలు మార్చాలని బిసిసిఐకి నివేదిస్తుంది. గత టి20 ప్రపంచకప్‌లోభారత్ పాక్ మ్యాచ్‌ను మొహాలినుంచి మార్చడానికికూడా ఇలా బృందం ఇచ్చిన నివేదికే కీలకమని తెలుస్తోంది. ప్రభుత్వంనుంచి నివేదిక వచ్చేంతవరకూ పాక్ బహుశా వన్డే వరల్డ్‌కప్‌కు స్పష్టత ఇవ్వకపోవచ్చని తెలుస్తోంది.

## వన్డే వరల్డ్‌కప్‌లో
# పంజాబ్‌కు అన్యాయం
### బిసిసిఐ చీఫ్‌కు పంజాబ్‌మంత్రి ఘాటైన లేఖ



**అమృత్‌సర్:** ప్రపంచకప్ షెడ్యూలుపరంగా బిసిసిఐ అన్యాయంగా వ్యవహరించిందని పంజాబ్‌క్రీడాశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్ మీట్ హేయర్ మండిపడ్డారు. వివక్షతో వరల్డ్‌కప్ వేదికలను కేటాయించారని ఆరోపణలతో బిసిసిఐకి లేఖరాసాడు. పంజాబ్‌లోకూడా కొన్ని వరల్డ్‌కప్ మ్యాచ్‌లు నిర్వహించాలని బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీనికోరాడు. ఈషెడ్యూలు ఇటీవలే ఐసిసిప్రకటించింది. షెడ్యూలుప్రకారం మ్యాచ్‌లు మొత్తం పది వేదికల్లో జరుగుతాయి. పంజాబ్, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదిర రాష్ట్రాల్లోని గ్రౌండ్స్‌కు ఎలాంటి మ్యాచ్‌లు కేటా యించలేదు.

ఈ క్రమంలోనే వేదికల కేటాయింపు లోపభూయిష్టంగా ఉందని గుర్మీత్‌సింగ్ ఆరోపించారు. గొప్ప ధైర్యం, చక్కనిమర్యాద, సెక్యూలర్ ఆలోచనలపై నమ్మకం తదితర అంశాల్లో పంజాబ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, బిషన్‌సింగ్ బేడీ, మొహిందర్ అమర్‌నాథ్, యశ్‌పాల్‌శర్మ, మదన్‌లాల్ నవ్‌జోత్‌సింగ్ సిద్ధూ, హర్భజన్‌సింగ్, యువరాజ్‌సింగ్‌శుభమన్‌గిల్, అర్షదీప్‌సింగ్ వంటి ఎంతో క్రికెటర్లను భారత్‌కు అందించిందని గుర్మీత్‌సింగ్ ఆలేఖలో వివరించారు. పంజాబ్‌లోని క్రీడాసౌకర్యాలు ప్రపంచ అత్యున్నతస్థాయిలో ఉన్నాయని అన్నారు. మొహాలిలో 1996, 2011 ప్రపంచకప్ సెమీ ఫైనల్స్ జరిగాయన్నారు. 2016 టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయన్నారు. ఆలాంటి వేదిక మొహాలిలో ఇపుడు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు కూడా నిర్వహించాలని డిమాండ్‌చేసారు.





## లీడ్ స్పాన్సర్‌గా
# డ్రీమ్ ఎలెవన్

**న్యూఢిల్లీ:** బిసిసిఐకి ఇక కొత్త లీడ్‌స్పాన్సర్ దొరికాడు. ప్రముఖ ఎడ్యుకేషన్‌సంస్థ బైజూస్ స్పాన్సర్‌షిప్‌నుంచి తప్పుకోవడంతో ఇపుడు కొత్త స్పాన్సర్‌ను బిసిసిఐ సాధించింది. అలాగే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌కూడామారిపోయారు. అంతకుముందు ఎంపిఎఎల్‌కంపెనీ టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉంది. ప్రముఖ స్పోర్టింగ్ కంపెనీ ఆడిడాస్ ఇపుడు ఐదేళ్లపాటు టూల్ కిట్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు ముందుకు వచ్చింది. అదేక్రమంలో లీడ్‌స్పాన్సర్‌గా ఎక్కువకాలం ఉండే కంపెనీతోనే డీల్‌చేసుకోవాలని బిసిసిఐ భావించింది. డబ్ల్యు టిసి ఫైనల్ ఆడిన టీమిండియా లీడ్ స్పాన్సర్ లేకుండానే ఆడింది. లీడ్‌స్పాన్సర్‌గా డ్రీమ్11తో ఒప్పందంచేసుకున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. భారత్‌లోని అతిపెద్ద ఫాంటసీ స్పోర్ట్స్‌గేమింగ్ వేదిక అయిన డ్రీమ్ 11 టీమిండియా స్పాన్సర్‌గా వచ్చిందని బిసిసిఐ ప్రకటించింది. ఇకనుంచి టీమిండియా జెర్సీలపై డ్రీమ్11 లోగో ఉంటుంది. వెస్టిండీస్‌తోజరిగే టెస్టుసిరీస్‌నుంచే ఈకొత్త డీల్ అమలుకువస్తోంది. విండీస్ టూర్‌నుంచి భారత జెర్సీలపై డ్రీమ్11 పేరు ఉంటుంది. బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ మాట్లాడుతూ డ్రీమ్11 సంస్థకు బెస్ట్ విషెస్‌చెప్పాడు. ఈడీల్‌తో బిసిసిఐతో డ్రీమ్11 అనుబంధం మరింతపెరిగిందని అన్నాడు.

## ఆసీస్ స్టార్ స్పిన్నర్ లియాన్‌కు గాయం

**లండన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో తొలిటెస్టుగెలిచి రెండో టెస్టులో ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా జట్టుకు షాక్ తగిలింది. జట్టు స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్ తీవ్రంగా గాయపడ్డాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డింగ్‌చేస్తుండగా లైయాన్ గాయపడ్డాడు. రెండోరోజు ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో 37వ ఓవర్‌లో ఈ ఘటన జరిగి నాథన్ కుడికాలికి దెబ్బతగిలింది. నొప్పితో విలవిలాడిపోయాడు. ఫిజియోవచ్చి చికిత్స అందించాడు. గాయం తర్వాత రెండోరోజు మళ్లీ మైదానంలోకి దిగలేదు. మూడోరోజుసైతం ఆతడు రెండు స్టాండ్స్ సాయంతో నడుస్తూ కనిపించాడు. గాయం తీవ్రత దృష్ట్యా లియాన్ రెండోటెస్టులో మళ్లీ బరిలోకి దిగే ఛాన్స్‌లేదు.

# మూర్ఖులతో వాదించడం టైమ్ వేస్ట్
### నవీన్ ఉల్‌హక్ మరో విడియో వివాదం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోహ్లీ లక్నో జట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్ మధ్య వాగ్వాదం జరిగి రెండునెలలవుతున్నా ఇప్పటికీట్రోలింగ్ ఆగడంలేదు. ఆఫ్ఘన్ ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం కవ్వింపులు ఆపలేదు. సోషల్‌మీడియాలో విరాట్‌కోహ్లీపై పరోక్షంగా క్రిప్టిక్ మెసేజ్‌లు పెడుతూ తన ఇగోను వెల్లడిస్తున్నాడు. శనివారం నాటికి రెండునెలలు పూర్తి అయిన సందర్భంగా ఆఫ్ఘన్ ప్లేయర్ పరోక్ష అర్థాలతో కూడిన విడియోను విడుదలచేసాడు. వాస్తవికతను నిజాన్ని పట్టించుకోని మూర్ఖులతో వాదించడం సమయం వృధాచేయడమేనని అన్నాడు. ఆతడి నమ్మకాలు,భ్రమలకు విజయాన్ని అందించడమే అవుతుందని అన్నాడు. మనం ఎన్ని రుజువులను ముందుంచినాసరే అర్థంచేసుకోలేని వ్యక్తులున్నారని, మరికొందరికి అహం, ద్వేషం, పగతో కళ్లుమూసుకుపోయి ఉంటాయని, వాళ్లది తప్పు అయినాసరే నిజమేనంటారని చెపుతూ పచ్చగడ్డి రంగుపరంగా గాడిద, పులిమధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన విడియోను నవీన్ ఉల్‌హక్ పోస్టుచేసాడు.

# వాణిజ్యం

# డ్రాగన్‌కు అపారమైన విదేశీ కరెన్సీ నిల్వలు!

**చైనా, జులై 1:** ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండో స్థానంలో ఉన్న చైనా ఆర్థిక పరిస్థితికి సంబంధించి అమెరికా వాణిజ్యశాఖకు చెందిన ఓ మాజీ అధికారి బ్రాడ్ సెట్సర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా వద్ద ఆరు లక్షల కోట్ల డాలర్ల విలువైన మారక నిల్వలు ఉన్నాయని, అందులో సగం నిగూఢంగా ఉండవచ్చని అంచనా వేశారు. చైనా సెంట్రల్ బ్యాంకు అధికారిక లెక్కల్లో ఇవేవీ కనిపించవని వీటి వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల్లో ఎక్కువ భాగం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా అధికారిక లెక్కల్లో కనిపించవని అమెరికా బ్రాడ్ సెట్సర్ పేర్కొన్నారు. షాడో నిల్వలుగా పేర్కొనే ఇవి రాష్ట్రస్థాయి వాణిజ్య రుణదాతలు, ఇతర విధాన బ్యాంకుల్లో ఉన్నాయని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం, చైనా మారక నిల్వలు కొంతకాలంగా తటస్థంగా ఉన్నట్లు కనిపిస్తున్నా, ఎగుమతుల పెరుగుదలతో ఈ నిగూఢ నిల్వలు కూడా పెరిగి ఉండవచ్చని అంచనా వేశారు. ప్రపంచంలో అత్యధిక విదేశీ మారక నిల్వలు కలిగిన దేశం చైనా. డ్రాగన్ వద్ద సుమారు 3.17లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు అంచనా. అయితే స్థానికంగా ఆర్థికంగా సమస్యలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నా, అంతర్జాతీయ స్థాయిలో మాత్రం రుణదాతగానే ఉంది. మారక నిల్వలకు సంబంధించి పారదర్శకత లేనప్పటికీ, ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే గణాంకాల ప్రకారం అక్కడి విదేశీ మారక నిల్వలు 6 లక్షల కోట్ల డాలర్లుగా ఉండవచ్చని చూపిస్తున్నాయని అన్నారు. ఇలా మారక నిల్వలకు సంబంధించి పారదర్శకంగా లేకపోవడం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయమని బ్రాడ్ సెట్సర్ అభిప్రాయపడ్డారు. చైనా తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించడమే ఇందుకు కారణం అన్నారు.




# సైయంట్ డిఎల్‌ఎం ఐపిఒ భారీ కొనుగోళ్లు





**ముంబై, జులై 1:** ప్రారంభ పబ్లిక్ ఆఫర్ బలమైన సంస్థాగత, రిటైల్ పుష్‌తో 67.3 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 49.2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ రేటు 3వ రోజు ఇప్పటి వరకు 45.05 రెట్లు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు (కూఐబి) రిజర్వ్ చేయబడిన బిట్ కంటే 90.44 రెట్లు అధికంగా బిడ్లు వేశారు. అన్‌లిస్టెడ్ మార్కెట్‌ను ట్రాక్ చేసే విశ్లేషకుల ప్రకారం, కంపెనీ షేర్లు 110-112 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది రూ.265 ఎగువ ధరతో పోలిస్తే 40శాతం కంటే ఎక్కువ. సైయంట్ డిఎల్‌ఎం లిమిటెడ్ (సిడిఎల్) అనేది ఒక సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ సేవలు, సొల్యూషన్స్ ప్రొవైడర్, ఇది డిజైన్, బిల్డ్, మెయింటెనెన్స్‌తో సహా ఉత్పత్తి చేసే సంస్థగా ఉంది. హనీవెల్, థేల్స్ గ్లోబల్ సర్వీసెస్, ఎబిబి, భారత్ ఎలక్ట్రానిక్స్, మోల్బియో దయాగ్నోస్టిక్స్ వంటి మార్క్యూ కస్టమర్లతో కంపెనీ దీర్ఘకాఇక వ్యాపారం చేస్తోంది. మార్చి 2023తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో, కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 15శాతం వృద్ధి చెంది రూ.832 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో లాభం 4శాతం పెరిగిత రూ.31.7 కోట్లకు చేరుకుంది. కంపెనీ తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని ప్రింటెడ్ సర్క్యూట్‌బోర్డు అసెంబ్లీ (పిసిబిఎ) నుంచి దాదాపు 63శాతం సహకారంతో పొందుతుంది. 32శాతం ఆదాయం బాక్స్ బిల్డ్‌ల నుంచి వస్తుంది. వీటిని కాక్‌పిట్‌లు, ఇన్‌ఫ్లైట్ సిస్టమ్‌లు, ల్యాండింగ్ సిస్టమ్‌లు వంటి భద్రతా క్లిష్టమైన సిస్టమ్‌లలో ఉపయోగిస్తారు. వైద్య రోగ నిర్ధారణ పరికరాల్లో కూడా వాడతారు. ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాలు పెరుగుతున్న వర్కింగ్ కేపిటల్ అవసరాలు, మూలధన వ్యయం, రుణాల చెల్లింపు ఉపయోగించనున్నారు.

# టాక్స్ రిటర్నుల్లో పది కంపెనీలే టాప్!




**న్యూఢిల్లీ, జులై 1:** భారత్ కంపెనీలు 2023లో రికార్డు ఆదాయాలు, లాభాలను నమోదు చేశాయి. దీంతో ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయం కూడా పెరిగింది. బిఎస్ఇలోని టాప్-500 కంపెనీలు ఏకంగా రూ.3.64 లక్షల కోట్లను టాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాయి. ఇది అంతకుముందు యేడాది కంటే దాదాపు 7 శాతం అధికం. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఖజానాకు పన్ను రూపంలో రూ.1.08 లక్షల కోట్లను పన్నుగా చెల్లించాయి. పిఎస్‌యుల తర్వాత దేశంలో ప్రజల ఆదరణ పొందిన టాటా గ్రూప్ ప్రభుత్వానికి రూ.30 వేల కోట్ల కంటే ఎక్కువ మొత్తాన్ని పన్నుగా చెల్లించింది. దీనికి మొత్తం 17 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ తన మూడు లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి రూ.20,730 కోట్లకు పైగా పన్ను చెల్లించారు. నాలుగో స్థానంలో ఉన్న హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ రూ.20,300 కోట్ల పన్ను చెల్లింపు చేసింది. అలాగే ఐదవ స్థానంలో ఉన్న మరో బ్యాంకింగ్ దిగ్గజం ఐసిఐసిఐ గ్రూప్ తన నాలుగు లిస్టెడ్ కంపెనీలకు రూ.12,800 కోట్లను పన్నుగా చెల్లించింది. ఇకపోతే 6 లిస్టెడ్ కంపెనీలు కలిగిన బజాజ్ గ్రూప్ గత ఆర్థిక సంవత్సరానికి రూ.10,554 కోట్ల కార్పొరేట్ టాక్స్ చెల్లించింది. ఇకపోతే లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న మైనింగ్ కింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ గ్రూప్ వేదాంత రూ.10,547 కోట్లను పన్నుగా చెల్లించింది. ఆ తర్వాతి స్థానంలో ఉన్న కుమార మంగళం బిర్లా నేతృత్వంలోని ఆదిత్య బిర్లా గ్రూప్ ఏడు లిస్టెడ్ కంపెనీలతో రూ.10,100 కోట్లు పన్ను చెల్లించి ఎనిమిదవ స్థానంలో నిలిచింది. ఇక తొమ్మిదోస్థానంలో ఉన్న ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రూ.9,200 కోట్లను పన్నుగా చెల్లించగా, చివరన పదోస్థానంలో నిలిచినయాక్సిస్ బ్యాంకు రూ.7,768 కోట్లను ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించింది. కంపెనీ స్థాయిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20,713 కోట్లు చెల్లించగా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.18,840 కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.15,350 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14,604 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.11,793 కోట్లను కార్పొరేట్ పన్నుగా చెల్లించాయి. అయితే దేశంలో అనేక వ్యాపారాల్లోకి విస్తరిస్తున్నప్పటికీ అదానీ గ్రూప్ టాప్-10 పన్ను చెల్లింపుదారుల జాబితాలో కనిపించలేదు.

# విమానాశ్రయంలో ప్రయాణికులు..ప్రైవేట్ జెట్ ఎక్కిన సిఇఒ



**వాషింగ్టన్, జులై 1:** విమానాశ్రయంలో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులను వదిలేసి ఎయిర్‌లైన్స్ సిఇఒ ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ప్రయాణికుల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా ఆయన చేసిన పని, తీవ్ర విమర్శలకు దారి తీసింది. అసలేం జరిగిందంటే.. బుధవారం అమెరికా వ్యాప్తంగా 750 యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయం లోనే చిక్కుకున్నారు. అయితే ఎయిర్‌లైన్ సిఇఒ స్కాట్ కిర్బీ మాత్రం న్యూజెర్సీలోని టెటర్‌బోరో నుంచి డెన్వర్‌కు తన ప్రైవేట్ విమానంలో ప్రయాణించారు. దీంతో అతని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రయాణికులను వదిలేసి ఆయన అలా ప్రైవేట్ విమానంలో వెళ్లడం సరికాదంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేశారు. అయితే కిర్బీ తాను చేసిన పనికి క్షమాపణలు తెలిపారు. ఇకపై ఇలా చేయను అని కూడా చెప్పారు. ‘తమ గమ్యాలకు చేరుకోవడానికి ప్రయాణికులు ఎదురు చూస్తున్నప్పుడు నేను ప్రైవేట్ విమానంలో వెళ్లడం తప్పుడు నిర్ణయం. నేను చేసిన పనికి ప్రయాణికులకు, మా టీమ్ సభ్యులకు క్షమాపణలు చెబుతున్నా’ అని కిర్బీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇకపై ఎప్పుడూ ఇలా చేయనని మాటిచ్చారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ వారంలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 3వేల విమాన సర్వీసులను రద్దు చేసింది. అయితే ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌ల కొరత కారణంగానే విమాన ప్రయాణాల్లో అంతరాయాలు ఏర్పడుతున్నాయని కిర్బీ ఆరోపించడం విశేషం.

# ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో పాన్-ఆధార్ లింక్ రశీదు

**న్యూఢిల్లీ, జులై 1:** ఆధార్ కార్డ్-పాన్ లింకింగ్‌కు గడువు జూన్ 30తో ముగిసిన నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆధార్-పాన్ లింకింగ్ కోసం పెనాల్టీ చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో సమాచారాన్ని పోస్ట్ చేసింది. అంతేకాకుండా మరోసారి గడువు పెంపు ఉంటుందనే ఊహాగానాలకు ఆదాయపు పన్ను శాఖ చెక్ పెట్టింది. పాన్-ఆధార్ లింకింగ్‌లో పాన్ హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆధార్-పాన్ లింకింగ్ కోసం రుసుము చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేయడంలో పాన్‌హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని, అయితే ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో చలాన్ చెల్లింపు వివరాలను చెక్ చేసుకోవచ్చని సూచించింది. అయితే ఇ-పే టాక్స్‌లో ఇబ్బందులున్నాయని కొంతమంది యూజర్లు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశారు. పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం 2017 జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ఆధార్‌తో పాన్‌ను లింక్ చేయడానికి గడువును కేంద్రం చాలాసార్లు పొడిగించింది.

# రిలయన్స్‌కు సెబి రూ.7లక్షల జరిమానా




**ముంబై, జులై 1:** రిలయన్స్ కంపెనీకి సెబి షాకిచ్చింది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌లో భాగమైన రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 2017లో లాంగ్ డేటెడ్ నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో అవకతవకలు జరిగినట్లు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా గుర్తించింది. రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు రూ.7 లక్షల జరిమానా విధించింది. ‘రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ కనీసం రెండు ట్రేడింగ్ రోజులలో ఆగస్టు 8, ఆగస్టు 10 2017లో 11,400 పిఇ ధర ప్రీమియం తారుమారులో నిమగ్నమైంది. ఇది సెబి చట్టంలోని సెక్షన్ 124 (సి)ని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉల్లంఘించింది’ అని సెబి న్యాయ నిర్ణేత అధికారి సోమా మజుందార్ తెలిపారు. రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, మోర్గాన్ స్టాన్లీ (ఫ్రాన్స్) ఎస్ఎ (ఎంఎస్ఎఫ్) మధ్య దీర్ఘకాలిక నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో నిబంధనలు ఉల్లంఘించారని సెబి విచారణలో తేలింది. కనీసం రెండు రోజులలో గణనీయమైన తగ్గింపుతో 11,400 పిఇలో ట్రేడ్‌లలోకి ప్రవేశించిందని, సెబి ఎఒ గమనించిందని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14